నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి 10 | సంచిక 290

శనివారం | 19 ఆగస్టు 2017 | విజయవాడ

| పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : ద్వాదశి ఉ. 6.10, త్రయోదశి తె.3.59 నక్షత్రం : పునర్వసు రా. 7.21, వర్జ్యం ఉ. 8.06 నుంచి 9.36 వరకు తిరిగి రా.2.54 నుంచి 4.25 వరకు రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 5.54 నుంచి 7.26 వరకు సూర్యోదయం: ఉ. 6.03 గం; సూర్యాస్తమయం: సా. 6.36 గం.

ఇన్ఫోసిస్‌కు విశాల్ సిక్కా రాజీనామా



ప్రమాణాలు కాలరాసిన సిక్కా



- అనుకున్నది ఒకటి, ఆయన చేసింది మరొకటి
- ఇన్ఫోసిస్‌ను సర్వనాశనం చేశారు
- కో ఫౌండర్ నారాయణమూర్తి

వివరాలు 5లో

పెను సంక్షోభంలో ఐటి దిగ్గజం

- కలకలం రేపిన సిక్కా రాజీనామా
- నశించిన ఇన్వెస్టర్ల సెంటిమెంట్
- పాతాళానికి దిగజారిన ఈక్విటీ విలువ
- వెళుతూ వెళుతూ కో ఫౌండర్ నారాయణమూర్తిపై సిక్కా ఆరోపణలు
- తీవ్రంగా స్పందించిన మూర్తి

న్యూఢిల్లీ: ఐటీ సేవల దిగ్గజం ఇన్ఫోసిస్ లో సంక్షోభం మరింతగా ముదిరింది. సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా సేవలందిస్తున్న విశాల్ సిక్కా తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఆయన రాజీమానాను తక్షణమే ఆమోదిస్తున్నట్టు బోర్డు డైరెక్టర్లు ప్రకటించారు. ఇంత అకస్మాత్ నిర్ణయానికి కారణాలను తన రాజీనామా లేఖలో వివరిస్తూ, తనపై జరుగుతున్న మాటల దాడితో బాధ పడ్డానని అన్నారు. ఇన్ఫోసిస్ ఓ గొప్ప సంస్థని చెప్పడంలో సందేహం లేదని, అయితే, ఇటీవలి కాలంలో సంస్థలో వచ్చిన విభేదాలు,

మిగతా 6లో

దేశమంతా నదుల అనుసంధానం

జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పోలవరం నిర్మాణం

- ఆసేతు హిమాచలం నదులన్నీ కలవాలి
- పార్లమెంటరీ కమిటీ ముందు చంద్రబాబునాయుడు
- పోలవరం పనులు వేగంగా సాగుతున్నాయి
- కమిటీకి వెల్లడించిన చంద్రబాబు
- టెక్నాలజీ సాయంతో భూగర్భ జలాలను పెంచుతున్నాం
- పోలవరం పనులపై వర్చువల్ ఇన్‌స్పెక్షన్



(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : జలవనరుల పార్లమెంటరీ కమిటీ సభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పోలవరం పనులు సాగుతున్న తీరు, ప్రాజెక్టు పురోగతిపై కమిటీ సభ్యులకు వివరించారు. ప్రతి సోమవారం పోలవరంపై సమీక్ష నిర్వహిస్తున్నాం, ప్రతి నెలా మూడో సోమవారం ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నామన్నారు. జాతీయ ప్రయోజనాలను ద ష్టిలో పెట్టుకుని పోలవరం నిర్మాణం శరవేగంగా సాగేలా క షి చేస్తున్నామన్నారు. టెక్నాలజీ సాయంతో భూగర్భజలాలను, వర్షపాతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలవరం పనులపై పార్లమెంటరీ కమిటీ సభ్యులతో కలిసి వర్చువల్ ఇన్‌స్పెక్షన్ చేస్తున్న ముఖ్యమంత్రి. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు భారతదేశంలో అన్ని నదుల అనుసంధానం జరగాలి, నదుల

మిగతా 6లో

కొత్త రూ.50 నోటు ఇదే



- సోషల మీడియాలో చక్కర్లు కొడుతున్న కొత్త 50 నోట్లు
- రూ. 2000, రూ. 500 పోలికలతో నూతన కరెన్సీ

ముంబై: పెద్ద నోట్ల రద్దు అనంతరం కొత్త రూ. 500, రూ. 2000 నోట్లను ప్రవేశపెట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ).. కొత్తగా రూ. 50, రూ. 20 నోట్లను కూడా తీసుకొస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. వీటిలో కొత్త రూ. 50 నోటుకు సంబంధించిన చిత్రాలు తాజాగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం చలామణీలో ఉన్న నోట్లతో పోలిస్తే వీటి రంగులో పూర్తి వ్యత్యాసం కనిపిస్తోంది. మహాత్మగాంధీ సిరీస్ -2005లో వస్తున్న ఈ నోటు వెనుక భాగంలో

మిగతా 6లో

రెండు రోజులు విస్తారంగా వర్షాలు



- తడిసి ముద్దవుతున్న తెలుగు రాష్ట్రాలు
- తాలిపేరుకు భారీ వరద
- పలు చోట్ల పొంగి పొరలుతున్న వాగులు, వంకలు
- ఎగువన వర్షాలు లేక వెలవెలబోతున్న కృష్ణమ్మ



వివరాలు 6లో

రైళ్లే లక్ష్యంగా విరుచుకుపడండి

- ఉగ్రవాదులకు అల్ ఖైదా పిలుపు
- లండన్, ఫ్రాన్స్, ఇటలీ తదుపరి లక్ష్యం
- పశ్చిమ దేశాల్లోని రైళ్లను పేలిస్తే భారీ నష్టం
- ప్రాణత్యాగాలు అవసరం ఉండదన్న ఉగ్ర సంస్థ
- బార్సిలోనా ఉగ్రదాడి తరువాత మరో దాడికి ప్రయత్నించిన ఉగ్రవాదులు
- ఐదుగురిని కాల్చి చంపిన భద్రతా దళాలు

11లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

చంద్రబాబు అహంకారి

- మోసం చేయడంలో చంద్రబాబు డిగ్రీ చేశారు
- నంద్యాలలో మోసం చేయడానికి మళ్లీ వస్తున్నారు
- బాబు మూడేళ్ల దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా ఓటు వేయండి
- నంద్యాల అభివృద్ధి నాకు వదిలేయండి
- పులివెందులను ఎలా అభివృద్ధి చేయాలి అనుకొన్నానో అలా నంద్యాలను చేస్తా
- నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో ఓటర్లతో వైసీపీ అధినేత వై.ఎస్.జగన్



నంద్యాల, మేజర్‌న్యూస్ : మోసం చేయడంలో చంద్రబాబు డిగ్రీ చేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. కులాలు, మతాల పేరిట మోసం చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని పేర్కొన్నారు, ఏరు దాటి తెప్ప తగలేయడంలో కూడా డిగ్రీ చేశారని వాడుకోవడం, అవసరం తీరాక తోసేయడం చంద్రబాబుకు అలవాటు అని విమర్శించారు. ఎన్నికలు వచ్చాయంటే చాలు ఆయన మన కళ్లకు గంతలు కట్టేస్తారన్నారు. పులివెందులను ఏ విధంగా అభివృద్ధి చెయ్యాలనుకున్నానో, నంద్యాలను కూడా అలానే చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నంద్యాల అభివృద్ధి గురించి ఎవరూ భయపడకండని పేర్కొన్నారు. మీరు న్యాయానికి ఓటేయండి నంద్యాల అభివృద్ధి బాధ్యత నాకొదిలేయండి అని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి

మిగతా 6లో

పవన్ వెనుకడుగు?

- నంద్యాల తటస్థ వైఖరి ప్రదర్శిస్తామన్న జనసేనాని
- 2019 ఎన్నికలే టార్గెట్
- అంతవరకు ఏ ఎన్నిక వచ్చినా అందుకు దూరంగా ఉంటామని స్పష్టీకరణ
- 2019 వరకు అస్త్రసన్యాసం ఎందుకు?
- 2019 ఎన్నికల్లోనైనా గర్జిస్తారా...లేక ఎవరికో ఒకరికి జై కొడతారా
- పవన్‌ది సొంత బాటనా రాజీ బాటా?
- అసలు జనసేనాన్ని వైఖరి ఏమిటి?
- పవన్ మద్దతు తమకేనని చెప్పిన మంత్రి అఖిల ప్రియ
- టీడీపీ ఓటమి తథ్యమని పవన్ దూరంగా ఉన్నారని చెప్పిన రోజా

వచ్చే సాధారణ ఎన్నికలకు నంద్యాల ఉప ఎన్నికలు రెఫరాండం అని ప్రచారం సాగుతున్న ఈ ఉత్కంఠ భరిత ఎన్నికల్లో తన పార్టీ వైఖరి తటస్థం అని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించడం ఆయన వెనకడుగుకు నిదర్శనమా.... వచ్చే ఎన్నికల్లో ఆయన ఒంటరిగా పోటీకి దిగుతారా లేక ఏదో ఒక కూటమికి జై కొడతారా 2019 ఎన్నికలే టార్గెట్ అని ప్రకటించిన పవన్ కళ్యాణ్ అంతవరకు ఏ ఎన్నిక వచ్చినా అందుకు దూరంగా ఉంటామని ప్రకటించడంలో మతలబేమిటీ? ప్రస్తుత రాజకీయ వర్గాల్లో సాగుతున్న చర్చ. అవేశపూరిత ప్రసంగాలతో వెళ్లే పవన్ కళ్యాణ్ ఈ ఏడాది అక్టోబర్ నుంచి పూర్తిస్థాయిలో రాజకీయాలలో ఉంటానని చెప్పిన జనసేనాని అప్పుడే అస్త్రసన్యాసం చేస్తున్నారా అన్నది రాజకీయాలలో చర్చసాగుతోంది.



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : గత 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో హడావుడిగా జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించారు. కానీ ఆ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ పోటీచేస్తారని అందరూ భావించినా దేశ ప్రయోజనాల కోసం, రాష్ట్రవిభజన అనంతరం ఏపీ ప్రయోజనాల కోసం టీడీపీ, బీజేపీకి మద్దతు ఇస్తున్నానని ఆయన నాడు ప్రకటించారు. అంతేకాకుండా ఈ రెండు పార్టీల తరపున ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో పవన్ కళ్యాణ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. కానీ ఈ ఎన్నికల అనంతరం ఒక్కసారిగా కనుమరుగైన జనసేనానిపై ప్రశ్నించే నాయుడు ఏదీ అని ప్రతిపక్షాలు ప్రశ్నల వర్షం కురిపించడంతో మళ్లీ పవన్ కళ్యాణ్ తెరపైకి వచ్చారు. రాజధాని రైతుల సమస్యలు, ఏపీకి ప్రత్యేక హోదా ఇలా అన్ని అంశాలపై ప్రశ్నిస్తూ ముందుకెళ్లారు. ఇలా కేంద్రంలోని బీజేపీపై వ్యతిరేక విషయంలో ఓ స్పష్టతతో ఉన్న పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని టీడీపీ సర్కార్ వైఖరిపై ఓ సారి గుర్రుగా ఓ సారి చాలా బాగా పనిచేస్తుందన్నట్లుగా వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో రాజకీయ వర్గాల్లో సైతం జనసేనాని వైఖరిపై ఓ స్పష్టత రావడంలేదు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓ ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతున్నందున దానిపై తటస్థవైఖరితో ఉన్నామని జనసేన అధినేత పవన్ కళ్యాన్ ప్రకటించడంలో అర్ధముంటుందని గానీ కాకినాడ మున్సిపల్ ఎన్నికలతోపాటు 2019 ఎన్నికల వరకు ఏ ఎన్నికలు వచ్చినా దూరంగా ఉంటామని ప్రకటించడం కాస్త ఆలోచించాల్సిన అంశంగా రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. నంద్యాలలో సిట్టింగ్ ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి మరణంతో జరిగే ఎన్నికలు కాబట్టి పవన్ కళ్యాణ్ ఈ ఎన్నికలను ప్రత్యేక దృష్టితో చూసినా తప్పుపట్టాల్సిన అవసరంలేదన్నది రాజకీయ విశ్లేషకుల వాదన. కానీ కాకినాడ మున్సిపల్ ఎన్నికలలోనై

మిగతా 6లో

ప్రలోభాలకు వేళాయే

రంగంలోకి దిగుతున్న డబ్బు మూటలు

- నంద్యాలలో పోటాపోటీగా టీడీపీ, వైసీపీ ప్రచారం
- రంగంలోకి దిగిన అగ్రనేతలు
- ఇరు పార్టీలకు అండగా సినీ గ్లామర్
- పేలుతున్న మాటల తూటాలు
- గెలుపే పరమావధిగా ప్రచారం
- పది రోజులుగా మకాం వేసిన జగన్
- నేడు నంద్యాలకు సీఎం రాక ఎన్నికలు సమీపించే కొద్ది పెరుగుతున్న విమర్శల వేడి
- నంద్యాలలో పారుతున్న నగదు, నోట్లతో పట్టుబడిన వ్యక్తులు
- వైసీపీ కార్యకర్తలుగా పోలీసులు నిర్ధారణ?
- స్టేషన్‌లో వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి వాగ్వాదం
- రంగంలోకి దిగుతున్న బెట్టింగ్‌రాయుళ్లు
- చేతులు మారుతున్న కోట్ల రూపాయలు
- నిశితంగా పరిశీలిస్తున్న ఎన్నికల కమిషన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దివంగత ప్రధాని పీ.వీ.నర్సింహారావు లోక్‌సభసభ్యుడిగా ఎన్నికైన సమయంలో దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన నంద్యాల ఇప్పుడు తాజాగా ఉప ఎన్నికలతో రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నెల 23వ తేదీన నంద్యాల ఉప ఎన్నికలు ఉండటంతో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీల ప్రచార హోరా హోరీ కొనసాగుతోంది. ఇరు పార్టలకు చెందిన అగ్రనేతలు కథనం రంగంలోకి దిగడంతో నంద్యాల ఓటర్లను ఎవరు ప్రసన్నంచేసుకొంటారు అన్న దానిపై పూర్తి స్పష్టత రాని పరిస్థితి. ఈ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అధికార టీడీపీ, ప్రతిపక్షం వైసీపీ నేతలు పట్టణంలో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో దూసుకుపోతున్నారు. శనివారం నంద్యాలకు సీఎం చంద్రబాబు రానున్నారు. రెండు రోజుల పాటు ప్రచారం చేయనున్నారు. నంద్యాలలోనే మకాం వేసిన జగన్ కూడా ప్రచారం చేస్తున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి అన్ని పార్టీలు పోటీపడుతున్నాయి. ఈ ఉప ఎన్నికల ప్రచారంలో నున్న వైసీపీ అధినేత జగన్ చంద్రబాబును తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నాడు. ఈ విమర్శలకు టీడీపీ

మిగతా 6లో

సర్వశిక్షాభియాన్‌లో పని చేస్తున్న వారి డిమాండ్లు నెరవేర్చాలి

విజయవాడ, మేజర్‌న్యూస్ః ఏపి సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 3521 మంది క్లస్టర్ రీసోర్స్ పర్సన్స్ న్యాయమైన డిమాండ్‌లను నేరవేర్చాలని ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి కోరారు. ఒకే ప్రాజెక్టులో పనిచేస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పుననుసరించి సమాన పనికి సమాన వేతనం అందచేయాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అప్రూవల్ బోర్డు (పిఎబి) అమలు పరుస్తున్న బడ్జెట్ ప్రకారం సిఆర్‌పిలకు వేతనాలు చెల్లించడం లేదని తెలిపారు. సిఆర్‌పి సమస్యపై గతంతో 1342017న మీకు ఉత్తరం రాయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. దీంతో స్పందించిన మంత్రి గంటా శ్రీనివాస్ (2972017) ఇటీవల ఒక ప్రకటన విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్వశిక్షణ అభియాన్ (ఎస్ఎస్ఎ)లో పనిచేస్తున్న 20 వేల మంది సిబ్బందికి గౌరవ వేతనం పెంచుతున్నట్లుగా ప్రకటన చేశారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వేతనం రూ.23,500లు ఉండగా, క్లస్టర్ రీసోర్స్ పర్సన్స్‌కు రూ.17,755లతో వేతనం అందచేయడం దారుణమని పేర్కొన్నారు. ప్రభు త్వం ఉత్తర్వులు విడుదల చేసిన విధంగా అమలు చేయకుండా వేతనాల పెంపులో వ్యత్యాసాలు చూపిస్తున్నారని విమర్శించారు. గత నాలుగు సంవత్సరాలుగా పిఎబి అమలు పరుస్తున్న బడ్జెట్ ప్రకారం ఒకే ప్రాజెక్టులో పనిచేస్తున్న ఐఇఆర్‌టి, కెజిబివి, సిఆర్‌టిలకు పిఎబిలకు సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



వచ్చేస్తున్నాయ్ భగీరథ మోటార్లు

- తయారీ కేంద్రాల వద్ద క్వాలిటీని పరిశీలిస్తున్న సీఇలు
- మూడు మాసాల్లో 1207 మోటార్లు, పంపులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రికల్లో ఒకటైన మిషన్ భగీరథ ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు భగీరథ అధికారులు రాత్రింబవళ్లు కృషిచేస్తున్నారు. ఇప్పటి వరకు మొదటి, రెండో దశ పనులు దాదాపుగా పూర్తి చేసిన అధికారులు ఇంట్రా విలేజ్‌తో పాటు అవసరమైన మోటార్లు, పంపులు సేకరణపై ప్రత్యేక దృష్టిసారించారు. రాష్ట్ర వ్యాప్తంగా 49,159కిలో మీటర్ల పైపులైన్ నిర్మాణంలో ఇప్పటి వరకు దాదాపుగా 36వేల కిలోమీటర్ల పైపులైన్ పనులు పూర్తి చేశారు. ప్రధానంగా ఇన్‌టేక్‌వెల్స్ నుంచి నీటిని తరలింపచేసే పైపులైన్ పనులు పూర్తి చేసిన అధికారులు గత మాసంలో గ్రామాల్లో అంతర్గత పైపులైన్ పనులు, ఓవర్‌హెడ్‌ట్యాంక్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పనులను సైతం వేగవంతం చేసిన అధికారులు ఇక ముఖ్యమైన పని 'ఎలక్ట్రో మెకానిక్' పనులపై ప్రత్యేక దృష్టిసారించారు. మిషన్‌భగీరథకు అవసరమైన భారీ మోటార్లు, పంపుల్లో నాణ్యతపై దృష్టిసారించారు.తమ సెగ్మెంట్లకు సంబంధించి అవసరమైన పంపులు, మోటార్లు తయారుచేస్తున్న కంపెనీల(తయారీ కేంద్రాలు)ను క్షేత్రస్థాయిలో మిషన్‌భగీరథ చీఫ్ ఇంజనీర్లు జగన్మోహన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి నాణ్యతను పరిశీలిస్తున్నారు. ఎలక్ట్రో మెకానిక (విద్యుత్‌పంపుసెట్లు)పనులను వచ్చే మూడుమాసాల్లో పూర్తి చేయనున్నట్లు సీఇలు జగన్మోహన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డిలు తెలిపారు. మోటార్లు, పంపులు తయారీ కేంద్రాల వద్ద టెస్ట్‌బెడ్‌లపై అవసరమైన స్థామర్థ్యంలో తయారు అయ్యిందా? లేదా అన్న విషయాన్ని పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా మూడు రకాలుగా పరీక్షలు జరుపుతున్నారు. ఇందులో ఒకటి అవసరమైన మేరకు నీటిని తరలించే స్థామర్థ్యం, విద్యుత్ డిస్చార్జీతో పాటు మోటారు పనిచేయనప్పుడు విద్యుత్ ఆదాను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 24న పునేలోని కిర్లోస్కర్ కంపెనీలలో భగీరథ మోటార్లపై నాణ్యతాను పరిశీలించేందుకు సీఇ జగన్మోహన్‌రెడ్డి బృందం వెళ్తున్నది. గత రెండు రోజులుగా పూనేలో మరో సీఇ కృపాకర్‌రెడ్డి బృందం మోటార్లు, పంపుల నాణ్యతను పరిశీలిస్తున్నది. ఈ బృందంలో జెన్కో ఇంజనీరుతో పాటు భగీరథ సెగ్మెంట్ సీఇ, మిషన్‌భగీరథ ఎలక్ట్రికల్ ఇంజనీరు సైతం ఉన్నారు. మోటార్లు, పంపుల తయారీ కేంద్రాలకు చెందిన అధికారులు టెస్ట్ బెడ్పై నాణ్యత విషయాలను మిషన్‌భగీరథ ఇసీల బృందానికి వివరించనున్నారు.

డిసెంబర్‌లోగా గ్రామాలకు తాగునీరు..

డిసెంబర్‌లోగా ప్రతి గ్రామానికి తాగునీటిని అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడంతో ఆ మేరకు యుద్ధప్రాతిపదికన పనులు సాగుతున్నాయి. మిషన్‌భగీరథకు అవసరమయ్యే మొత్తం 82,714హార్స్ పవర్స్‌కు చెందిన మొత్తం 1207 మోటారు పంపులను వేగంగా సరఫరా చేసేందుకు ఓ పక్క కాంట్రాక్టు సంస్థలతో పాటు జాయింట్ వెంచర్ కంపెనీలపై అధికారులు తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకొస్తున్నారు. మొత్తం 49,159 కిలోమీటర్ల పైపులైన్ ద్వారా ఇంటింటికి తాగునీటిని సరఫరాకు కేవలం 2-3శాతం మేరకు పంపుల ద్వా రా సరఫరా చేసే బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. మిగతా 97-98శాతం గ్రావిటీ ద్వారానే నీరు సరఫరా అవుతుంది. సెప్టెంబర్ నెలాఖరువరకు ఎలక్ట్రో మెకానిక్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఇ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ప్యాకేజీ నెం.1(మహబూబ్‌నగర్)కు అవసరమైన 237 పంపుసెట్లు కొనుగోలు చేయనున్నారు. ఇందులో 152 వర్కింగ్, మిగతా 85 స్టాండ్‌బైగా అధికారులు నిర్ణయించారు. మొత్తం 19,226హెచ్‌పీ మోటార్లున్నాయి. అలాగే ప్యాకేజీ నెం.2(వరంగల్,కరీంనగర్)కు 188 వర్కింగ్, 108స్టాండ్‌బైగా నిర్ణయించారు. ఈ ప్యాకేజీ కింద 14,925హెచ్‌పీ మోటార్లున్నాయి. ప్యాకేజీ 3(కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్)కు 261 వర్కింగ్, 174స్టాండ్‌బైగా నిర్ణయించారు. 28,100హెచ్‌పీ మోటార్లున్నాయి. ఇక ప్యాకేజీ 4(మెదక్,నల్గొండ)కు 146 వర్కింగ్, 93స్టాండ్‌బైగా నిర్ణయించారు. 20,485హెచ్‌పీ మోటార్లున్నాయి. నాగర్‌కర్నూల్‌జిల్లా ఎల్లూరు ఇన్‌టేక్‌వెల్ నుంచి రంగారెడ్డి, మహబూబ్‌నగర్(పాత), నల్గొండ(కొంతభాగం) సరఫరా చేసే ప్రాజెక్టుకు అత్యధికంగా 2900హెచ్.పి భారీ మోటార్లను భిగించనున్నారు.



అంబేడ్కర్ విగ్రహ స్థాపన రాష్ట్రానికి ఓ రోల్ మోడల్ కావాలి

ఆర్కిటెక్ట్ కన్సల్టెంట్‌కు మంత్రి జగదీష్ రెడ్డి సూచన

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన అంబెడ్కర్ విగ్రహ స్థాపన యావత్ భారతదేశానికే తలమానికంగా ఉండేలా తీర్చి దిద్దాలని రాష్ట్ర విద్యుత్, యస్.సి అభివృద్ధి శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన అంబెడ్కర్ విగ్రహ స్థాపన తెలంగాణ రాష్ట్రానికి ఓ రోల్ మోడల్ కావాలని ఆయన ఆకాంక్షించారు. భారతరాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబెడ్కర్ 125 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నెక్లెస్ రోడ్ సమీపంలో 125 అడుగుల ఎత్తులో అంబెడ్కర్ విగ్రహం ఏర్పాటు చెయ్యాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే అంత ఎత్తయిన విగ్రహ ఏర్పాట్లు నిమిత్తం ప్రభుత్వం నియమించిన అంబెడ్కర్ విగ్రహ కమిటీ చైనా,సిక్కిం తదితర ప్రాంతాలలో పర్యటించి అక్కడ నెలకొల్పిన విగ్రహలను పరిశీలించిన విషయం తెలిసిందే. అందుకు అనువుగా పలుసార్లు నిపుణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అంబెడ్కర్ విగ్రహఏర్పాట్ల నమూనాలను పరిశీలించి ఓ నిర్ణయానికి రావాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఢిల్లీ లోని నోయిడా ప్రాంతానికి చెందిన డిజేయిన్ స్టూడియో అసోసియేట్స్ ముందుకు వచ్చి కొన్ని నమూనాలను సిద్ధం చేశారు. అందులో భాగంగా శుక్రవారం మంత్రి జగదీష్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన విగ్రహ కమిటీ సభ్యులు డిజెయిన్ స్టూడియో రూపొందించిన నమూనాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. నమూనాలను పరిశీలించిన మీదట కొన్ని మార్పులు చేర్పులు చెయ్యడంతో పాటు అంతిమంగా ఎలా ఉండాలి ఎంత స్థలంలో నిర్మించాలి వంటి అంశాలపై చర్చించి తదుపరి సమావేశంనాటికి కొలిక్కి వచ్చేలా చూడాలని మంత్రి జగదీష్ రెడ్డి డిజేయిన్ అసోసియేట్స్ సభ్యులతో పాటు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో బుద్ధవనం అభివృద్ధి చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య ,శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్,వేముల వీరేశం, యస్.సి అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, రోడ్లు భవనాల శాఖా ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి, యస్..సి అభివృద్ధి శాఖా డైరెక్టర్ కరుణాకర్, జె.ఎన్.టి.యు శిల్పి శ్రీనివాస రెడ్డి లతో పాటు ఢిల్లీకి చెందిన డిజెయిన్ అసోసియేట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



కుల వృత్తులను ఆధునికీకరిస్తాం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కుల వృత్తులను ఆధునీకరించి, అత్యంత వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసి, సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం.. బంగారు తెలంగాణ దిశగా ముందుకు సాగుతున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న స్పష్టం చేశారు. శుక్రవారం రవీంద్రభారతిలో తెలంగాణ కుమ్మర, శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్‌కు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ మూడేళ్ల పాలనలో పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా తెలంగాణలో చేతి వృత్తులు, కుల వృత్తులు పూర్తిగా ఆదరణ కోల్పోయాయని, ఆయా వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాయి. తప్పు..! అభివృద్ధి చేయలేక పోయారని ఆరోపించారు. అన్ని వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగా నాయిబ్రాహ్మణ, రజక ఫెడరేషన్లకు రూ.500కోట్లు కేటాయించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బ్రాహ్మణుల సంక్షేమానికి సైతం రూ.100కోట్లు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అత్యంత వెనుకబడిన వర్గాలకు రూ.1000కోట్ల బడ్జెట్‌ను కేటాయించామని జోగు రామన్న తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద కులాల వారు ఎంతో సంతోషిస్తున్నారని మంత్రి తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సీడీతో కూడిన రుణాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ వల్ల ఇంటింటికి తాగు నీరు అందిస్తామని, అప్పుడే ఓట్లు అడుగుతామని సీఎం కేసీఆర్ వెల్లడించిన సంగతిని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. బీసీలకు రాజ్యాధికారం దక్కాలని తమ ప్రభుత్వం శాసనసభలో తీర్మాణం చేసిన ఉదంతాన్ని మంత్రి గుర్తు చేశారు.

సంచార జాతుల కులాలను డీ నోటిఫైడ్ ట్రైబ్స్‌గా గుర్తించాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఏళ్ల తరబడి ఎలాంటి ప్రయోజనాలకు నోచుకోక విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాల్లో పూర్తిగా నిర్వీర్యం కాబడ్డామని, అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో కూడా తెలియని భయానక జీవితాలను గడుపుతున్న తమను ప్రత్యేకంగా గుర్తించి ఆదుకునే విధంగా ప్రభుత్వానికి సిఫారసులు చేయలని తెలంగాణ సంచార కులాల సంఘం, గుర్తింపు లేని కులాల ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్‌కు మొరపెట్టుకున్నాయి. ఈ మేరకు శుక్రవారం బీసీ కమిషన్ కార్యాలయానికి సంచార కులాలు, గుర్తింపులేని కులాల ప్రతినిధులు భారీ ఎత్తున తరలి వచ్చారు. చైర్మన్ బిఎస్.రాములు, సభ్యులు డా.కృష్ణమోహన్, గౌరీ శంకర్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించి, తమ వాదనలను వినిపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఆయా కులాల ప్రతినిధులు తమ వాదనలను మౌఖికంగా, లిఖిత పూర్వకంగా కమిషన్‌కు నివేదించారు.

తెలంగాణ రాష్ట్ర సంచార కులాల సంఘం అధ్యక్షుడు నరేందర్, వంశరాజ్, తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ కులాలను డీ నోటిఫైడ్ ట్రైబ్స్‌గా (డిఎన్‌టి) గుర్తించడం జరిగిందని తెలిపారు. తమిళనాడు, మహరాష్ట్ర, బీహర్ తదితర రాష్ట్రాల్లో డీఎన్‌టిలుగా ప్రత్యేకంగా రిజర్వేషన్‌లు కల్పిస్తున్నాయని, అలాగే తెలంగాణ ప్రభుత్వం సంచార కులాల గ్రూపును ప్రత్యేకంగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర సంచార కులాల సంఘం ప్రతినిధులు తెలంగాణ బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు.

అహిర్ యాదవ్ కులాన్ని బీసీలుగా గుర్తించండిః అసదుద్దీన్ హైదరాబాద్ నగరంలో దశాబ్దాలుగా స్థిర నివాసం ఉంటూ..సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన పలు కులాలను వెంటనే బీసీలుగా గుర్తించాలని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ బిఎస్.రాములు, సభ్యులు కృష్ణమోహన్, గౌరీ శంకర్‌లను కలిసి వినతి పత్రం సమర్పించారు. రెండు వందల ఏళ్లకు పైగా ఉన్న అహిర్ యాదవ్, గవిలి, సారోల్లు, తదితర కులాలను బీసీ జాబితాలో చేర్చాలని కోరారు. సామాజికంగా, విద్యా, ఉద్యోగ రంగాలలో వెనుకబాటుతనాన్ని ఆధారంగా కులాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతుండడాన్ని అసద్ కమిషన్ దృష్టికి తెచ్చారు.

స్థిర నివాసాలు ఏర్పరుచుకుని జీవిస్తున్నప్పుడు ఆయా కులాలను గుర్తించకపోవడం ఏమిటిని ప్రశ్నించారు. మాతృభాష హిందీ అయినంత మాత్రాన ఆ నెపంతో ఆయా కులాలను బీసీలుగా గుర్తించకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన ఈ కులాల వారిని వెంటనే గుర్తించడం అవసరమని ఆయన కమిషన్‌ను కోరారు.

సుప్రీం తీర్పు రాగానే జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై నిర్ణయం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు అందించబోతున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఆదర్శనగర్‌లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నూతన కార్యాలయాన్ని భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, డీజీపీ అనురాగ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి, జర్నలిస్టులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో దేశానికే రోల్‌మోడల్‌గా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని హరీష్‌రావు తెలిపారు. రూ. 100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత ప్రభుత్వానిది అని పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని ఉద్ఘాటించారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఇళ్ల స్థలాలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సమాజం కోసం అహర్నిశలు పాటుపడుతున్న జర్నలిస్టుల సంక్షేమంలో తెలంగాణ ప్రభుత్వం ముందుంటుంది. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని హరీష్ పేర్కొన్నారు.

జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్లుఃలక్ష్మారెడ్డి

దేశంలో ఎక్కడా లేని విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృాఎషి చేస్తున్నదని మంత్రి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రతి వర్గానికి ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి పట్టి పీడిస్తున్న సమస్యలను ప్రభుత్వం నిర్మూలిస్తున్నదని చెప్పారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.

నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులుః అల్లం

ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానంగా హెల్త్ కార్డులను మంజూరు చేసిన ఘనత ప్రభుత్వానిదని అల్లం నారాయణ పేర్కొన్నారు. జర్నలిస్ట్ ఫండ్ కింద రూ. 60 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు. నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కూడా త్వరలోనే హెల్త్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి అల్లం నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నేతలు పాల్గొన్నారు.



తెలంగాణాలో అధికారాన్ని చేపట్టడమే లక్ష్యం : లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ వెల్లడించారు. శుక్రవారం భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాకు చెందిన టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నేతలు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ లక్ష్మణ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే వరకు బీజేపీలో చేరికలుంటాయని తెలిపారు. తమ పార్టీలో చేరే వాళ్లలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కూడా ఉండొచ్చని చెప్పారు. బీజేపీ మినహా రాజకీయ పార్టీలన్నీ మజ్లిస్ ముందు మోకరిల్లుతున్నాయని ఆయన ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్‌కు పట్టిన గతే రానున్న రోజుల్లో టీఆర్ఎస్‌కు పడుతుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్థూల ఉత్పత్తి పెరిగితే ఈ ఇబ్బందులెందుకు?



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నిజంగా రాష్ట్ర స్థూల ఉత్పత్తి రెట్టింపు అయితే ప్రజలెందుకు ఇబ్బందులు పడుతున్నారో తెలంగాణ ప్రభుత్వ పెద్దలు చెప్పాలని టీడీపీ ప్రశ్నించింది. నిత్యవసర ధరలు చుక్కలనంటడానికి, రైతులు ఆత్మహత్యలు పెరగడానికి కారణాలేమిటని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. ఓ వైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోతుంటే.. మరోవెపు రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని అన్నారు. నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పౌష్టికాహారం లేదని, పెరిగిన సంపద సామాన్యులకు అందడం లేదని ఉపాధి సర్వే చెబుతోందన్నారు. టీఆర్ ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో 8వేల పరిశ్రమలు మూతపడ్డాయని, లక్షలాది మంది నిరుద్యోగులు అయ్యారని ఆరోపించారు.

గోడ దూకి వెళ్లైనా పాదయాత్ర చేస్తా



కిర్లంపూడి, మేజర్‌న్యూస్ః తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో శుక్రవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసుల ఒత్తిడిని తట్టుకోలేక ఏదో ఒక రోజు గోడ దూకి వెళ్లైనా పాదయాత్ర చేస్తానని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం తెలిపారు. ముద్రగడ మరోసారి పాదయాత్ర చేసేందుకు ప్రయత్నించగా పోలసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు తీరుకు నిరసనగా తన నివాసం వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. ముద్రగడ గేటు బయట చేపట్టిన ఆందోళనకు కాపులు తరలివచ్చి మద్దతు తెలిపారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఐసిస్ ప్రపంచానికి ప్రమాదకరం... జగన్ ఏపీకి ప్రమాదం : మంత్రి కొల్లు విమర్శ




విజయవాడ, మేజర్‌న్యూస్ః ఐసిస్ ప్రపంచానికి ప్రమాదకరమైతే వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రమాదకరమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం ఆయన విజయవాడలో విలేకరులతో మాట్లాడేతూ నంద్యాలలో ఓటమి భయం జగన్‌లో కనబడుతోందన్నారు. నంద్యాల ప్రజలు స్వేచ్ఛగా ఓటేయాలని మంత్రి అన్నారు. అలాగే కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని మంత్రి అన్నారు. టీడీపీకి పట్టం కట్టేందుకు నంద్యాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఓటమి భయం పట్టుకున్న జగన్ నంద్యాలలో ఎన్నికలు వాయిదా వేయించాలని చూస్తున్నారని మంత్రి అన్నారు.

23న నంద్యాల నియోజకవర్గంలో సెలవు

అమరావతి, మేజర్‌న్యూస్ః ఉపఎన్నిక సందర్భంగా ఈ నెల 23న నంద్యాల నియోజకవర్గంలో ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాకు వేతనంతో కూడిన సెలవు ఇస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి అకాల మృతితో నంద్యాలలో ఉప ఎన్నిక జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. టీడీపీ తరపున భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ తరపున శిల్పా మోహన్‌రెడ్డి బరిలో ఉన్నారు.

నేడు నంద్యాలలో సీఎం చంద్రబాబు ప్రచారం



నంద్యాల, మేజర్‌న్యూస్ః టనంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రోజుల పాటు ప్రచారం నిర్వహించేందుకు పర్యటన ఖరారైనట్లు జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారంనుంచి నుంచి రెండు రోజుల పాటు చంద్రబాబు ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. 19వ తేదీ ఉదయం 10 గంటలకు అయ్యలూరు గ్రామం వద్దకు హెలిక్యాప్టర్ ద్వారా చేరుకుంటారని తెలిపారు.

చంద్రబాబు పర్యటనా వివరాలు..

శనివారం ఉదయం 10.30 గంటలకు అయ్యలూరు జనంతో మాట్లాడటం, 11.30గంటలకు పొన్నాపురం రోడ్‌షో, 1.30కి ఎన్‌జీవో కాలనీ లో రోడ్‌షో, 3.30కి గాంధీచౌక్‌లో జనంతో మాట్లాడటం, నడిగడ్డలో 4.30కి రోడ్‌షో, 5.30కి ఎన్‌టీఆర్ షాదిఖానా రోడ్‌షో, శ్రీనివాసనగర్ సెంటర్ వద్ద 6.30 గంటలకు రోడ్‌షో, సూరజ్ గ్రాండ్ సర్కిల్ వద్ద రాత్రి 8 గంట లకు జనంతో మాట్లాడటం ఉంటుందని ఆయన తెలిపారు. సూరజ్ గ్రాండ్‌లోనే చంద్ర బాబు బస చేయనున్నారని తెలిపారు. 20వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్‌టీఆర్ షాది ఖానాలో ముస్లిం మైనార్టీలతో సమావేశం, 11.15కు మున్సిపల్ టౌన్ హాల్‌లో బలిజ సంఘం వారితో సమావేశంలో చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 1.00 గంటలకు అయ్యలూరు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకొని తిరుగు ప్రయాణమవుతారని సోమి శెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు.

వైద్య విద్యలో నూతన పరిజ్ఞానం అవసరం : భాస్కర్ రావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: నిరంతర వైద్య విద్య అభివృద్ధిలో, కొత్త పరిజ్ఞానాన్ని అందించడంలో కిమ్స్ ఆసుపత్రి వైద్యులు ఎల్లప్పుడూ ముందుంటారని ఆ ఆసుపత్రి ఎండీ, సీఈఓ డాక్టర్ బి.భాస్కర్ రావు అన్నారు. మల్టీ స్పెషాలిటి హెల్త్ కేర్ రంగంలో ప్రముఖ సంస్థగా పేరొందిన కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మూడు రోజుల కార్డియాలజీ వర్క్ షాప్ నిర్వహించారు. శుక్రవారం ముగింపు కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ హృద్రోగ రంగంలో ఎదురవుతున్న తాజా మార్పులు, ఈ రంగంలోని నూతన సవాళ్లు, చికిత్సలో వస్తున్న మార్పుల నేపథ్యంలో ఈ నిరంతర అభ్యసన ప్రక్రియ తప్పనిసరి అని అన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన సుమారు 150 మందికి పైగా డాక్టర్లకు ఈ రంగంలోని నూతన మార్పులను అందిచడం ఈ వర్క్ షాప్ యొక్క ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో విశిష్టత ఏమిటంటే 90శాతం మార్పులు ఈ రంగంలో సంభవిస్తున్నాయని, క్లినికల్ స్కిల్స్ (మె డికల్)పై ప్రస్తుత వర్క్ షాప్‌లో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో తమిళనాడు, కర్ణాటక, పూణే, ఒడిషాతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన వైద్యులు హాజరయ్యారు.

భవానీ ద్వీపం అభివృద్ధికి
రూ.16 కోట్లతో బృహత్తర ప్రణాళిక

విజయవాడ, సూర్య బ్యూరో : భవానీ ద్వీపం అభివద్ధికి బహత్తర ప్రణాళికను పర్యాటక సంస్థ సిద్ధం చేసింది. సీఎం చంద్రబాబునాయుడు భవానీ ద్వీపం అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా రూపొందించనున్నారు. ఇందులో భాగంగానే తొలిసారిగా ఈ ద్వీపం అభివద్ధికి ఒక స్వతంత్ర ప్రతిపత్తి సంస్థను నియమించిన విషయం తెలిసిందే. భవానీ ద్వీపం అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భవానీ ఐలాండ్గ టూరిజం కార్పొరేషన్ (బీఐటీసీ) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ప్రత్యేకంగా టూరిజం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం కావడం విశేషం. ఏపీటీడీసీ అనుబంధంగా విజయవాడలోని భవానీ ద్వీపం టూరిజం కార్పొరేషన్ పని చేస్తుంది. 2019 లక్ష్యంగా భవానీ ద్వీపాని అన్ని హంగులు సమకూర్చాలని నిర్ణయించారు. సేవారంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచాలనే లక్ష్యంగా అమరావతి బ్రాండ్గ ఇమేజ్‌ను నలుదిశలా చాటే విధంగా వచ్చే రెండేళ్లలో ద్వీపాన్ని అభివద్ధి చేయాలనేది సంకల్పం. దీన్ని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ) ఆధ్వర్యంలో అభివద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. భవానీ ద్వీపం అభివద్ధికి ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకోసం భవానీ ఐలాండ్గ టూరిజం కార్పొరేషన్ ఆవిర్భవించింది. మ్యూజికల్ ఫౌంటెన్‌ను లాస్‌వెగాస్ తరహాలో అత్యంత భారీగా సాంకేతికతతో దీన్ని రూపొందిస్తారు. దాదావు 70 అడుగుల ఎత్తుకు చిరుజలుల్లు విన్యాసాలు చేయనున్నాయి. ఫౌంటెన్‌తో పాటు లేజర్ షో ఏర్పాటు చేస్తున్నారు. ఇది కూడా ప్రత్యేక ఆకర్షణ కానుంది. భవానీ ద్వీపంలో రోప్‌వేను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం బోటు ద్వారా పర్యాటకులు భవానీ ద్వీపానికి చేరుకుంటారు. ఇక ముందు రోప్‌వేను ఏర్పాటు చేయనున్నారు. వాటర్ స్పోర్ట్స్, జెయింట్ వీల్, హంటింగ్ గేమ్స్ లాంటివి ఏర్పాటు చేస్తారు. డిస్నీ లాండ్గ తరహాలో కొత్త క్రీడలు రూపొందిస్తారు. వినోదాత్మక కార్యక్రమాలు, అమ్యూజ్‌మెంటు పార్కులు ఉంటాయి. కాటేజీల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 24ను 100 వరకు పెంచాలనేది ప్రణాళిక. అంతర్గతంగా రోడ్లు ఏర్పాటు చేస్తారు. ప్రకాశం బ్యారేజీలో రివర్ కాటేజీల నిర్మాణం చేయాలని నిర్ణయించారు. అత్యంత అద్భుతంగా వీటిని నిర్మాణం చేయనున్నారు. నీటి మధ్యలో నిర్మాణం చేస్తే వీటికి అన్నిరకాల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కష్ణానది వరదలను దష్టిలో ఉంచుకొని నిర్మాణం చేస్తారు. ప్రస్తుతం 15 మాస్టర్ బైక్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వీటిని త్వరలో కొనుగోలు చేయనున్నారు. రివర్ ఫ్రంట్లను అభివద్ధి చేయనున్నారు. దీనిలో భాగంగా ప్రతి 50 మీటర్ల చొప్పున ఒక గేమింగ్ ఉండాలని నిర్ణయించారు. పద్మావతి ఘాట్, దుర్గాఘాట్, వున్నమి, భవానీ ఘాట్‌ల వద్ద వీటిని ఏర్పాటు చేస్తారు.



మ్యూజికల్ ఫౌంటెన్, లేజర్ షో...

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నవ్యాంధ్ర రాజధాని ప్రాంతంలో అద్భుత పర్యటక ప్రాంతంగా డిస్నీల్యాండ్గ తరహాలో అభివద్ధి చేయాలనేది సంకల్పంగా ఉంది. ప్రస్తుతం దీనిలో భాగంగా కొన్ని పనులను ప్రారంభించారు. భవానీ ద్వీపంలో తొలిసారి పర్యటకులను మంత్ర ముగ్దులను చేసే విధంగా ఒక మూజికల్ ఫౌంటెన్ నిర్మాణం జరుగుతోంది. నదీ మధ్యలో సంగీత ధ్వనులతో చిరుజల్లులు అద్భుత విన్యాసాలను (మ్యూజికల్ ఫౌంటెన్) తొలిసారిగా భవానీ ద్వీపంలో ఏర్పాటు చేస్తున్నారు. నవ్యాంధ్రలో పర్యాటక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. దీనిలో భాగంగా పలు ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. పలు ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టులు చేపట్టింది. దీనిలో భాగంగా ఇంత కాలం నిరాదరణకు గురైన భవానీ ద్వీపం ఇక వెలిగిపోనుంది. కనకదుర్గమ్మను సందర్శించే భక్తులు ఈ ద్వీపాన్ని సందర్శించి మనసు ఆహ్లాదపరుచుకోనున్నారు. రూ.16 కోట్లు వెచ్చించి మ్యూజికల్ ఫౌంటెన్ ఏర్పాటు చేస్తున్నారు. దీని పనులు ఇటీవల ప్రారంభించారు. టెండర్లను పిలిచి ప్రీమియర్ వరల్డ్ అనే సంస్థకు అప్పగించారు. మ్యూజికల్ ఫౌంటెన్‌లో భాగంగా కంట్రోల్ రూం, ఇతర సివిల్ పనులు జరుగుతున్నాయి. ఆహూతులు వీక్షించేందుకు ప్రత్యేక వసతులు కల్పిస్తూ గ్యాలరీ నిర్మాణం చేస్తున్నారు. వచ్చే జనవరి నుంచి సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉండనుంది. దీంతో ఆలోవుగా మ్యూజికల్ ఫౌంటెన్ పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఫౌంటెన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఈడీ ఉమామహేశ్వరరావు తెలిపారు.

భవానీ ద్వీపంతో పాటు ఏడు ద్వీపాలను పర్యటక ప్రాంతాలుగా అభివద్ధి...

భవానీ ద్వీపంతో పాటు పరిసరాల్లో ఉన్న ఏడు ద్వీపాలను పర్యటక ప్రాంతాలుగా అభివద్ధి చేయనున్నారు. దీనికి సంబంధించి బహత్తర ప్రణాళికను రూపొందించే బాధ్యతలను (మాస్టర్‌ప్లాన్) కన్సల్టెన్సీలకు అప్పగించారు. విదేశీ స్వదేశీ భాగస్వామ్య సంస్థలు మాస్టర్ ప్లాన్ రూపొందించే పనిలో ఉన్నాయి. బహత్తర ప్రణాళిక కొలిక్కి వచ్చింది. ఇటీవల జిల్లా కలెక్టర్ వద్ద జరిగిన సమీక్ష సమావేశంలో దీనిపై చర్చకు వచ్చింది. పూర్తి స్థాయిలో రూపొందించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సమర్పించనున్నారు. ఆయన ఆమోదంతో పనులు చేపట్టనున్నారు. భవానీ ద్వీపం గత ప్రభుత్వంలో ప్రైవేటుకు అప్పగించే విషయం వివాదంగా మారిన నేపథ్యంలో ప్రస్తుతం పీపీపీ విధానంలో దీన్ని అంతర్జాతీయ పర్యటక ప్రాంతంగా రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ ద్వీపం విస్తీర్ణం దాదావు 150 ఎకరాలు ఉంది. కష్ణానది ఒడ్డునే ఇంద్రకీలాద్రి కొండపై కనకదుర్గ దేవాలయం ప్రసిద్ధి చెందింది. ప్రస్తుతం భవానీ ద్వీపంలో స్పైడర్ నెట్, వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ రెస్టారెంటు, ఏపీటీడీసీ కాన్ఫరెన్సు హాలు, కాటేజీలు 24 వరకు ఉన్నాయి. భవానీ ద్వీపంలో ఒక ఓపెన్ ఎయిర్ థియేటర్ ఉంది. ఏపీటీడీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవానీ ద్వీపానికి నెలకు రూ.15లక్షల ఆదాయం వస్తోంది. ప్రస్తుతం మ్యూజికల్ ఫౌంటెన్ అందుబాటులోకి వస్తే ఆదాయం రెట్టింపు కానుంది. పనులు శరవేగంగా సాగుతున్నాయి. వచ్చే జనవరి నాటికి దీన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంగా నిర్మాణం చేస్తున్నారు.

ఓటమికి సిద్ధమైన టీడీపీ



నంద్యాల, మేజర్‌న్యూస్‌: అధికార టీడీపీ నంద్యాలలో ఓటమికి మానసికంగా సిద్ధమైందని వైసీపీ నేత పార్థసారథి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు తన కేబినెట్‌లో ఒక్క ముస్లింకు కూడా స్థానం కల్పించలేదని గుర్తు చేశారు. నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ముస్లింలకు చంద్రబాబు చేసిన అవమానాన్ని వారు మర్చిపోలేదన్నారు. కోట్ల రూపాయలు ముడుపులు చెల్లించిన వారికే ఎమ్మెల్సీ, మంత్రి పదవులు కట్టబెట్టారని విమర్శించారు. చంద్రబాబు నిర్ణయాలపై టీడీపీ అభ్యర్థులే కినుక వహిస్తున్నారని తెలిపారు. తన రాజకీయ అవసరాల కోసం ఎవరినైనా అగణ తొక్కడం చంద్రబాబు నైజమన్నారు. ఓటమి భయంతోనే నంద్యాల ప్రజలను హింసిస్తున్నారని, గ్రామాల్లో వైసీపీ నేతలపై బైండోవర్ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఊరు వదిలి వెళ్లకపోతే రౌడీషీట్ తెరుస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. వైసీపీకి సహకరించిన దళితుడు బాలస్వామి ఇంటిపై పోలీసులతో దాడి చేయించారని, లెక్కలు చూసినా రూ. లక్ష నగదు తీసుకెళ్లారని తెలిపారు. అలాగే హుస్సేన్ అనే వ్యక్తి ఇంటిపైనా దాడులు చేయించి లక్షన్నర రూపాయలు సీజ్ చేశారని వెల్లడించారు. జగన్‌ను ఓటేస్తానని ఓ అవ్వ చెప్పడంతో పెన్షన్ కట్ చేస్తామని టీడీపీ కార్యకర్తలు బెదిరిస్తున్నారని చెప్పారు. వైసీపీ కార్యకర్తలు ఉంటున్న ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగకుండా చేస్తున్నారని ఆరోపించారు.

టీడీపీ రెబల్స్‌ని నిలబెట్టాలని చూస్తోంది

బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం, మేజర్‌న్యూస్‌: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో పొత్తు కుదిరినా టీడీపీ రెబల్స్‌ని నిలబెట్టాలని చూస్తోందని బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు ఆరోపించారు. మంత్రుల సమక్షంలో ఎన్నికల్లో పోటీపై ఒప్పందం కుదిరిందని ఆయన గుర్తు చేశారు. 39 వార్డుల్లో టీడీపీ, 9 వార్డుల్లో బీజేపీ పోటీ చేయాలన్న ఒప్పందానికి కట్టుబడి మా అభ్యర్థులను విరమింపజేశామని విష్ణుకుమార్‌రాజు స్పష్టం చేశారు. టీడీపీ బీఫాంలు లేకుండా రెబల్స్‌ని నిలబెట్టాలని స్థానిక ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

ట్రామా సెంటర్‌ను ప్రారంభించిన స్పీకర్, మంత్రి



గుంటూరు, మేజర్‌న్యూస్‌: తాడేపల్లి మణిపాల్ ఆస్పత్రిలో ట్రామా సెంటర్‌ను స్పీకర్ కోడెల శివ ప్రసాద్, మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఎంఆర్ వ్యాక్సిన్ సురక్షితం, అపోహలను నమ్మవద్దని మంత్రి అన్నారు. తాడేపల్లిలో బాలిక మృతిపై విచారణ చేపట్టామని మంత్రి కామినేని స్పష్టం చేశారు. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి కామినేని అన్నారు.

జగన్, బొత్స కోట్ల రూపాయలు డంప్ చేశారు : మంత్రి సోమిరెడ్డి



కర్నూలు, మేజర్‌న్యూస్‌: జగన్, బొత్స సత్యనారాయణ మరికొందరు వైసీపీ నాయకులు నంద్యాలలో కోట్ల రూపాయలు డంప్ చేశారని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. వైసీపీ తరపున రూ.20 లక్షలు పంచుతూ 47 మంది పట్టుబడ్డారని తెలిపారు. డబ్బులు పంపిణీ చేస్తూ పోలీసులకు అడ్డంగా దొరికారని, టీడీపీ ఓటుకు రూ.5 వేలు ఇస్తారని ప్రచారం చేస్తున్న జగన్ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు.

డిస్‌ప్నీయా బాధితురాలికి పునర్జన్మ

- 12 ఏళ్ల త్రిషా మండల్‌కు గుండె మార్పిడి
- బాలికకు పునర్జన్మ ప్రసాదించిన కాంటినెంటల్ వైద్యులు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః పిల్లలతో సరదాగా ఆటలాడుకునే ఓ చిన్నారికి ఉన్నట్టుండి కనీసం అడుగుతీసి అడుగు వేయలేకపోయింది! శ్వాస తీసుకోవడమూ కష్టమైంది. లక్ష మందిలో ఒకరిద్దరికి వచ్చే అత్యంత అరుదైన డిస్‌ప్నీయా బారినపడి నరకం చూసింది. చిన్నారి బాధను తట్టుకోలేక తల్లిదండ్రులు అల్లాడిపోయారు. తనతోటి పిల్లలతో ఆటలాడుకుంటున్న తమ గారాల పట్టి విగతజీవిగా పడివుండటాన్ని చూసిన కుటుంబం తల్లడిల్లి పోయింది. ఆదిలాబాద్‌కు చెందిన 12 ఏళ్ల త్రిష మండల్. కాంటినెంటల్ వైద్యులు ఆ చిన్నారికి అత్యంత క్లిష్టమైన గుండె మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి పునర్జన్మ ప్రసాదించారు. ఆరోగ్యవంతమైన పిల్లల్లో గుండె పంపింగ్ సామర్థ్యం 60-70% ఉంటుంది. త్రిషకు మాత్రం 10-15 శాతానికి పడిపోయింది. చిన్నారి తల్లిదండ్రులు తమ తాహతుకు మించి వైద్యం చేయించినా, ఫలితం లేకపోయింది. చివరకు కాంటినెంటల్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించగా.. బాలిక డిస్‌ప్నీయా అనే గుండె వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించారు. గుండె మార్పిడి ఒక్కటే పరిష్కారమని ఆమె తల్లిదండ్రులకు స్పష్టంచేశారు. ఆరోగ్యశ్రీ పథకం కింద శస్త్రచికిత్స చేసేందుకు వైద్యులు సమ్మతించి, చిన్నారి పేరును జీవన్‌దాన్‌లో నమోదు చేయించారు. కానీ, ఆ చిట్టితల్లికి సరిపోయే గుండె కొన్నిరోజుల వరకు దొరకలేదు. కాంటినెంటల్ వైద్యులే చొరవ తీసుకుని... ఎల్బీనగర్‌లోని అవేర్ గ్లోబల్ ఆసుపత్రి నుంచి 14 ఏళ్ల బాలిక గుండెను త్రిషకు అమర్చేందుకు దాత తల్లిదండ్రులను ఒప్పించారు. జూలై 19న ట్రాఫిక్ పోలీసుల సహకారంతో గ్రీన్ ఛానెల్ ద్వారా గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రికి 50 నిమిషాల్లో గుండెను చేర్చారు. ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ సందీప్ అతవర్ నేతృత్వంలో వైద్యులు సమీర్, సునీల్ స్వయిన్, ప్రశాంత్ పాటిల్, అంజు దయాల్, రమేష్‌బాబు, అనిల్ కుమార్‌రెడ్డి తదితరుల బృందం నాలుగైదు గంటలు శ్రమించి, గుండె మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తిచేశారు. ప్రస్తుతం ఆ చిన్నారి పూర్తిగా కోలుకుంది. ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో రెండజుల్లో డిశ్చార్జి చేయనున్నారు. గుండె పంపింగ్ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల 30 కిలోల బరువున్న త్రిష శరీరానికి పూర్తిస్థాయిలో రక్తం సరఫరా కాలేదు. దీంతో గుండెలో క్లాట్ ఏర్పడింది. సరైన సమయానికి దాత దొరకడం వల్ల ఈ క్లాట్‌ను కూడా తొలగించాం. భవిష్యత్తులోనూ నాడీసంబంధ సమస్యలుండవు. రూ.15-20 లక్షలు ఖర్చయ్యే శస్త్రచికిత్సను ఆరోగ్యశ్రీ కింద చేశాం. ఇలా చిన్నారికి గుండె మార్పిడి చేయడం మనదగ్గర రెండోసారి అని పీడియాట్రిక్ కార్డియక్ సర్జన్ డాక్టర్ సునీల్ స్వయిన్ వివరించారు. నా పాప కష్టం చూసి తట్టుకోలేకపోయా. కాంటినెంటల్ వైద్యులు తన కూతురుకు నర్జన్మను ప్రసాదించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్య తలెత్తినా మేమున్నామంటూ భరోసా కల్పించిన వైద్యబృందానికి త్రిష తండ్రి వికాస్ చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు.

తిరుపతిలో రాశీఖన్నా సందడి



తిరుపతి, మేజర్‌న్యూస్‌: తిరుపతి నగరంలో సినీతార రాశీఖన్నా సందడి చేశారు. అన్నమయ్య సర్కిల్ వద్ద కొత్తగా ఏర్పాటుచేసిన ఓ మొబైల్ దుకాణం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆమెను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తొలుత జ్యోతి ప్రజ్వలనం చేసిన దుకాణాన్ని ప్రారంభించిన రాశీఖన్నా.. అనంతరం దుకాణంలోని మొబైల్‌ను ఆవిష్కరించి కేకు కట్ చేశారు. శ్రీవారు కొలువైన నగరంలో దుకాణాన్ని ప్రారంభించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాన్నారు. తనను ఆదరిస్తున్న అభిమానులకు కృతజ్ఞతలు చెప్పారు. అభివాదం చేస్తూ అభిమానుల్ని ఉత్సాహపరిచారు. అనంతరం వారితో కలిసి సెల్ఫీ దిగారు.

డబ్బు పంచుతూ బాలకృష్ణ దొరికిపోయారు



నంద్యాల, మేజర్‌న్యూస్‌: నిఘా వర్గాల సమాచారంతో చంద్రబాబుకు వణుకు పుట్టిందని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి ఖాయమని తేలడంతో గుడ్డకాల్చి ఎదుటివారిపై వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వాడవాడలా టీడీపీ గుండాలు ప్రజలను బెదిరిస్తూ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నంద్యాలలో ఏం జరుగుతుందో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇక్కడ ఏం చేస్తున్నారో అందరూ చూస్తున్నారని తెలిపారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ స్వయంగా డబ్బులు పంచుతూ దొరికిపోయారని, ఇంకా సిగ్గులేకుండా చంద్రబాబు ఎదుటివారిపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తమను బదనాం చేసే కుట్రలో భాగంగానే చంద్రబాబు నంద్యాల వస్తున్నారన్నారు. మూటలు మూటలుగా వందల కోట్లు తెచ్చి అడ్డగోలుగా పంచి ఎన్నికల వాయిదా వేయించాలన్నది చంద్రబాబు పన్నాగం పన్నారని ఆరోపించారు. అందుకే ప్రచారం పేరుతో నంద్యాలకు చంద్రబాబు వస్తున్నారని అన్నారు. చంద్రబాబు, ఆయన మంత్రులు ఎన్ని కుట్రలు చేసినా వైసీపీదే విజయమని అంబటి రాంబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

మెట్రోకు అనుగుణంగా సిటీ బస్సులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ మహా నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణం అవుతున్న మెట్రోకు అనుగుణంగా సిటీ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. రైలు దిగిన వెంటనే ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు చేరవేసేందుకు బస్సులు అందుబాటులో ఉండేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మెట్రోస్టేషన్ల వద్దే బస్టాపులు నెలకొల్పుతున్నట్టు చెప్పారు. ఈ ఏడాది నవంబర్‌లోగా మియాపూర్, నాగోల్ కారిడార్‌లు పూర్తవుతాయని ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా సిటీ బస్సులను సమకూ ర్చుకుంటున్నట్టు అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా మియాపూర్ నుంచి అమీంపేట, నాగోల్ నుంచి అమీర్‌పేట రూట్‌లలో అదనపు బస్సులను నడప నున్నట్టు వెల్లడించారు. ఇప్పటికే ఎల్‌బీనగర్ నుంచి వివిధ ప్రాంతాలకు 760, మియాపూర్ నుంచి 940 సిటీ బస్సులు నడుపుతున్న టీఎస్‌ఆర్‌టీసీ మెట్రో అందుబాటులోకి వచ్చేలోపు మరిన్ని బస్సులను సమకూర్చుకునే పనిలో పడింది.

ఈవీఎంలపై టీడీపీ దుర్మార్గ ప్రచారం

ఎమ్మెల్యే బుగ్గన రాజేందన్రాథ్‌రెడ్డి

నంద్యాల, మేజర్‌న్యూస్‌: ఓటమి భయంతో అధికార తెలుగుదేశం పార్టీ నంద్యాలలో దుర్మార్గాలకు పాల్పడుతున్నదని, ఈవీఎంల పేరు చెప్పి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని వైసీపీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ వెరిఫికేషన్ స్లిప్(వీవీఎస్) ద్వారా ఎవరెవరు ఎవరికి ఓటేశారో తెలిసిపోతుందనే తప్పుడు ప్రచారాన్ని టీడీపీ చేయిస్తున్నదని, నిజానికి ఆ స్లిప్పులు బయటికి రాకపోయినా, వాటి ఆధారంగా పెన్షన్లు, ఇళ్లు, రేషన్‌కార్డులను తొలగిస్తామని ఓటర్లను భయపెట్టిస్తున్నారని బుగ్గన మండిపడ్డారు. ఇంకా ఆయన ఏమన్నారంటే

వెరిఫికేషన్ స్లిప్పులు బయటికి రావు :

ఎన్నికల సంఘం(ఈసీ) నిబంధనల మేరకు ఓటరు తాను ఎవరికి ఓటు వేశాడో తెలుసుకునేలా వెరిఫికేషన్ స్లిప్ వస్తుంది. దానిని పోలింగ్ బూత్ ఆఫీసర్ ముందుండే డబ్బాలో వేసిన తర్వాతే బయటికి రావాల్సిఉంటుంది. ఓటు ఎవరికి వేశామన్న విషయం ఓటరుకు తప్ప ఎవ్వరికీ తెలిసే అవకాశమేలేదు. కానీ టీడీపీ దీనిపై విప్రపచారం చేస్తోంది. ఎక్కడెక్కడి నుంచో విద్యార్థులను తీసుకొచ్చి సర్వేల పేరుతో నంద్యాలలో తిప్పుతున్నారు. ప్రజల నుంచి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పెన్షన్ల వివరాలు సేకరిస్తూ టీడీపీకి ఓటేయకుంటే ప్రభుత్వ పథకాలు ఆగిపోతాయని ప్రచారం చేయిస్తున్నారు. ఈ దుర్మార్గ పద్ధతులపై నెల రోజుల కింటనే మేం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేశాం అని బుగ్గన చెప్పారు.

కావాలనే బాలకృష్ణ కొట్టారు :

వందల కెమెరాలు తనను చూస్తున్నాయని తెలిసి కూడా బాలకృష్ణ ఒక వ్యక్తిని కొట్టడం, మనిషికో రూ.5 వేలు ఇస్తానని చంద్రబాబు అనడం కాకతాళీయం కాదని, తమ దగ్గర డబ్బు, అధికారం ఉందన్న విషయాన్ని తెలియజెప్పాలనే ఉద్దేశంతోనే వారలా ప్రవర్తించారని ఎమ్మెల్యే బుగ్గన అన్నారు. చూశారా నేను డబ్బులు పంచినా, ఒకరిని కొట్టినా నన్ను ఎవరూ ఏమీ చెయ్యలేరు అనే మెసేజ్ ఇవ్వడానికే బాలకృష్ణ అలా చేశారు. మా దగ్గర డబ్బు ఉందని చెప్పడానికే చంద్రబాబు మనిషికి 5వేలు ఇస్తానని అన్నారు. ఒక ఉప ఎన్నిక కోసం వీళ్లు ఇంతలా దిగజారిందికాక, మిగతా వాళ్లు కూడా అలానే చేస్తారని భావించడం మరీ దారుణం అని బుగ్గర వాపోయారు.



ప్రజలకు చేరువ కావడమే జగన్ లక్ష్యం :

ప్రజలు స్వచ్ఛందంగా పార్టీకి దగ్గర కావాలన్నది వైఎస్ జగన్ అభిప్రాయం. నిజాయితీ, నిబద్ధత, ఇచ్చిన మాటకు కట్టుబడటం అనేవి ఆయన ఎంచుకున్న మార్గాలు. గడిచిన 12 రోజులుగా వైఎస్ జగన్ ప్రజలలో తిరుగుతున్నారు. నిజాయితీగా ఓట్లు అడుగుతున్నారు. దీనికి విరుద్ధంగా అక్రమాలకు పాల్పడుతోన్న టీడీపీ తిరిగి జగన్‌ను విమర్శించడం దారుణం. గతంలోనూ మంచి నాయకులను చట్టసభలకు పంపించిన నంద్యాల ప్రజలు ఈ సారి కూడా నిజాయితీకే ఓటేస్తారు అని బుగ్గన అన్నారు.

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం



విశాఖ, మేజర్‌న్యూస్‌: వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనాన్ని ఆనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో కోస్తాంధ్రలో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడతాయని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది

ఫీజు బకాయిలకు మోక్షం

రూ.418.11 కోట్లు విడుదల

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః బడుగు విద్యార్థులకు మోక్షం లభించింది. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న బడుగు విద్యార్థులకు ప్రభుత్వం ఎట్టకేలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసింది. 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించి పెండిం గ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతన నిధులను ప్రభుత్వం ఎట్టకేలకు విడుదల చేసింది. తొలివిడతలో రూ.418.11 కోట్లు విడుదల చేయగా వీటిని ప్రాధాన్యతాక్రమంలో విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో అధికారులు జమ చేశారు. 2016-17 విద్యా సంవత్సరానికిగాను రాష్ట్రవ్యాప్తంగా 13.67 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతన పథకాలకు అర్హత సాధించారు. ఈ పథకాల కింద అర్హులకు దాదాపు రూ.2,050.55 కోట్లు చెల్లించాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

దరఖాస్తుల పరిశీలన 60 శాతం పూర్తి

2016-17 విద్యా సంవత్సరంలో 13.67 లక్షల దరఖాస్తులను అధికారులు ఆమోదించారు. ఏప్రిల్ రెండో వారంలో పరిశీలన ప్రక్రియ మొదలు పెట్టారు. వసతిగృహ సంక్షేమాధికారులు, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది ఇప్పటి వరకు 10.20 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. పరిశీలించిన దరఖాస్తులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాల కింద రూ.1,556 కోట్లు చెల్లించాల్సి ఉంది.

సంపాదకీయం

editpage@suryaa.com

“సిక్కిం సరిహద్దులో డోక్లామ్ ప్రాంతంపై చైనాతో వివాదం కొనసాగుతూనే ఉన్నది. ఆ వివాదాన్ని మరింత పెంచే రీతిలో చైనా వ్యవహరిస్తోంది. చైనా ప్రభుత్వ అధికార పత్రిక 'గ్లోబల్ టైమ్స్' భారత్‌పై అవాకులు చెవాకులు పేలుతూనే ఉన్నది. డోక్లామ్ ప్రాంతం తమదేనని, కాని చైనాకు చెందదని భూటాన్ ప్రభుత్వం ఇప్పటికి పలు మార్లు స్పష్టం చేసింది. కాని భూటాన్ మాటలను చైనా పెడచెవిని పెడుతూ భారత్‌పై తప్పుడు వ్యాఖ్యలు చేయడం, బెదరింపులకు దిగడం వంటివి చేస్తూనే ఉన్నది. చైనా తీరు అలా ఉన్నా భారత్ ఎంతో సంయమనం పాటిస్తోంది. ఈ వివాదం పరిష్కారానికి భారత్ ప్రచారార్భాటం లేకుండానే తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది. డోక్లామ్ వివాదానికి పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనడానికి చైనాతో సంప్రదింపులకు తన ప్రయత్నాలు కొనసాగిస్తానని భారత్ శుక్రవారం ప్రకటించింది. ద్వైపాక్షిక సంబంధాలు సాఫీగా సాగడానికి సరిహద్దు ప్రశాంత పరిస్థితులు నెలకొనడం ప్రధానమని భారత్ స్పష్టం చేసింది.”

డోక్లామ్ సంక్షోభం సమసేదెన్నడు?

సిక్కిం సరిహద్దులో డోక్లామ్ ప్రాంతంపై చైనాతో వివాదం కొనసాగుతూనే ఉన్నది. ఆ వివాదాన్ని మరింత పెంచే రీతిలో చైనా వ్యవహరిస్తోంది. చైనా ప్రభుత్వ అధికార పత్రిక 'గ్లోబల్ టైమ్స్' భారత్‌పై అవాకులు చెవాకులు పేలుతూనే ఉన్నది. డోక్లామ్ ప్రాంతం తమదేనని, కాని చైనాకు చెందదని భూటాన్ ప్రభుత్వం ఇప్పటికి పలు మార్లు స్పష్టం చేసింది. కాని భూటాన్ మాటలను చైనా పెడచెవిని పెడుతూ భారత్‌పై తప్పుడు వ్యాఖ్యలు చేయడం, బెదరింపులకు దిగడం వంటివి చేస్తూనే ఉన్నది. చైనా తీరు అలా ఉన్నా భారత్ ఎంతో సంయమనం పాటిస్తోంది. ఈ వివాదం పరిష్కారానికి భారత్ ప్రచారార్భాటం లేకుండానే తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది. డోక్లామ్ వివాదానికి పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనడానికి చైనాతో సంప్రదింపులకు తన ప్రయత్నాలు కొనసాగిస్తానని భారత్ శుక్రవారం ప్రకటించింది. ద్వైపాక్షిక సంబంధాలు సాఫీగా సాగడానికి సరిహద్దు ప్రశాంత పరిస్థితులు నెలకొనడం ప్రధానమని భారత్ స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీష్ కుమార్ శుక్రవారం మీడియా ముందు ఇదే విషయం ప్రకటించారు. ఇదే సందర్భంలో లడఖ్‌లో ఈ నెల 15న చైనా సైనికులు, భారత సరిహద్దు భద్రత దళాలకు మధ్య ఘర్షణ జరిగిన విషయం నిజమేనని ఆయన ధ్రువీకరించారు. 15న పంగాంగ్ సరస్సు సమీపంలో వాస్తవాధీన రేఖ (ఎల్ఏసి) దాటి రావడానికి చైనీస్ సేనలు ప్రయత్నించినట్లు, కాని వారిని భారత సైనికులు నిలువరించినట్లు వార్తలు వచ్చాయి. చైనీస్ సేనల చొరబాటు యత్నం ఉభయ పక్షాల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఉభయ దేశాల సైనికుల మధ్య గంటకు పైగా ఆ వివాదం సాగింది. ఆ సమయంలో రెండు పక్షాలు పరస్పరం రాళ్లు రువ్వుకున్నాయి కూడా. ఆ రోజు ఉభయ దళాల మధ్య ఘర్షణ జరిగిందని వెలువడిన వార్తలపై తొలుత ప్రభుత్వ పరంగా ఖండనలు వచ్చాయి. చైనా పరంగా ముందు తప్పు జరిగినా వివాదం పెంచడం ఇష్టం లేక ఆ విషయంపై ప్రభుత్వం గోప్యత పాటించినట్లు ఉన్నది. అయితే, శుక్రవారం మీడియా సమావేశంలో ప్రశ్నల పరంపర ఎదురయ్యేసరికి విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఆ విషయం ధ్రువీకరించక తప్పలేదు. అయినా, 'అటువంటి సంఘటనలు ఉభయులలో ఎవరికీ మంచిది కాదు' అని ఆయన అన్నారు. అయితే, ఆ తరువాత ఉభయ పక్షాల స్థానిక ఆర్మీ కమాండర్లు ఆ విషయమై చర్చించారని రవీష్ కుమార్ తెలిపారు. వాస్తవానికి భారత సరిహద్దు భద్రతా దళాలు, చైనీస్ సేనల మధ్య ఇటీవలి కాలంలో రెండు సార్లు చర్చలు జరిగాయి. చుషుల్ వద్ద బుధవారం, అంతకు ఒక వారం ముందు నాథు లా వద్ద ఈ సమావేశాలు జరిగాయి. ఇది ఇలా ఉండగా, మరొక విషయంలో కూడా చైనా వ్యవహరణ ఆందోళన కలిగిస్తోంది. అసోం, బీహార్ రాష్ట్రాలలో వరదలు బీభత్సం సృష్టించగా చైనా నదీ జలాలకు సంబంధించిన డేటాను పంచుకోని విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది బ్రహ్మపుత్రపై చైనా ప్రభుత్వం నుంచి అటువంటి డేటా ఏదీ మన ప్రభుత్వానికి అందలేదు. ఉభయ దేశాలు మే, అక్టోబర్ మధ్య ఇటువంటి సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవాలనే ఒప్పందం ప్రస్తుతం ఉన్నది. చైనా దీనిని పట్టించుకోకపోవడం ఇప్పుడు అనుమానం రేకెత్తిస్తోంది. అయితే, దీనిని డోక్లామ్ వివాదంతో ముడిపెట్టడానికి విదేశాంగ శాఖ సిద్ధంగా లేకపోవడం గమనార్హం. ఇందుకు సాంకేతిక కారణాలు ఉండి ఉండవచ్చని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి సూచించారు. చైనీస్ సేనల చొరబాటు యత్నం ఉభయ పక్షాల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. డోక్లామ్ వివాదం నేపథ్యంలోనే చైనా అధికార వార్తా సంస్థ 'గ్జిన్‌హువా' ఒక జాతి విద్వేషపూర్వక వీడియోను విడుదల చేసి తమ దుష్ట బుద్ధిని బయట పెట్టుకుంది. ఆ ఉదంతంపై వ్యాఖ్యానించడానికి కూడా విదేశాంగ శాఖ నిరాకరించింది. తాము వ్యాఖ్యానించి దానిని ఘనమైనదిగా చిత్రించదలచుకోలేదన్నది విదేశాంగ శాఖ వైఖరి.

డోక్లామ్‌లో ఇండియా, చైనా మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ మరో అగ్ర దేశం భారత్‌కు మద్దతుగా నిలిచింది. తాము ఇండియా వెంట ఉంటామని ఇప్పటికే అమెరికా స్పష్టం చేయగా, తాజాగా జపాన్ కూడా ఇండియాకు అండగా నిలిచింది. డోక్లామ్ ప్రాంతంలో రెండు దేశాల సైనిక దళాలూ సంయమనంతో ఉండాలని, ఒకేసారి వెనక్కు మళ్లి, ఆ ప్రాంతంలో యథాతథ స్థితి కొనసాగించాలని జపాన్ ఒక ప్రకటనలో సూచించింది. ఒకవేళ ఉద్రిక్తతలు పెరిగి, యుద్ధం సంభవిస్తే మాత్రం తాము ఇండియా పక్షాన నిలుస్తామని జపాన్ దౌత్యాధికారి కెన్జీ హిరామత్సు తెలిపారు. డోక్లామ్ ప్రాంతంలో రహదారిని నిర్మించాలని చైనా నిర్ణయించుకోవడం సమర్థనీయం కాదని ఆయన అన్నారు. భూటాన్‌తో ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాల మేరకు ఇండియా నడుచుకుంటున్నదని ఆయన అన్నారు. డోక్లామ్ సంక్షోభంపై భారత్‌కు మద్దతు ప్రకటించినందుకు జపాన్‌ను చైనా తప్పు పట్టింది. జపాన్ ఈ సంక్షోభంపై బాహాటంగా మాట్లాడిన మొదటి దేశం కావడం గమనార్హం. ఇది ఇలా ఉండగా, ఆయుధ ఒప్పందంలో భాగంగా వియత్నామ్‌కు అత్యున్నత క్షిపణి బ్రహ్మోస్‌ను భారత్ అందజేసింది. ఏళ్ల నుంచి కొనసాగుతున్న ఆయుధ ఒప్పందంలో భాగంగా ఇది జరిగినా, చైనాతో సరిహద్దు వివాదం కొనసాగుతున్న సమయంలో క్షిపణిని అందజేయడం ఒకింత ఆందోళన కలిగిస్తోంది. భారత్ చేసిన ఈ పని వల్ల చైనాకు కచ్చితంగా కోపం వస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. చైనా, వియత్నామ్ మధ్య దక్షిణ చైనా సముద్ర ప్రాంత విషయంలో చాలా వివాదాలు ఉన్నాయి. బ్రహ్మోస్ క్షిపణి అందజేసి భారత్ వియత్నామ్ దేశానికి గట్టి బలాన్ని చేకూర్చిందని చైనా భావించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఈ క్షిపణిని అందజేసినట్లుగా భారత రక్షణ శాఖ నుంచి ఎలాంటి స్పష్టమైన సమాచారమూ లేదు. కాకపోతే తమకు క్షిపణి అందినట్లు వియత్నామ్ విదేశాంగ ప్రతినిధి లె థి థూ హాంగ్ మీడియాకు చెప్పారు. ఈ క్షిపణిని అందజేయడం వల్ల భారత్, వియత్నామ్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగుపడ్డాయని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఇక, ఈ బ్రహ్మోస్ క్షిపణి ధ్వని వేగం కంటే 2.8 రెట్లు వేగంగా ప్రయాణించి శత్రు స్థావరాలను మట్టుపెట్టగలదు. బ్రహ్మోస్ క్షిపణి వల్ల భారత్, చైనా మధ్య స్నేహం దెబ్బ తింటుందని గత ఏప్రిల్‌లో చైనా రక్షణ శాఖ హెచ్చరించిన సంగతి తెలిసిందే. డోక్లామ్ వివాదం సమయంలో వియత్నామ్‌కు బ్రహ్మోస్ క్షిపణి అందజేయడం వల్ల గొడవ మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, వియత్నామ్‌కు బ్రహ్మోస్ క్రూజ్ క్షిపణులను భారత్ అందజేసిందన్న వార్తలను విదేశాంగ శాఖ ఖండించింది.

అగ్రవర్ణాల చేతుల్లోనే అధికారం



డా॥ కాలువ మల్లయ్య : 98493 77578

- రాజ్యం దక్కాలంటే పార్టీ ఉండాలి
- దళిత బహుజనులపై వారిదే ఆధిపత్యం
- దేశ సంపదంతా వారి చేతుల్లోనే
- నవ్వుల పాలవుతున్న సెక్యులరిజం
- బడుగులను ఆదరించకుంటే కాంగ్రెస్ ఖతమే

భారతదేశంలోని రాజకీయ పార్టీలన్నీ ఈ దేశపు అగ్రవర్ణాల చేతుల్లోనే ఉన్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా మనువాద ధోరణిలోనే పాలన సాగిస్తున్నాయి. 15 శాతం కూడా లేని అగ్రకులాలు 85 శాతంగా ఉన్న దళిత బహుజనులపై ఆధిపత్యం చలాయిస్తున్నాయి. వీళ్ళను పాలితులుగానే ఉంచుతున్నాయి. ఆస్తులు, అధికారాలు అన్నీ ఈ అగ్రకులాల చేతుల్లోనే ఉన్నాయి. 1 శాతం అగ్రవర్ణ పెట్టుబడిదారుల చేతుల్లో 58 శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉంది. స్వాతంత్ర్యానంతరం కూడా ఈ దేశంలోని మెజారిటీ ప్రజలైన దళిత బహుజనులకు సామాజిక న్యాయం దూరంగానే ఉంది. నిరక్షరాస్యత, పేదరికం, అంటరానితనం, సామాజిక దురన్యాయాలన్నీ ఈ దేశ బహుజనులను అంతులేని వేదనకు గురిచేస్తున్నాయి. ఇటీవలి కాలంలో వచ్చిన ఒకటి రెండు సామాజిక పార్టీలు సామాజిక న్యాయం గురించి మాట్లాడినా అవి ఒకటి రెండు రాష్ట్రాలేక పరిమితమై ఒకరిని ఒకరు ఓడించుకునే క్రమంలో మనువాద పార్టీలే ఉపయోగపడుతున్నాయి. అందువల్లనే బి.జె.పి లాంటి పూర్తి మనువాద పార్టీ దేశాన్ని తన చేతుల్లోకి తీసుకోగలిగింది. దేశాన్ని మధ్యయుగాల్లోని మత దేశంగా మార్చేపనిలో నిమగ్నమై రాజ్యాంగంలో పొందుపరిచిన సెక్యులరిజాన్ని నవ్వుల పాలు చేస్తుంది. దీంతో సామాజిక న్యాయానికి దూరమైన ఈ దేశ దళిత బహుజనులు మరింత హీనదీన స్థితిలోకి నెట్టబడుతున్నారు. ఆర్థిక అంతరాలు తగ్గడానికి బదులు పెరుగుతున్నాయి. దేశం ధనవంతమైందే, దేశ సంపద పెరుగుతుంది కాని దేశ ప్రజలు మాత్రం మరింత పేదవారవుతున్నారు. పేదరికంలో, సామాజిక దురన్యాయానికి గురవుతున్న వారిలో 99 శాతం ఈ దేశ దళిత బహుజనులే. వీరికి న్యాయం చేయడమే నేటి చారిత్రాకావసరం. ఆ న్యాయం చేయడం రిజర్వేషన్లివ్వడం, కుల వృత్తులను ప్రోత్సహించడం, కల్లబొల్లి మాటలతో సంతృప్తి పరచడం లాంటి పనులతో సాధ్యం కాదు. డెబ్భై ఏళ్ళుగా ఈ చర్యలను, దళిత బహుజనులను భ్రమల్లో ఉంచడం చూస్తూనే ఉన్నాం. ఇపడు కావాల్సింది కేవలం సామాజిక న్యాయం కాదు. సామాజిక మార్పు సామాజికంగా వెనుకబడి ఉన్నవాళ్ళకు పాలనాధికారాలు రావడం. సామాజికంగా వెనుకబడి ఉన్న కులాల్లోంచి సామాజిక మార్పును కోరుతూ రాజకీయ పార్టీ పెట్టినవాళ్ళు రాజ్యాధికారంలోకి రావడం. తరతరాలుగా వేదనకు, సామాజిక దురన్యాయానికి గురవుతున్న వాళ్ళను హృదయానికి హత్తుకొని అణగారిన కులాల రాజ్యాధికారాన్ని సాధించే దిశగా పయనించే పార్టీ అధికారంలోకి రావడమే నేటి చారిత్రకావసరం. మా జనాభా ఎంతో రాజ్యాధికారంలో మా వాటా అంతుండాలన్న ధ్యేయంతో ఎన్నికల్లో పాల్గొని ప్రజలను చైతన్యవంతులను చేయడమే నేటి సామాజికావసరం. జనాభా నిష్పత్తిలో రాజాధికార వాటా, పాలనాధికారాలు, నిర్ణాయక శక్తులు ఉంటే తప్ప ఈ దేశ సమస్యలకు పరిష్కారం దొరుకదు. అది లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం కూడా మెజారిటీ ప్రజలకు న్యాయం జరగడం లేదు. పేదరికం దూరం కావడం లేదు. సామాజిక, ఆర్థిక అంతరాలు తగ్గడం లేదు.

2019 పార్లమెంటు, వివిధ రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికల నాటికైనా సామాజికశక్తుల విజయం అవసరం. అందుకోసం ఓ రాజకీయ పార్టీ అవసరం. బి.ఎస్పీ, ఎస్పీ, ఆర్‌జెడి, జెడియు, డిఎంకె లాంటి కొన్ని సామాజిక పార్టీలున్నా అవన్నీ తమతమ రాష్ట్రాలకే పరిమితమై దేశవ్యాప్తంగా ఒకర్నొకరు ఓడించుకునే



స్థితిలో ఉన్నాయి. అవగాహనా లోపంతో వీరిలో కొందరు పూర్తి మనువాదపార్టీ అయిన బి.జె.పి.తో జతకట్టడానికీ సిద్ధంగా ఉన్నారు. ఇదువరకా పని చేసారు కూడా. వీళ్ళంతా ఐక్యంగా ఉన్నా రెండు మూడు రాష్ట్రాలేక పరిమితమైనప్పటికీ ఆ ఐక్యతా సాధ్యపడేదిగా కనబడటం లేదు. వీళ్ళను ఐక్యంగా ఉంచడానికి దేశవ్యాప్తంగా సామాజిక వర్గాల ఓట్లు రాబట్టడానికి ఓ జాతీయ పార్టీ అవసరం. ఇప్పటికపడు ఆ పార్టీ తయారై భావజాలాన్ని వ్యాప్తిజేసి దేశాన్నంతా ప్రభావితం చేయగల కొత్త పార్టీ రావడం దాదావు అసంభవం. అందువల్ల ఆ బాధ్యతను ఇపడున్న జాతీయ పార్టీల్లో ఏదో ఒకటి తీసుకోవాలి. ఆ అర్హత, అవకాశం ఉన్న పార్టీ ఏదో పరిశీలిద్దాం. బ్రాహ్మణ, బనియా పార్టీగా పేరున్న బి.జె.పి. ఎలాగూ పూర్తి మనువాద పార్టీయే. అగ్రవర్ణ పారిశ్రామిక వేత్తల, టాటాబిర్లా అంబానీల, ఆర్ఎస్ఎస్ హిందుత్వ శక్తుల కనుసన్నల్లో నడుస్తున్న పార్టీ బి.జె.పి ఆ వర్ణాల, వర్గాల ప్రయోజనం కోసమే పనిచేసే ఆ పార్టీ సామాజికీకరణం చెందే అవకాశమే లేదు. ఇక కమ్యునిస్టులకు ఇప్పటికీ వర్గం తప్ప వర్ణం స్పృహలేదు. అందువల్లనే భారతదేశ కమ్యునిస్టు పార్టీలన్నింటికీ అగ్రవర్ణ నాయకత్వమే ఉంది. ఆ నాయకత్వం డీ కాస్టిఫై అయ్యి అణగారిన కులాలవారికి నాయకత్వం అప్పగించే స్థితిలో లేరు. ప్రతి రాష్ట్రంలోనూ ఉన్న ప్రాంతీయ పార్టీలన్నీ అగ్రకులాల నాయకత్వంలోనే ఉన్నాయి. వారికి కావాల్సింది తమ నాయకత్వం, తమ ప్రయోజనాలు తప్ప సామాజిక న్యాయకులాల గురించి పట్టింపులేదు. మాటల్లో తప్ప చేతుల్లో సామాజిక న్యాయాన్ని, సామాజిక మార్పును వాళ్ళంగీకరించరు. ఈ పార్టీలన్నీ దాదావుగా మనువాద భావజాలమున్న పార్టీలే. ఇక మిగిలింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాల ఆధిపత్యంలోనే ఉన్నా, మనువాద పార్టీయేమైనా బి.జె.పి. అంత పూర్తి మనువాద పార్టీ కాదు. దీన్ని సెమీ మనువాద పార్టీ అనవచ్చు. నెహ్రూ నాయకత్వంలో అది సెమీ సోషలిస్టు పంథాలో, కొంతైనా సెక్యులర్ పార్టీగా ఎదిగింది. నెహ్రూ తర్వాత ఎప్పటాటే అయినా బి.జె.పి.లో మతతత్వాన్ని, అభివృద్ధి నిరోధకత్వాన్ని కలిగివున్నది కాదు. పోతే నెహ్రూ సెక్యులర్ పంథాననుసరించి కులమతాతీతంగా వ్యవహరిస్తే, నెహ్రూ కుటుంబం బ్రాహ్మణిజాన్ని, కుతతత్వాన్ని ఎపడో వదిలి పెట్టుకుంది. ఇందిరాగాంధి, ఫిరోజ్‌గాంధిని చేసుకొని కులాన్ని మతాన్ని విడిచిపెట్టింది. రాజీవ్ గాంధి ఇటలీ వనితను క్రైస్తవ మతస్థురాలు సోనియాను పెళ్ళాడి కులాన్ని వదులుకున్నాడు. సంజయ్‌గాంధీ అంతే. పంజాబీ అమ్మాయిని పెళ్ళాడాడు. ప్రియాంక బ్రాహ్మణ యువకున్ని కాక వ్యాపార కుటుంబీకున్ని పెళ్ళాడింది. రాహుల్ గాంధీజీ ఏ కులమని చెప్పగలం? అందువల్ల నెహ్రూ కుటుంబం డీ క్యాస్టిఫై అయింది. అయితే కాంగ్రెస్‌లో వివిధ రాష్ట్రాల్లో అగ్రకుల నాయకత్వమే ఎదిగినా, పార్టీ రాష్ట్రాల్లో అగ్రకులాల వారి చేతుల్లోనే ఉన్నా మిగతా పార్టీల్లా దళిత బహుజనులకు పూర్తిగా అవకాశం ఇవ్వకుండా లేదు. జగ్‌జీవన్‌రాంను ప్రధానమంత్రి స్థాయికి ఎదిగించినా పార్టీలోని అగ్రకుల రాజకీయాలు అతన్ని ప్రధానమంత్రిని కానీయలేదు. కె.ఆర్.నారాయణన్, ఎ.కె.ఆంటోనీ, జి.వెంకటస్వామి లాంటి వాళ్ళు ఉన్నతోన్నత స్థితులెదిగారు. దళితుల పార్టీ, పేదల పార్టీగా కాంగ్రెస్ మిగతా పార్టీల కంటే మంచిపేరే సంపాదించుకుంది. తమ పూర్వస్థితిని దృష్టిలో పెట్టుకొని సామాజికీకరణం చెంది బీసీలకు కూడా తగిన స్థానం ఇస్తే కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదు. కాంగ్రెస్ పార్టీ ఇపడున్న రాజకీయ పరిస్థితుల్లో సామాజికీకరణం చెందితేనే బి.జె.పి.ని ఢీకొట్టగలుగుతుంది. రాహుల్ గాంధీకి ప్రధానమంత్రిగా ఉండగల అన్ని అర్హతలూ ఉన్నాయి. నెహ్రూ కుటుంబం దేశం కోసం చేసిన త్యాగాలూ ఉన్నాయి. అందువల్ల రాహుల్, సోనియా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇతర సామాజిక పార్టీలతో పొత్తులతో అవసరమైతే మరింత డీకాస్టిఫై అయ్యి మాయావతి లాంటి దళిత నాయకురాలినో, ములాయంసింగ్, శరద్‌యాదవ్ లాంటి బి.సి. నాయకుల్నో ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం గురించి ఆలోచిస్తే మరీ మంచిది. కాని ఈ పరిస్థితుల్లో దేశమంతటా క్యాడర్ ఉన్న నూటా పాతికేళ్ళకు పై వయసున్న మధ్యేవాద పార్టీ కాంగ్రెస్ నేత ప్రధానమంత్రి కావడమే సరైంది. ఎందుకంటే దేశం మొత్తాన్ని ప్రభావితం చేసే సామాజిక వాద బహుజనవాద పార్టీ ప్రస్తుతం ఒక్కటికూడా లేదు. సామాజిక శక్తులన్నీ ఇలా ఏకమై బహుజనవాద శక్తులను బలోపేతం చేసి బహుజన రాజ్యాధికారాన్ని సాధించవచ్చు. ప్రధానమంత్రి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సామాజికీకరణం చెందాలి. జనాభా ప్రాతిపదికన సీట్లివ్వాలి.

ఇక రాష్ట్రాల విషయాలకొస్తే వారి వారి జనాభా ననుసరించి ఆయా రాష్ట్రాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను ముఖ్యమంత్రి అభ్యర్థులుగా ప్రకటించాలి. ఉదాహరణకు తెలుగు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రంలో బి.సి. అభ్యర్థిని, మరో రాష్ట్రంలో ఎస్సీ అభ్యర్థిని కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థులుగా ప్రకటించి ఇతర పార్టీల మద్దతు తీసుకుంటూ విజయం నల్లేరుమీద నడేక అవుతుంది. డెబ్భైఏళ్ళ స్వాతంత్ర్యంలో బి.సి. అభ్యర్థి తెలంగాణలో ఒక్కసారి కూడా ముఖ్యమంత్రి

తెలంగాణాలో గౌడ్‌లకు రాజకీయాధికారమేదీ?



డా॥ చలమల్ల వెంకటేశ్వర్లు

- ఎక్సైజ్ చట్టం నుంచి కల్లును మినహాయించాలి.
- తాటి, ఈత వనాలు పెంచాలి
- కల్లుగీత వృత్తిని ఆధునికీకరించాలి
- కార్పొరేషన్ ఛైర్మన్ నియామకాల్లో గౌడ్‌లు ఎక్కడ
- రాష్ట్రమొచ్చినా దాడులు తప్పడం లేదు

ప్రత్యేక తెలంగాన రాష్ట్రం ఈ నేల ప్రజల చిరకాల వాంఛ. అది సాధించుకునేందుకు అనేక ఉద్యమాలు చేశాం. ముఖ్యంగా సబ్బండ జాతులు ఏకమై చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకున్నాం. ఈ ఉద్యమంలో సబ్బండ జాతులు ముఖ్యంగా గౌడ్‌ల పాత్ర అమోఘమైనది. చరిత్రలో లిఖించదగ్గది. అటు గ్రామ స్థాయి కల్లుగీత గౌడ్లల నుండి ఇటు రాజకీయ పార్టీల నేతల వరకు గౌడ్‌లు ప్రాణాలకు తెగించి పోరాడారు. ఉద్యోగ సంఘాల, గౌడ్‌లైతే, ఉద్యోగాలను కూడా లెక్కచేయక ఉద్యమాలు చేశారు. విద్యార్థులు, యువజన ప్రజా సంఘాలతో గౌడ్‌ల పాత్ర అమోఘం. గౌడ విద్యార్థి నాయకుల పాత్ర ఉద్యమంతో కొట్లాడి తెచ్చుకున్న మేం తెలంగాణలో కల్లుగీత, వృత్తిదారులది, గౌడులది కాని నేడు అనేక అవమానాలు, దాడులు, అణగ త్రొక్కుడు అనేక రపాయలలో తీవ్ర నిర్బంధంలో ఉన్నారు. జెఏసి ఏ పిలుపు ఇచ్చినా మోకు ముస్తాదులతో రోడ్లపైకి వచ్చారు. గ్రామ స్థాయి నుండి ఉద్యోగ రాజకీయ పదవుల వరకు వీరి పరిస్థితి దారుణంగా తయారైంది. ఇందుకు వీరు చేసిన త్యాగాలను ప్రభుత్వ ము మరిచిపోయిందా? లేక కావాలనే అణగ ద్రొక్కుతున్నారా.

బడుగు బలహీన వర్గాలలో (బిసి) బలమైన స్తానం గల గౌడ్‌ల పరిస్థితిని అంచనా వేస్తే నాడు గొల్కొండ కోటను ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న మొదలు కొని బత్తిని మొగిలయ్య గౌడ్‌లు సామాజిక, సాంఘిక సంస్కరణోద్యమాలు చేశారు. పాపన్న బహుజన సైన్యంను నిర్మించి దళిత బహుజనులను ఏకంచేసి పోరాడారు. మొగిలయ్య గౌడ్ వీరత్వం జాతీయ స్థాయి పోరాటంలో కలికితురాయి. అలాగే ఉద్యమాలలో వివిద రాజకీయ పార్టీలలో ఉంటూ ధర్మ భిక్షం, బాలా గౌడ్, దేశిని చిన్నమల్లయ్య, చలమల్ల వీరస్వామి గౌడ్, పెరుమాండ్ల జగన్నాదం, గౌతు లచ్చన్న, కెయి మాదన్నలు వృత్తిని కాపాడుకుంటూనే ప్రభుత్వాలపై పోరాటాలు చేశారు. అలాంటి ఘనమైన చరిత్రగల గౌడ్‌లు తెలంగాణ సాయుద పోరాటంలో వీరి పాత్ర వర్ణనాతీతం. వారు పార్టీలకతీతంగా గౌడ్‌ల బాగుకై మొత్తం సమాజంలో నీతి నిజాయితీతో సమాజానికై తీవ్రంగా శ్రమించారు. గౌడ్ తాటి చెట్టు నుండి తన గ్రామాన్ని చూస్తున్నపడు అసమానత్వంతో ఉన్న గ్రామాన్ని, సమానత్వంగా మార్చాలనే ఆలోచన నుండి వుట్టకొచ్చిన నిజాయితీ గలవారు గౌడ్‌లు. తెలంగాణ సాయుద పోరాటంలో జాతీయ పోరాటం, నక్సలైట్ ఉద్యమంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేసి ఈ కులంలో గొప్పవారుగా చరిత్రలో నిలిచిపోయారు. ఒక వులి అంజన్న స్టేట్ సెక్రెటరీ, పీవుల్స్‌వారు, ఒక మాధవ్ (బుర్ర చిన్నయ్య) స్టేట్ సెక్రెటరీ (పీవుల్స్ వార్) స్థాయిలో ఉండి ప్రజల పక్షాణ నిలిచి అమరులైనారు. గున్నాల కృష్ణాగౌడ్, భూమన్నలను జైలులో పెట్టి చిత్ర హింసలు పెట్టారు. కౌముది తన చనుబాల ద్వారా ఉద్యమానికి, సాహిత్యలోకానికి ఒక మచ్చు తునక. వీరంతా ప్రజా ఉద్యమాలలో ఉండి నిరంతరం తెలంగాణ సాధనకై వివిధ రూపాలలో పోరాటాలు ఆత్మగౌరవ, అస్తిత్వ, స్వయం పాలనకై ఉద్యుక్తు లైనారు. తెలంగాన



మలిదశ పోరాటంలో బుర్రరాములు, చెరుకు సుధాకర్ గౌడ్‌లు, నిర్వహించిన పాత్ర, వరంగల్ డిక్లరేషన్‌తో ఉద్యమం మళ్ళీ మొద లైంది. అప్పటికి ఇంకా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్బావం కూడా కాలేదు. అలాంటి స్తాయి వారిది. పైన పేర్కొన్న వారంతా ఏనాడు ఒక గౌడ్‌ల కొరకే పనిచేయాలని అనుకోలేదు. బహుజన సమాజంను మొత్తంగా సమసమాజంను నిర్మించాలని కోరుకున్న వారు. వీరందరికి కులాన్ని అంటకట్టడం నా ఉద్దేశం కాదు కాని ఈ సమాజంలో ఉన్న బహుజనులను రాజ్యాధికారం వైపు మలపడంలో ముందు న్నారు. పాపన్న కానుండి బుర్ర రాములు వరకు సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రగిలిపోయినారు. భూస్వామ్య వ్యవస్థకు, వెట్టికి వెలికి వ్యతిరేకంగా పోరాడినవారు. రైతుల ఆత్మ హత్యల నిజ నిర్ధారణ కమిటీలు క్షేత్ర స్థాయి పర్యటన తీవ్ర నిర్బంధంలో బుర్ర రాములు నివేదిక రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. తెలంగాన ఉద్యమంలో బుర్ర రాములును ఒక ఎస్‌పి బెదిరించిన సందర్భం మరొక్కసారి గుర్తెరగాలి. వీటికి వెరువక తన పోరాటం చివరిదాకా మహాత్మా వూలే ఫౌండేషన్ పేరుతో కాకతీయ విశ్వవిద్యాలయం కేంద్రంగా బహుజనుల హక్కులకై నిరంతరం కృషి చేసిన హక్కుల రాములు, బుర్ర రాములు గౌడ్. నిన్నటికి నిన్న చిల్కలగూడ, హైదరాబాద్ నడిబొడ్డున వీరస్వామి గౌడ్లపై దాడి, మొన్న కొత్తపేటలో వనపర్తిలో నర్సయ్య గౌడ్ కల్తీ పేరుతో దాడి, యాదాద్రి మండలంలో మోటకొండూరు మండలంలో కాటేపల్లి గ్రామం నుండి కల్లుగీత వృత్తిదారు వెలివేత. నిజామాబాద్, వరంగల్, యాదాద్రి, ఇలా ఒక టేంటి మొత్తం తెలంగాణలో గ్రామ బహిష్కరనలు సంఘటనలు చూస్తున్నాం. అసలు తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది ఇందుకేనా అనే ఒక బలమైన వ్యతిరేక భావన ఏర్పడుతున్నది. రాష్ట్రం ఏర్పాటులో గౌడ్‌ల త్యాగాలు ఈ రాష్ట్రం, ప్రభుత్వం ఎందుకు పరిగణలోనికి తీసుకోవడం లేదు. ప్రభుత్వం చేసేవి కొన్నైతే, తాటి, ఈత చెట్లపై నుండి పడి చనిపోవడం రోజు రోజు పెరిగిపోతు న్నాయి. గౌడ్ కల్లు గీత వృత్తిదారుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం తేవాలి. కల్లుగీతను ఎక్సైజ్ శాఖ నుండి తొలగించి కల్లుగీత శాఖను ప్రత్యేకంగా చేయా లని ప్రధాన డిమాండ్. నీరా ప్రాజెక్టు, తాటి ఈత బైప్రొడక్టులపై ప్రాజెక్టులు ప్రారంభించాలి. ఉమ్మడి రాష్ట్రంలో నుండి నేటి స్వతంత్ర్య తెలంగాణలో కూడా ఇదే పరిస్థితిపై ఉద్యమాలు చేయడం గౌడులు వంతైంది. రాష్ట్రంలో గౌడ్ జనాభా ప్రకారం సామాజిక, సాంస్కృతిక, గౌరవం ఇచ్చి రాజకీయ, ఆర్థిక, విద్య, వైద్య, ఆరోగ్య, ఉద్యోగ, పరిశ్రమ, మొదలగు రంగాలలో 'మేమెంత మందో మాకంత వాటా' ఇవ్వాలని గౌడ్, కల్లుగీత వృత్తిదారులు, యువజన సంఘాలు ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్నాయి. దీనికై అనేక ఉద్యమాలు, మెమోరాండాలు, సోషల్ మీడియాలో మీటింగ్‌లు బహిరంగ సభలు, లాబీయింగ్‌లు జరుగుతు న్నాయి. కాని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కల్లు గీత రాత మారడంలేదు. దీనికి తోడు ఇటీవల అణచివేత ఎక్కువై పోరాట బాట పడుతున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం గౌడ్‌లకై తీసుకున్న ఆలోచనలను, నిర్ణయాలను అమలు పరచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వం సదుద్దేశంతో చేసిన ఎక్స్‌గ్రేషియా 5 లక్షలు పెంచడం, హరితహారంలో తాటి మొక్కలు నాటడం, గ్రామ సొసైటీలకు 5 ఎక రాల భూమి తాటి, ఈత చెట్ల పెంపకంకై తాళ్ళెక్కె యంత్రాలు మొదలగు సరి యైన విధానాలతో అమలు పరచడంలేదు. కల్లుగీత పారిశ్రామిక సంఘానికి నిధులు, ఛైర్మెన్ నియామకాలు లేక కునారిల్లుతున్నాయి. ఇప్పటికైనా తెలం గాణ ప్రభుత్వం గుర్తించి గౌడ్‌ల సంరక్షణకై కృషి చేయాలనేది గౌడ్‌ల ఆవేదన లేకపోతే మళ్ళీ ఉద్యమాలు, పోరాటాలు కొత్తేమీకాదని గౌడ్‌లకు తెలు సు. రాబో యే రోజుల్లో దీన్నికై సన్నాహేలు చేస్తారనేది గుర్తెరగాలి. ఉద్యోగ సంఘాలు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న అధికార, ప్రతిపక్ష గౌడ్ రాజకీయ, నాయకులు గౌడ్ విద్యార్థులు, ప్రజా సంఘాలలో పనిచేసే గౌడ్స్ అం దరూ పోరా టంలోనే ఉన్నారు. కల్లు గీత వృత్తిదారులు, గౌడులు అందరూ ఏకమై ఐక్య ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వం నుండి రావాల్సిన వాటాకై పోరు బాట పడతారు.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 19

జననాలు
1923: కొత్తపల్లి వున్నయ్య, న్యాయవాది, రాజకీయనేత, కవి.
1925: అట్లూరి వుండరీకాక్షయ్య, తెలుగు సినిమా నిర్మాత,
1946: బిల్ క్లింటన్, అమెరికా మాజీ (42వ) అధ్యక్షుడు.
మరణాలు
1662: బ్లేజ్ పాస్కల్, పాస్కల్ సూత్రం కనిపెట్టిన శాస్త్రవేత్త.
1994: లీనస్ పాలింగ్, అమెరికా నోబెల్ బహుమతి గ్రహీత.
2015: పడాల బాలకోటయ్య, ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు, న్యాయనిర్ణేత.

డా. పడాల బాలకోటయ్య


డా. పడాల బాలకోటయ్య (జూలై 1, 1937–ఆగష్టు 19, 2015) ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు, న్యాయనిర్ణేత మరియు రమ్య కళారంజని (నల్లగొండ) వ్యవస్థాపకులు మరియు వైద్యులు. ఈయన 1937, జూలై 1 న నెల్లూరు జిల్లా, కోవూరులో జన్మించారు. ఒకరోజు కోవూరులో వేస్తున్న నాటకం చూడడానికి వెళ్లిన బాలకోటయ్యకు కథానాయక చెలికత్తెగా అందులో నటించే అవకాశం వచ్చింది. అలా అమ్మాయి వేషంలో తొలిసారిగా రంగస్థలంపై అడుగు పెట్టిన ఈయన ఆ తరువాత నాటకరంగంపై మక్కువ పెంచుకున్నారు. హీరోయిన్ గా సుశీల నాటకం వేసి ఆకట్టుకున్నారు. గుడిపాటి వెంకటచలం రాసిన త్యాగం నాటకంలో వనకుమారి అనే వేశ్యపాత్ర బాలకోటయ్యకి మంచి పేరు తెచ్చి పెట్టింది. ఎన్నో స్త్రీ పాత్రలను పోషించి, ఘనత పొందారు.

పాస్కల్



పాస్కల్ (జూన్ 19, 1623–ఆగష్టు 19, 1662) పాస్కల్ సూత్రం కనిపెట్టిన శాస్త్రవేత్త. ఫ్రాన్స్‌కి చెందిన పాస్కల్ 7 యేండ్ల వయస్సు నుండే జామెట్రీ పట్ల విపరీతమైన ఆసక్తిని ప్రదర్శిస్తూ అందరినీ ఆశ్చర్యపరచేవాడట, తమాషా ఏమిటంటే 12 ఏళ్ళ వయస్సులోనే ఒక త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం రెండు లంబకోణాల మొత్తానికి సమానంగా ఉంటుందనే సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాడు. దీంతో ఈయన తండ్రి పాస్కల్‌ను గణితం చదవడానికి ఎక్కువగా అనుమతించటం మొదలు పెట్టాడు. ఈవేళ అందరూ వేనోళ్ళ కొనియాడుతున్న యూని వర్సల్ థీరం ఆఫ్ జామెట్రీ పాస్కల్ రూపొందించాడు. ఈయనకు 17 ఏళ్ళు వచ్చినప్పుడు ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు డెస్ కార్టెస్ ఆ యనలో ఒక గొప్ప మేధావిని చూసి ప్రశంసించాడు. అంతటి సమర్థుడు బ్లెయిసీ పాస్కల్.

అట్లూరి పుండరీకాక్షయ్య



అట్లూరి వుండరీకాక్షయ్య (ఆగష్టు 19, 1925–ఫిబ్రవరి 2, 2012), తెలుగు సినిమా నిర్మాత, రచయిత మరియు నటుడు. ఎన్.టి.ఆర్‌తో కలిసి నేషనల్ ఆర్ట్ థియేటర్ స్థాపించి నాటకాలు వేసిన అనుభవం ఆయనకుంది. మహామంత్రి తిమ్మరుసు, శ్రీకృష్ణావతారం, భలే తమ్ముడు, మనుషుల్లో దేవుడు, ఆరాధన లాంటి విజయవంతమైన చిత్రాలు నిర్మించాడు. మహమ్మద్ రఫీని తెలుగు శ్రోతలకు దగ్గరైంది ఈయన సినిమాల ద్వారానే. కర్తవ్యం సినిమాలో విలన్‌గా నటుడిగా తెరమీదకు వచ్చాడు. త్రివిక్రమరావు నిర్మాతగా నేషనల్ ఆర్ట్సు బ్యానర్ పై పిచ్చి వుల్లయ్య అనే సినిమా ప్రారంభించారు. అందులో వుండరీకాక్షయ్య ఒక పాట కూడా పాడారు. తరువాత వహీదా రెహమాన్ కథానాయికగా జయసింహ అనే సినిమా తీశారు. ఆ తర్వాత రేచుక్క పగటి చుక్క, పాండురంగ మహత్యం, సీతారామకళ్యాణం మొదలైన సినిమాలకు ప్రొడక్షన్ కంట్రోలర్‌గా పనిచేశాడు. ఆయన చదివిన అప్పాజీ నవలను సినిమాగా తీయాలనుకున్నారు. అలా ప్రారంభమైందే మహామంత్రి తిమ్మరుసు. ఈ సినిమా గుమ్మడికి బాగా పేరు తెచ్చిన చిత్రం. దీనికి కేంద్ర ప్రభుత్వ నుండి రజత పతకం కూడా లభించింది.



అమెరికన్ దిగ్గజాలకు దీటుగా దూసుకెళుతున్న చైనా కంపెనీలు

న్యూఢిల్లీ: టెక్నాలజీ రంగంలో బాగా ప్రాచుర్యం పొందిన ఆపిల్, గూగుల్, ఫేస్బుక్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి అమెరికన్ టెక్ దిగ్గజాల సరసన చైనాకు చెందిన అలీబాబా, టెన్సెంట్ హోల్డింగ్స్ కంపెనీలు చేరాయి. ఈ రెండు కంపెనీలు తమ దేశీయ మార్కెట్తో పాటు అంతర్జాతీయ మార్కెట్లో కూడా తమ సత్తా చాటుతున్నాయి. దీంతో ఇంటెల్, సిస్కో, ఐబీఎం వంటి కంపెనీల లాభాలను దాటేసి అమెరికన్ టెక్ కంపెనీలతో పోటీ పడుతున్నాయి. పాశ్చాత్య ప్రజల ఆన్లైన్ జీవితాలను అమెరికన్ కంపెనీలు ప్రభావితం చేస్తుండగా, అంతకంటే రెండు రెట్ల జనాభా ఉన్న చైనా ప్రజల ఆన్లైన్ జీవితాలను అలీబాబా ప్రభావితం చేస్తోంది.

మరో పక్క పాశ్చాత్య ప్రజల కంటే చైనీయులు ఆన్లైన్ షాపింగ్పై మక్కువ చూపించడంతో అలీబాబా లాభాలు వేగంగా పుంజుకుంటున్నాయి. ఇందుకు ప్రధాన కారణం చైనాలో ఇతర దేశాల ఇంటర్నెట్ సేవలు అందుబాటులో ఉండకపోవడమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక సోషల్ మీడియా విభాగంలో టెన్సెంట్ కంపెనీ ఫేస్బుక్ సరసన చేరింది. ఫేస్బుక్కి ప్రపంచవ్యాప్తంగా 2 బిలియన్ల యూజర్లు ఉండగా, టెన్సెంట్కి ఒక్క చైనాలోనే దాదావు రెండు బిలియన్ల యూజర్లు ఉన్నారు. త్వరలో వాట్సాప్ తరహాలో మెసేజింగ్ యాప్ను చైనాలో ప్రవేశపెట్టేందుకు టెన్సెంట్ రంగం సిద్ధం చేస్తోంది. టెక్నాలజీ రంగంలో అమెరికా కంపెనీలకు దీటుగా తయారై, త్వరలోనే వాటి మార్కును అందుకునేందుకు అలీబాబా, టెన్సెంట్లు చేస్తున్న ప్రయత్నాన్ని చైనా ప్రభుత్వం మెచ్చుకుంటోంది.

బిజినెస్

17-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	31,187.25
గరిష్ఠం	31,494.61
కనిష్ఠం	31,121.63
ముగింపు	**31,524.68**
మార్పు (పా)	-270.78
మార్పు (శా)	-0.61

నిఫ్టీ	
ఆరంభం	9,865.95
గరిష్ఠం	9,865.95
కనిష్ఠం	9,783.65
ముగింపు	**9,837.40**
మార్పు (పా)	-66.75
మార్పు (శా)	-0.67

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,215.63	-66.63	-0.65
S&P BSE SENSEX Next 50	33,364.67	-83.12	-0.25
S&P BSE 100	10,216.53	-60.01	-0.58
S&P BSE MidCap	15,208.46	-20.06	-0.13

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DISHTV	78.05	+4.20	+5.69
SPARC	398.85	+19.50	+5.14
PCJEWELLER	372.35	+16.10	+4.52
RCOM	24.20	+1.00	+4.31
INFRATEL	394.45	+15.40	+4.06

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
INFY	923.10	-98.05	-9.60
ABAN	177.10	-7.95	-4.30
FORTIS	145.05	-6.15	-4.07
SUNPHARMA	470.00	-18.60	-3.81
SINTEX	33.30	-1.30	-3.76

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
INFY	923.10	753.54	8157426
CENTRUM	72.45	120.58	17453186
HDFC	1735.05	87.03	501623
BEML	1885.70	64.13	340417
SPICEJET	134.40	61.00	4594088

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.7382	యూరో	75.2876
యన్	57.6300	పౌండ్	83.1465

సిక్కా రాజీనామాతో ఇన్ఫీలో సంక్షోభం

తనను వ్యక్తిగతంగా వేధించారని విశాల్ సిక్కా సంచలన ఆరోపణ

- కలకలం రేపిన సిక్కా రాజీనామా
- నశించిన ఇన్వెస్టర్ల సెంటిమెంట్
- పాతాళానికి దిగజారిన ఈక్విటీ విలువ
- వెళుతూ వెళుతూ కో ఫౌండర్ నారాయణమూర్తిపై సిక్కా ఆరోపణలు
- తీవ్రంగా స్పందించిన మూర్తి
- ఉన్నంతకాలం ప్రమాణాలు పాటించలేదని మూర్తి ఆగ్రహం



న్యూఢిల్లీ: ఇన్ఫోసిస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎండీ విశాల్ సిక్కా రాజీనామాతో సంస్థలో ఉన్న విభేదాలు మరోసారి బయటపడగా, సంస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఇన్ఫోసిస్ ఎండీ, సీఈవోగా వైదొలగిన విశాల్ సిక్కా కంపెనీ వ్యవస్థాపకులపై విరుచుకుపడ్డారు. ఇన్ఫోసిస్ బోర్డుకు, ఎన్ఆర్ నారాయణమూర్తి వంటి హై ప్రొఫైల్ వ్యవస్థాపకులకు మధ్య తాను నలిగిన తీరును వివరించారు. కంపెనీ సీఈవో విధుల్లో కొనసాగలేనని, నిరాధారమైన విషపూరిత వ్యక్తిగత దాడులను నిలువరిస్తూ పనిచేయలేనని సిక్కా తన బ్లాగ్లో పేర్కొన్నారు. తన రాజీనామాకు దారితీసిన పరిస్థితులను ఈ సందర్భంగా కంపెనీ ఉద్యోగులకు వివరించారు. గత కొన్ని వారాలుగా రాజీనామాపై తాను తర్జనభర్జనలు పడ్డానని, సుదీర్ఘంగా ఆలోచించిన మీదట గత కొన్ని త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఎండీ, సీఈవో బాధ్యతల నుంచి తప్పుకోవాలనే నిర్ణయం తీసుకున్నానన్నారు. గత మూడేళ్లుగా కంపెనీ ఎన్నో విజయాలను సాధించి, వినూత్న ఒరవడికి బాటలు వేసినప్పటికీ నిరాధార, వ్యక్తిగత దాడులు, ఆరోపణలను తట్టుకుని ఇక తాను పనిచేయలేనని స్పష్టం చేశారు. గత మూడేళ్లుగా కంపెనీ సాధించిన విజయాల్లో ఉద్యోగులందరి భాగస్వామ్యం ఉందన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకూ ఇన్ఫోసిస్ బోర్డు, యాజమాన్యంతో కలిసి పనిచేస్తానని చెప్పారు. నాయకత్వ మార్పిడి జరిగే వరకూ బోర్డులో ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్గా వ్యవహరించేందుకు అంగీకరించినట్టు సిక్కా తెలిపారు.

పాతాళానికి ఇన్ఫోసిస్ ఈక్విటీ: ముంబై: ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ కు ఎండీ అండ్ సీఈఓగా ఉన్న డాక్టర్ విశాల్ సిక్కా రాజీనామా చేశారన్న వార్త బయటకు వచ్చిన తరువాత, ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతినగా, సంస్థ ఈక్విటీ విలువ పాతాళానికి పడిపోయింది. ఈ ఉదయం మార్కెట్ ప్రారంభమైన క్షణాల వ్యవధిలోనే కిందకు జారిపోయిన ఈక్విటీ, ఉదయం 9:55 గంటల సమయంలో 7 శాతానికి పైగా నష్టంలో కొనసాగుతోంది. ఇటీవలి కాలంలో తొలిసారిగా సంస్థ ఈక్విటీ విలువ రూ. 950 స్థాయి వద్ద మద్దతు కోల్పోయింది. ప్రస్తుతం సంస్థ వాటా విలువ రూ. 946 వద్ద కొనసాగుతోంది. సిక్కా రాజీనామా నిర్ణయం ఇన్ఫీపై పెను ప్రభావాన్నే చూపిందని మార్కెట్ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఇక బీఎస్ఈ సెన్సెక్స్ క్రితం ముగింపుతో పోలిస్తే 0.7 శాతం పడిపోయి 31,574 పాయింట్ల వద్ద కొనసాగుతోంది. ఇన్ఫీ ప్రభావంతో ఐటీ ఇండెక్స్ భారీ నష్టాల్లో సాగుతోంది.

గంటలో రూ. 16 వేల కోట్లు గంగలో: ఇండియాలో రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థగా ఉన్న ఇన్ఫోసిస్ నుంచి విశాల్ సిక్కా పక్కకు తప్పుకున్నారన్న వార్త, ఆ సంస్థ మార్కెట్ కాపిటలైజేషన్ను భారీగా పడదోసింది. శుక్రవారం ఉదయం గంట వ్యవధిలో ఇన్ఫీ కాపిటలైజేషన్ లో రూ. 16 వేల కోట్లు గంగలో కలసిపోయాయి. సంస్థ ఈక్విటీ 7 శాతానికి పైగా పతనం కాగా, జూన్ 30 నాటికి రూ. 2.10 లక్షల కోట్లుగా ఉన్న మార్కెట్ కాప్ ఇప్పుడు భారీగా తగ్గింది. ఈ ఉదయం 9 గంటల సమయంలో ట్రేడింగ్ మరికొన్ని నిమిషాల్లో ప్రారంభమవుతుందనగా, బీఎస్ఈకి పంపిన ఫైలింగ్ లో సిక్కా రాజీనామా విషయాన్ని, దాన్ని ఆమోదిస్తున్నామన్న సమాచారాన్ని కంపెనీ చేరవేసింది. ఆ వెంటనే ఇన్ఫోసిస్ ఈక్విటీ విలువ 5 శాతం నష్టంతో ట్రేడ్ అయి, మరింతగా దిగజారింది.

సిక్కా రాజీనామాకు పరోక్ష కారణం నారాయణమూర్తి: ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ నుంచి సీఈఓ విశాల్ సిక్కా రాజీనామా చేయడానికి దాని వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి పరోక్ష కారణమని కార్పోరేట్ కంపెనీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సిక్కాను బయటకు పంపడానికి నారాయణ వేసిన ఎత్తుగడలను వారు, ఇటీవల 50 రోజుల్లో యూజర్లు ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపిస్తున్న బ్లూవేల్ ఛాలెంజ్ ఆటతో పోలుస్తున్నారు. సీఎఫ్ఓ రాజీవ్ బన్సాల్ వేతన విషయంలో, పనాయా కంపెనీ విలీనానికి సంబంధించిన విషయాల్లో ఇన్ఫోసిస్ మాజీ వ్యవస్థాపక బృందం, ప్రస్తుత యాజమాన్య బృందానికి మధ్య వచ్చిన మనస్పర్థలే సిక్కా రాజీనామాకు దారితీశాయని వారు పేర్కొన్నారు. వీటితో పాటు యాజమాన్య బోర్డులో నిరంతర మార్పులు, స్టేక్ హోల్డర్ల మధ్య అభిప్రాయ భేదాల వల్ల కూడా సిక్కా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడని ఇన్గవర్న్ రీసెర్చ్ సర్వీసెస్ ఎండీ శ్రీరాం సుబ్రమణియన్ అన్నారు. సిక్కా రాజీనామాతో ఇన్ఫోసిస్ షేర్ల విలువ ఒక్కసారిగా పడిపోయిన సంగతి తెలిసిందే.

ప్రమాణాలను కాలరాసిన సిక్కా

ఆరోపించిన వ్యవస్థాపకుడు నారాయణమూర్తి



న్యూఢిల్లీ: ఇన్ఫోసిస్ సీఈఓ విశాల్ సిక్కా రాజీనామా చేయడానికి తానే కారణమంటూ వస్తున్న ఆరోపణలపై వ్యవస్థాపకుడు, మాజీ సీఈఓ నారాయణ మూర్తి స్పందించారు. సరైన సమయం వచ్చినవుడు తనపై వస్తున్న ఆరోపణలకు సరైన సమాధానం చెబుతానని ఆయన గట్టిగా బదులిచ్చాడు. రాజీనామాకు తానే కారణమంటూ సిక్కా చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని ఆయన అన్నారు. అలాంటి ఆరోపణలకు సమాధానం చెప్పడం వల్ల తన గౌరవం దెబ్బతింటుందని నారాయణ చెప్పారు. విశాల్ సిక్కా మొదట్నుంచీ కంపెనీ ప్రమాణాలను కాలరాస్తూ వచ్చాడని ఆయన పేర్కొన్నారు. అలాగే తనకు డబ్బు పైన గానీ, పదవి పైన గానీ ఎలాంటి వ్యామోహం లేదని నారాయణ మూర్తి స్పష్టం చేశారు. ఈ విషయాలన్నిటినీ నారాయణ మూర్తి లిఖిత పూర్వకంగా తెలియజేశారు.

22 నుంచి అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ ఐపీఓ



హైదరాబాద్: షెల్ఫ్ స్టేబుల్ నాణ్యత కలిగిన ఆక్వాకల్చర్ ఉత్పత్తులను గత రెండు దశాబ్దాలుగా ఉత్పత్తి చేసి ఎగుమతి చేస్తున్న సంస్థగా అనుభవం కలిగిన లాభదాయక ఇంటిగ్రేటెడ్ ప్రొడ్యూసర్ అండ్ ఎక్స్పోర్టర్ అపెక్స్ ఫ్రాజెన్ ఫుడ్స్ తమ తొలి పబ్లిక్ ఆఫరింగ్(ఐపీఓ)ను విస్తరణ కార్యక్రమాల కోసం నిధులను సమకూర్చుకునేందుకు ప్రకటించింది. రూ.10 ముఖ విలువ కలిగిన 87,00,000 ఈక్విటీ షేర్లతో ఈ ఐపీఓను బుక్ బిల్డింగ్ మార్గం ద్వారా ఒక్కో ఈక్విటీ షేరుకు 171-175 రూపాయల ప్రైస్ బ్యాండ్తో 148.77 కోట్ల రూపాయల నుంచి 152.25 కోట్ల రూపాయలు సమీకరించే లక్ష్యంతో విడుదల చేయనున్నారు. ఈ ఐపీఓ పబ్లిక్ సబ్స్క్రిప్షన్ కోసం 22 ఆగస్టు 2017వ తేదీన ప్రారంభమైన ఆగస్టు 24వ తేదీన ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు సబ్స్క్రిప్షన్ కోసం ఇది ఆగస్టు 21, 2017వ తేదీన తెరువనున్నారు. ఈ షేర్లను ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో లిస్ట్ చేయనున్నారు. కాగా అపెక్స్ ఫ్రాజెన్ ఫుడ్స్ లిమిటెడ్ 2013 మరియు 2017 నడుమ ఐదు ఆర్థిక సంవత్సరాలలో రెవిన్యూ 29.10% సీఏజీఆర్ వృద్ధిని నమోదు చేసి 7,096.80 మిలియన్ రూపాయలుగా 2017 ఆర్థిక సంవత్సరంలో నిలిచింది. 2013 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తం రెవిన్యూ 2554.8 మిలియన్ రూపాయలు ఉండగా అది 2017 ఆర్థిక సంవత్సరం నాటికి 7096.8 మిలియన్ రూపాయలకు చేరింది. అపెక్స్ ఫ్రాజెన్ ఫుడ్స్ లిమిటెడ్ ఈ తాజా ఇష్యూ ద్వారా సమీకరించే మొత్తాలను నూతన ష్రింప్ ప్రాసెసింగ్ యూనిట్ను ఏర్పాటుచేయడానికి ఉపయోగించాలని ప్రతిపాదించింది. ఈ ష్రింప్ ప్రాసెసింగ్ యూనిట్ను ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లాలో 20వేల ఎంటీపీఏ సామర్థ్యంతో సాధారణ కార్పోరేట్ సంస్థ ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్లోని బాపట్ల వద్ద 6000 ఎంటీపీఏ ప్రాసెస్ సామర్థ్యం కలిగిన ప్రీ-ప్రాసెసింగ్ అండ్ ప్రాసెసింగ్ వసతులను కూడా కలిగి ఉంది. ఈ ప్రాసెసింగ్ సదుపాయాలు కాకినాడ, బాపట్లలో ఉన్న కోల్డ్ స్టోరేజీ సదుపాయాలతో అనుసంధానించారు.

హైదరాబాద్లో పిటిఇ కేంద్రం: పియర్సన్

హైదరాబాద్: ప్రపంచంలోనే అగ్రగామి లెర్నింగ్ కంపెనీగా పేరొందిన పియర్సన్ తన నూతన పియర్సన్ టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్ అకాడమిక్(పిటిఇ) కేంద్రాలను శుక్రవారం నాడు అమృత్సర్, లుధియానా, పూణె, హైదరాబాద్లలో ప్రారంభించింది. ఈ కేంద్రాల సహాయంతో అభ్యర్థులు అత్యంత సులభంగా ఆంగ్ల భాషను అభ్యసించవచ్చు. 19 నగరాల్లో మొత్తం 28 కేంద్రాలను ఏర్పాటు చేసిన పియర్సన్ ఈ ఇంగ్లీసు టెస్ట్ ద్వారా భారతీయవిద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు దోహదపడుతుందని సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా పియర్సన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ వికాస్ సింగ్ మాట్లాడుతూ 2009 నుంచి విశేష సేవలు అందిస్తున్న పియర్సన్ క్రమంగా వివిధ యూనివర్శిటీలు, ప్రభుత్వాలు, ప్రొఫిషినల్ గ్రూపుల నుంచి ఆదరణ పొందిందన్నారు.

ఎన్పిసిఎల్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ఆన్ వీల్స్

న్యూఢిల్లీ: న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పాన్ ఇండియా భాగస్వామ్యంతో అణు విద్యుత్ ఉపయోగాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ ఆన్ వీల్స్ అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్లోని 156 గ్రామాల్లో నిర్వహించనున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కాలేజీలు. పంచాయతీ కార్యాలయాలలాంటి ప్రదేశాలలో ఈ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అణువిద్యుత్ ఉపయోగాలకు సంబంధించిన కామిక్ పుస్తకాలను పంపిణీ చేయనున్నారు.

ఫిన్లెర్న్ ఆకాడమీ నుంచి స్మార్ట్ ట్రేడర్

హైదరాబాద్: ఇఎం అకాడమీ ఫిన్ లర్న్ ఆకాడెమీ పేరిట నూతన విద్యా ప్రణాళికను ప్రకటించింది. ఈ అకాడమీ భారత దేశంలో ట్రేడింగ్ విద్యా విధానంలో వినూత్న మలువు తిప్పే స్మార్ట్ ట్రేడర్ పేరిట ట్రేడింగ్ స్ట్రాటజీస్ లో అడ్వాన్స్డ్ ప్రోగ్రాంను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా ట్రేడింగ్ రంగంలో ప్రవేశించాలనుకుంటున్న ఔత్సాహికులను, ఇప్పటికే స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ రంగంలో ఉన్న ట్రేడర్స్, ఇన్వెస్టర్స్ను లక్ష్యంగా చేసుకొని ఫిన్ లర్న్ ఆకాడెమీ ఈ విద్యా విధానాన్ని రూపొందించింది. స్మార్ట్ ట్రేడర్స్ పేరిట ప్రవేశ పెట్టిన ఈ విధానం యొక్క లక్ష్యం చార్టింగ్ సాఫ్ట్వేర్తో కూడిన ట్రేడర్స్కు లైవ్ మార్కెట్ వాతావరణాన్ని కల్పించడం. ఇందులో 100% ట్యూషన్ రిబేట్ కల్పించడం, ఆడియో బుక్స్, వీడియో లెసన్స్, ట్రేడర్స్ పత్రికలు వంటి సాధనాల ద్వారా వారికి కావలసిన సమాచారాన్ని అందించడం ఈ విధానం లక్ష్యం.

ఫోనిక్స్ గ్రూప్తో కాల్హెల్త్ భాగస్వామ్యం



హైదరాబాద్: అరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో పేరొందిన కాల్హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తాజాగా హెల్త్ కేర్ లాంజ్ను గచ్చిబౌలిలోని ఫోనిక్స్ అవాన్స్ సెజ్ వద్ద ప్రారంభించింది. ఇది అన్ని ఆరోగ్య సంరక్షణ సేవలకూ వన్ డోర్ యాక్సెస్గా ఉంటుందని సంస్థ తెలిపింది. ఇది 20 వేల మంది వర్కింగ్ ప్రొఫిషినల్స్కు వ్యక్తిగత ఆరోగ్య సేవలను అందించనుంది. ఈ కాల్ హెల్త్ లాంజ్ ఆవిష్కరణ కార్యక్రమాలో ఫోనిక్స్ గ్రూప్ ప్రతినిధి సురేష్ చుక్కపల్లి, నటులు అక్కినేని నాగార్జున, అమల అక్కినేని, కాల్ హెల్త్ సీఈఓ హరి థలపల్లి తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ ట్వీట్తో అమెజాన్కు 36 వేల కోట్ల నష్టం

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ట్వీట్ ఆన్ లైన్ వ్యాపార దిగ్గజం అమెజాన్కు 36,000 కోట్ల రూపాయల నష్టాన్ని తెచ్చిపెట్టింది. భారీ షాక్ ఇచ్చారు. దాని వివరాల్లోకి వెళ్తే...నిన్న ట్రంప్ తన ట్విట్టర్ ఖాతాలో పన్ను చెల్లిస్తున్న చిరువ్యాపారులకు అమెజాన్ బాగా నష్టం కలిగిస్తోంది. నగరాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అమెరికా అంతటా ప్రజలు బాధపడుతున్నారు. చాలా ఉద్యోగాలు కోల్పోతున్నాం అంటూ ట్వీట్ చేశారు. అంతే, ఈ ట్వీట్ అమెజాన్ కొంపముంచింది. స్టాక్ మార్కెట్ లో ఆ సంస్థ షేర్లు భారీగా పతనమయ్యాయి. కేవలం రెండు గంటల వ్యవధిలో 1.2 శాతం నష్టాన్ని చవి చూశాయి.

మూడ్ మసాలాను ఆవిష్కరించిన ఐటిసి ఫుడ్స్



హైదరాబాద్: ప్రముఖ ఆహార ఉత్పత్తుల సంస్థ ఐటిసి ఫుడ్ తాజాగా ఇప్పి మూడ్ మసాలాను ఆవిష్కరించింది. ఈ నూతన ప్యాక్లో రెండు మసాలా సాచెట్స్ ఉంటాయి. ఈ మూడ్ మిక్స్ అదనపు రుచిని అంచడంతోపాటు వంటకానికి అదనపు హంగులను అందిస్తుందని సంస్థ పేర్కొంది. రోజులో ఏ సమయంలోనైనా తినేందుకు అనువుగా ఈ నూతన మూడ్ మసాలాను ఆవిష్కరించినట్లు సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా ఐటిసి ఫుడ్ డివిజన్స్ డివిజినల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ హేమంత్ మాలిక్ మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులను రూపొందిస్తుందని తెలిపారు.

కాల్ డ్రాప్స్పై కఠినంగా వ్యవహరించనున్న ట్రాయ్

న్యూఢిల్లీ: వినియోగదారులకు తీవ్ర అసౌకర్యం కలిగించే కాల్ డ్రాప్స్ పై టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) స్పందించింది. ఈ నేపథ్యంలో కాల్ డ్రాప్స్ ను నిరోధించేందుకు కఠిన మార్గదర్శకాలను ట్రాయ్ జారీ చేసింది. ఈ విషయమై ప్రమాణాలను పాటించడంలో సర్వీస్ ప్రొవైడర్లు విఫలమైతే కనుక తొలుత రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తామని, ఇదే పద్ధతిని కనుక కొనసాగిస్తే ఆ జరిమానా రూ.10 లక్షల వరకు ఉంటుందని ట్రాయ్ కార్యదర్శి ఎస్ కె గుప్తా హెచ్చరించారు. ఆయా నెట్ వర్క్ ల సామర్థ్యాన్ని అనుసరించి జరిమానాలను నిర్దేశిస్తామని చెప్పారు.కాగా, కాల్ డ్రాప్ పై ప్రస్తుతం యాభైవేలు జరిమానాగా విధిస్తున్నారు.

విజయ్ పథ్ సింఘానియాకు గుండెపోటు



ముంబై: తన కుమారుడికి సర్వస్వమూ ఇచ్చి, అనాథగా మిగిలిపోయి, తన జీవనం కోసం న్యాయ పోరాటం చేస్తున్న 'రేమాండ్' వ్యవస్థాపకుడు విజయ్ పథ్ సింఘానియాకు గుండెపోటు వచ్చింది. దక్షిణ ముంబైలోని ఓ క్లబ్ లో ఆయన ఉన్న వేళ, తనకు తీవ్రమైన గుండె నొప్పిగా ఉందని చెప్పడంతో, ఆయన్ను హుటాహుటిన ముంబై బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, మరిన్ని వైద్య పరీక్షలు జరుపుతున్నామని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. 48 గంటల పాటు ఆయన్ను అబ్జర్వేషన్ లో ఉంచాలని నిర్ణయించామని, రక్తపోటు చాలా ఎక్కువగా ఉందని సింఘానియాకు వైద్యం అందిస్తున్న డాక్టర్ హేమంత్ థాకర్ వెల్లడించారు. ఈ సంవత్సరం ప్రారంభంలో ఆయన గుండెనొప్పితో ఆసుపత్రికి వచ్చిన సమయంలో రక్తనాళాల్లో అడ్డంకులు ఉన్నట్టు కనుగొన్నామని, ఆపై మార్చిలో లండన్ లో ఆయనకు కరోనరీ బైపాస్ సర్జరీ జరిగిందని తెలిపారు. వైద్య పరీక్షల తరువాత ఆయన ఆరోగ్యంపై స్పష్టమైన ప్రకటన చేస్తామని అన్నారు.

అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన కాగ్నిజెంట్

ఆపై ఐసీఐసీఐ, డెల్లాయిట్

న్యూఢిల్లీ: ఇండియాలోని 26 టాప్ బిజినెస్ స్కూళ్లలో, ఈ సంవత్సరం అత్యధికంగా ఉద్యోగాలను ఇచ్చిన సంస్థగా కాగ్నిజెంట్ నిలిచింది. ఆపై స్థానాల్లో ఐసీఐసీఐ, డెల్లాయిట్ లు నిలిచాయి. ఎకనామిక్ టైమ్స్ ఓ సర్వేను నిర్వహిస్తూ, ఇండియాలో టాప్ రికటర్స్ సర్వేను నిర్వహించింది. ఇక టాప్ 10లోని కంపెనీలు ఈ సంవత్సరం ఇప్పటివరకూ 1,175 మంది ఎంబీఏ స్టూడెంట్లకు ఆఫర్లు ఇచ్చాయి. అయితే, గత సంవత్సరంతో పోలిస్తే మాత్రం ఈ సంఖ్య తగ్గింది. 2016లో మొత్తం 1,543 మంది చదువుకుంటున్న సమయంలోనే టాప్ 10 కంపెనీల్లో ఉద్యోగాలు పొందారు. ఇక ఈ సంవత్సరం టాప్ రికటర్లుగా ఉన్న కంపెనీల్లో కాగ్నిజెంట్ తొలి స్థానంలో నిలువగా, ఆపై ఐసీఐసీఐ బ్యాంక్, డెల్లాయిట్, క్యాప్ జెమిని, విప్రో, అమెజాన్, ఈవై, హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఆక్సెంచర్, కేపీఎంజీలు టాప్ - 10లో ఉన్నాయి.

విమాన సర్వీసుల రద్దు అవాస్తవం: ఇండిగో



న్యూఢిల్లీ: ఇండిగో విమానాల ఇంజన్లలో తలెత్తిన సమస్యల కారణంగా పలు విమానాలు రద్దయినట్టు వస్తున్న వార్తలపై సదరు సంస్థ స్పందించింది. ఇండిగో విమానాలను రద్దు చేశామనే వార్తలలో వాస్తవం లేదని తెలిపింది. మీడియాకు చెందిన ఓ వర్గం వారు తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా, ఎయిర్ బస్ ఎ320 నియో ఎయిర్ క్రాఫ్ట్ లోని కొత్త ఇంజన్ లో సమస్యలు తలెత్తాయి. యునైటెడ్ టెక్నాలజీస్ కు చెందిన ప్రాట్ అండ్ విట్నీలు తయారు చేసిన ఇంజన్లలో సమస్యలు తలెత్తడంతో 13 విమానాలను రిపేరు నిమిత్తం తరలించారు. దీంతో, మొత్తం 84 విమానసర్వీసులు రద్దయ్యాయి. దీంతో, ఎయిర్బస్ నుంచి ఇండిగో, దాని ప్రత్యర్థి గోఎయిర్లు నడిపే విమానాల రాక ఆలస్యమవుతోంది.

అయితే, తమ ప్రయాణికులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకని వేరే విమానాల ద్వారా వారిని గమ్యస్థానాలకు చేర్చినట్టు సదరు విమానయాన సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, ఈ నెల మొదట్లో కూడా ఆయా విమానాల్లో ఇదే సమస్య తలెత్తడంతో, ప్రాట్ అండ్ విట్నీలు ఆయా విమానయాన సంస్థలకు నష్టపరిహారం చెల్లించుకున్నారు.

చైనా నుంచి దిగుమతులపై నిబంధనలు

మరో అడుగు ముందుకేస్తున్న కేంద్ర సర్కారు



న్యూఢిల్లీ: భారత వినియోగదారుడి ఫోన్ నెంబర్లు, మెసేజ్లతో పాటు ఇతర సమాచారాన్ని చైనా మొబైల్ కంపెనీలు తస్కరిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఇటీవలే ఆ దేశ మొబైల్ కంపెనీలకు భారత సర్కారు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర సర్కారు మరో ముందడుగు వేసింది. భారత్లో విద్యుత్ రంగంలో చైనా ఉత్పత్తులను వాడటం వల్ల భద్రతా పరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉండడంతో వాటిపై దృష్టి సారించాలని భారత వ్యాపారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

మరోవైపు భారత్లో చైనా వస్తువులను నిషేధించాలంటూ డిమాండ్ కూడా వస్తోంది. ఈ నేపథ్యంలో భారత్లో చైనా సున్నితమైన వ్యాపార రంగం పురోగతిపై దృష్టి సారించింది. దీంతో కేంద్ర సర్కారు ఈ విషయాలపై కూడా స్పందించింది. విద్యుత్, టెలికం రంగంలో చైనా పెట్టుబడులు తగ్గించేందుకు నిబంధనలను కఠినతరం చేస్తోంది. ఆ దేశం నుంచి దిగుమతి అవుతోన్న విద్యుత్ పరికరాలను అదుపుచేసేందుకు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ) కొత్త నిబంధనలను పొందుపరిచింది. ఇందుకు సంబంధించిన నివేదికను ఇప్పటికే కేంద్ర సర్కారుకు పంపింది. దీన్ని కేంద్ర సర్కారు పరిశీలిస్తోంది. ఎలక్ట్రానిక్ ముడిపదార్థాల సరఫరా విషయంలో నిబంధనలను కఠినతరం చేస్తే చైనా వస్తువుల దిగుమతిని తగ్గించవచ్చని యోచిస్తోంది.

ఈ విషయంపై సీఈఏ ఛైర్మన్ ఆర్కే వర్మ మాట్లాడుతూ... భారత విద్యుత్ రంగంలో ఇతర దేశాల పరికరాలను ఉపయోగిస్తే ఈ వ్యవస్థపై సైబర్ దాడి జరిగే అవకాశం ఉందని సందేహం వ్యక్తం చేశారు. కాగా, డోక్లాంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల ఆ దేశ మీడియా ఓ కథనంలో విద్యుత్ పెట్టుబడుల సహకారంపై నిషేధం విధిస్తే భారత్ నష్టపోతుందని రాసుకొచ్చిన విషయం తెలిసిందే.

నా ప్రేమ నిజమైనది... మళ్లీ బిగ్ బాస్ షోలోకి రాను

తమిళ బిగ్ బాస్ అభిమానులకు ఓవియా సందేశం

చెన్నై : తమిళ బిగ్ బాస్ రియాలిటీ గేమ్ షోలోకి మళ్లీ వచ్చేది లేదని నటి ఓవియా స్పష్టం చేసింది. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన అనంతరం అభిమానులను ఉద్దేశించి మాట్లాడిన వీడియో పోస్టు చేసింది. అందులో బిగ్ బాస్ షోలో తనను ఇబ్బంది పెట్టినవారిని ద్వేషించవద్దని సూచించింది. బిగ్ బాస్ షోలో తనకు ఎదురైన అనుభవాలు, తాను బయటకు వెళ్లిపోవడానికి దారి తీసిన పరిస్థితులు, ఆరవ్‌తో తన ప్రేమాయణం, తాజాగా మారిన తన హెయిర్ స్టైల్ గురించి వివరించింది. ప్రేమ పట్ల తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పింది. అలాగే తనది స్వచ్ఛమైన ప్రేమ అని స్పష్టం చేసింది. బిగ్ బాస్‌లో నుంచి తాను బయటకు వచ్చేసేందుకు కారణమైన జూలీ, శక్తిలను కార్నర్ చేయవద్దని అభిమానులకు విజ్ఞప్తి చేసింది. ఎందుకంటే అలా వివక్ష చూపించడాన్ని తాను అనుభవించానని చెప్పింది. అందుకే వారి పట్ల వివక్ష చూపవద్దని కోరింది. తప్పులు చేయడం సహజమని, తాను కూడా తప్పులు చేస్తుంటానని చెప్పింది. ఎవరూ పర్‌ఫెక్ట్ కాదని అన్నది. అందుకే వారిని లక్ష్యంగా చేసుకోవద్దని సూచించింది. తన అభిమానులు అలా చేయడం అస్సలు ఇష్టం ఉండదని, వారలా చేయకూడదని తెలిపింది. కేరళలోని కొచ్చిలో ఆనందంగా గడుపుతున్నానని చెప్పిన ఓవియా తన హెయిర్‌ను కేన్సర్ బాధితులకు ఇచ్చేశానని, అందుకే హెయిర్ స్టైల్ మార్చేశానని తెలిపింది. కాగా, బిగ్ బాస్ షోలో ఓవియాకు మంచి ఆదరణ లభించడం విశేషం.

పట్టాలపైకి దొర్లిపోయిన తన బిడ్డను అద్భుతంగా కాపాడుకున్న కన్న తల్లి

సిడ్నీ : ఇదో షాకింగ్ ఇన్సిడెంట్. మరి కొన్ని క్షణాల్లో రైలు వస్తుందనగా, ప్లాట్‌ఫామ్‌పై వేచి చూస్తున్న వేళ, ఓ మహిళ కుమారుడు దొర్లు కుంటూ వెళ్లి పట్టాలపై పడిపోగా, ఏ మాత్రం ఆలోచించకుండా తన బిడ్డను రక్షించుకుందో కన్నతల్లి. ఆస్ట్రేలియాలోని సిడ్నీ పరిధిలో ఉన్న వెస్ట్ రైడ్ స్టేషన్‌లో జరిగిన ఈ ఘటన సీసీటీవీ రికార్డుల్లో నమోదైంది. తన ముగ్గురు పిల్లలతో కలసి రైలు ఎక్కేందుకు స్టేషన్‌కు వచ్చిన ఆమె, ఓ బిడ్డను చక్రాల తోపుడు బండిలో ఉంచింది.

కొండపల్లి కోటకు కొత్త అందాలు

- మరింతగా కనువిందు చేయనున్న కొండపల్లి కోట
- వాస్తవికతకు దగ్గరగా ఖిల్లాకు కొత్త కళాకాంతులు
- రూ.4 కోట్ల వ్యయంతో పర్యాటక హంగుల ప్రణాళిక

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : కొండపల్లి కోట ఇక పర్యాటకులకు మరింతగా కనువిందు చేయనుంది. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ కోటకు వచ్చే పర్యాటకులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకునేందుకు పర్యాటక శాఖ సిద్ధమవుతోంది. ఈ పర్యాటక మజిలీ ఇప్పటి వరకు సాధారణ దర్శనీయ కేంద్రంగా ఉండగా, భవిష్యత్తులో పర్యాటకులు ఇక్కడే ఒకటి, రెండు రోజులు బస చేయగలిగేలా వినూత్న కార్యక్రమాల సమాహారాన్ని ఇక్కడ ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుగుతోంది. వెలగపూడి సచివాలయంలో కొండపల్లి కోట అభివృద్ధి ప్రణాళికపై గురువారం పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ప్రత్యేక సమావేశం ఏర్పటు చేశారు. పురాతన, పురావస్తు ప్రాధాన్యత కలిగిన ఈ తరహా కట్టడాలను అభివృద్ధి చేయటంలో అనుభవం కలిగిన కన్సల్టెంట్ల సేవలను ఇందుకోసం వినియోగించుకోవాలని నిర్ణయించారు. సమావేశంలో ఎపిటిడిసి ఎండి హిమాన్షు శుక్లాతో పాటు ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఇన్యూసివ్ మ్యూజియం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అచార్య అమరేశ్వర్ గల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక కార్యదర్శి మీనా మాట్లాడుతూ ఆధునీకత పేరిట కోట వాస్తవికతను దూరం చేయకుండా పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళిక ఉండాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో సైతం విస్తృత ఆదరణ పొందిన కొండపల్లి బొమ్మలకు సంబంధించి మరింత విలువైన సమాచారం పర్యాటకులకు అందేలా చర్యలు తీసుకోవాలసి ఉందన్నారు. ఖిల్లాను సందర్శించే వారు కొండపల్లి బొమ్మల విభాగంలో కనీసం ఒక పూట ఉండగలిగేలా అక్కడి పరిస్థితులతో మార్పు ఉండాలని తదనుగుణంగా ప్రణాళిక రూపుదిద్దుకోవాలని సూచించారు. సాంస్కృతిక వారసత్వ పర్యాటక





భరితమైన ఈ ప్రాంతాన్ని సౌకర్యభరితంగా తీర్చిదిద్దగలిగితే జాతీయ, అంతర్జాతీయ స్థాయి పర్యాటకుల రాకను ఆశించవచ్చున్నారు. ప్రస్తుత కార్యచరణను అనుసరించి కోట ప్రాంతంలో ఎకో మ్యూజియం ఆసియాలోనే తొలిసారిగా ఓపెన్ ఎయిర్ మ్యూజియంలను ఇక్కడ ఏర్పాటు చేయాలని ప్రాధమికంగా ఒక అంగీకారానికి వచ్చారు. అయితే పూర్తి స్థాయి మాస్టర్ ప్లాన్‌ను త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆమోదం తదుపరి కార్యాచరణను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ తొలిదశలో రూ.4కోట్ల అంచనా వ్యయంతో పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. ఈనెల 19వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు అధ్యక్షతన పర్యాటక సాంస్కృతిక వారసత్వ బోర్డు సమావేశం జరగనుండగా ఈఅంశాన్ని ఆయన దృష్టికి తీసుకు వెళ్లి, ఆమోదం మేరకు పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ నిధులతో మాస్టర్ ప్లాన్ రూపకల్పనతో పాటు, ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో సర్వహంగులు సమకూరుతాయన్నారు. కోటను ప్రతిబింబింపచేసే విద్యుత్ వెలుగులు, మ్యూజియంతో పాటు చారిత్రక కోటల పూర్తి సమాచారంతో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేస్తామని మీనా వివరించారు. పర్యాటకులకు అవసరమైన పార్కింగ్, ఇతర మౌలిక సదుపాయాలు, అల్పాహారశాల వంటివి ఏర్పాటు కానున్నాయి. అయితే మీనా మాట్లాడుతూ మరింత లోతుగా అధ్యయనం చేయాలని, ఉదయం వచ్చి సాయంత్రం వెళ్లి పోయేలా కాకుండా వారు రెండు రోజుల పాటు అక్కడ ఉండగలిగేలా కార్యక్రమాలు, వసతుల ఏర్పటును కూడా దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయి డిపిసి సిద్ధం చేయాలన్నారు. కోటకు సంబంధించినపూర్తి సమాచారం కోసం అవసరమైతే విశ్వవిద్యాలయ చరిత్ర అచార్యులను కూడా సంప్రదించాలని సూచించారు.

'సంజయ్ బయోపిక్‌లో నటించేందుకే నేను పుట్టా'నంటున్న బాలీవుడ్ నటుడు

ముంబయి : సంజయ్ దత్ బయోపిక్‌లో నటించేందుకే తాను పుట్టానేమోనని బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్ అంటున్నాడు. 2015 నుంచి సరైన హిట్ కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న రణ్‌బీర్‌కు 'యే దిల్ హై ముష్కిల్' పేరు తెచ్చినా బాక్సాఫీసు వద్ద ఆశించిన విజయం సాధించలేదు. ఇక నిర్మాతగా వ్యవహరిస్తూ నటించిన 'జగ్గా జాసూస్' సినిమా అయితే బాక్సాఫీసు వద్ద బోల్తా పడి తీవ్రమైన నష్టాలు తెచ్చింది. ఈ నేపథ్యంలో సంజయ్ దత్ బయోపిక్‌లో నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలను అప్పుడే ప్రారంభించాడు. ఎక్కడికి వెళ్లినా సంజయ్ దత్ బయోపిక్ గురించే మాట్లాడుతున్నాడు. ఈ సినిమా షూటింగ్‌కు రోజూ సంజయ్ దత్ వస్తున్నాడని చెప్పాడు. ఎలా నటించాలో చెబుతున్నాడని రణ్‌బీర్ కపూర్ చెప్పాడు. ఒకరిలా నటించాలంటే శరీర దారుఢ్యాన్ని వారిలా మలచుకుంటే చాలని, కానీ వారిలా మనస్తత్వం మాత్రం రాదని, అయితే, తాను మాత్రం మనస్తత్వాన్ని అలవాటు చేసుకునేందుకు చాలా కష్టపడ్డానని చెప్పాడు. ఈ బయోపిక్ ద్వారా సంజయ్ దత్ అంటే ఏమిటో తెలుస్తుందని రణ్‌బీర్ కపూర్ అన్నాడు.

తెలుగు రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు

- తాలిపేరుకు భారీగా వరద
- మరో రెండు రోజులు భారీ వర్షాలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలుగు రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారంనాడు తెలంగాణ, ఏపీలోని పలు జిల్లాలలో ఓ మోస్తారు నుంచి భారీ వర్షపాతం నమోదయ్యింది. వర్షాలు కురుస్తుండడంతో రెండు రాష్ట్రాలలోని పలు జలాశాలకు భారీ ఎత్తున వరదనీరు పోటెత్తింది. ఎగువ రాష్ట్రాలైన గుజరాత్, మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్నందున పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండగా, కొన్ని రైళ్లను రద్దు చేశారు. మరికొన్నింటిని దారిమళ్లించారు. భద్రాచలం జిల్లాలోని తాలిపేరు రిజర్వాయర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో వెంటనే 6 గేట్ల ను ఎత్తేశారు అధికారులు. మొత్తం 8170 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో రిజర్వాయర్ కు భారీగా నీరు వచ్చి చేరినట్లు అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా పలు ప్రాంతాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు, మరి కొన్ని చోట్ల మోస్తారు వర్షాలు కురుస్తన్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాః ఏటూరు నాగారం – 5.7 సెం.మీ, కన్నాయి గూడెం – 5.3 సెం.మీ, మంగపేట – 3.9 సెం.మీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాః బూర్గంపహాడ్ – 4.3 సెం.మీ, దమ్మపేట – 3.9 సెం.మీ, భద్రాచలం – 3.5 సెం.మీ, ఖమ్మం జిల్లాః సత్తుపల్లి, పెనుబల్లి – 3.3 సెం.మీ, చింతకాని – 3.2 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు అహంకారి

మూడేళ్ల దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా ఓటు వేస్తున్నామని నంద్యాల ప్రజలు గుర్తుపెట్టుకోవాలని వైఎస్ జగన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని మసీదు సెంటర్‌లో ఆయన రోడ్ షో నిర్వహించారు. పేదలు, రైతులు, మహిళా సంఘాలు, విద్యార్థులు ఇలా అందరినీ చంద్రబాబు మోసం చేశారని దుయ్యబట్టారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రేషన్ షాపునకు వెళ్తే తొమ్మిది రకాల సరుకులు ఇచ్చేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే. "చంద్రబాబు సీఎం అయ్యాక రేషన్‌లో బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదు, జాబు రావాంటే బాబు రావాలన్నారు. జాబు ఇవ్వకపోతే నెలకు రూ.2 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. 38 నెలలు అయింది. అంటే ప్రతి ఇంటికీ చంద్రబాబు రూ.76 వేలు బాకీ పడ్డారు., రూ14 వేల కోట్ల డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఒక్క రూపాయైనా మాఫీ చేశారా, ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలం ఇస్తామన్నారు. ఇల్లు కట్టిస్తామన్నారు. ఇప్పటివరకూ ఒక్క ఇల్లు అయిన కట్టించారా? ప్రతి పేదవాడు పెద్ద చదువు చదువుకోవాలని ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పెట్టారు. కానీ, ఇప్పుడు ఆస్తులు అమ్మి పిల్లలను చదివించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. పేదవాడి ఆరోగ్యం కోసం నాన్నగారు ఆరోగ్య పథకాన్ని తీసుకొచ్చారు. పేదవాడు అప్పుల పాలు కాకుండా ఉండేందుకు దీన్ని పెట్టారు., 108కి ఫోన్ చేస్తే కుయ్.. కుయ్.. కుయ్.. అంటూ 20 నిమిషాల్లో అంబులెన్స్ వచ్చేది. వైద్యం చేయించేవారు. పేదవాడిని చిరునవ్వుతో ఇంటికి పంపేవారు., దేశంలోని ఏ సీఎం చేయని విధంగా వైఎస్ఆర్ పరిపాలించారు. ఒక్కసారి ఇప్పుడు చంద్రబాబు పాలనను చూడండి. అంబులెన్స్‌కు ఫోన్ చేస్తే రావడానికి డీజిల్ లేదంటున్నారు. చంద్రబాబు పాలనలో ఆరోగ్య పరిస్థితి దారుణంగా ఉంది. పేదల ఆరోగ్యాలతో చంద్రబాబు ఆడుకుంటున్నారు. మూగ, చెవుడులకు ఆపరేషన్ చేయించాలంటే రూ.6 లక్షలు ఖర్చువుతుంది. వైఎస్ఆర్ ఆ పిల్లలకు ఉచితంగా ఆపరేషన్ చేయించేవారు. కానీ చంద్రబాబు మాత్రం పుట్టిన ఏడాది తర్వాత ఆపరేషన్ చేయిస్తారట. ఏడాదిలోగా పిల్లాడు మూగవాడో లేదా చెవుడు ఉందో కనుక్కోవాలట. కిడ్నీ పేషెంట్లు డయాలసిస్ చేయించుకోవాలంటే నెలకు రూ.25 వేలు ఖర్చు అవుతుంది. డయాలసిస్ కోసం సంవత్సరం తర్వాత రావాలని చంద్రబాబు అంటున్నారు. డయాలసిస్ చేయించుకోవాల్సిన కిడ్నీ పేషెంట్ ఏడాది పాటు ఉంటాడా మోసం చేయడంలో చంద్రబాబు డిగ్రీ చేశారు. కులాలు, మతాల పేరిట మోసం చేయడంలో, ఏరు దాటి తెప్ప తగలేయడంలో కూడా డిగ్రీ చేశారు. వాడుకోవడం, అవసరం తీరాక తోసేయడం చంద్రబాబుకు అలవాటు. ఎన్నికలు వచ్చాయంటే చాలు ఆయన మన కళ్లకు గంతలు కట్టేస్తారు. పులివెందులను ఏ విధంగా అభివృద్ధి చెయ్యాలనుకున్నానో, నంద్యాలను కూడా అలానే చేస్తా. నంద్యాల అభివృద్ధి గురించి ఎవరూ భయపడకండి. మీరు న్యాయానికి ఓటేయండి.. నంద్యాల అభివృద్ధి బాధ్యత నాకొదిలేయండి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి, రైతులకు 86 వేల కోట్ల రుణం మాఫీ చేస్తానని రైతులను, 14 వేల కోట్ల డ్వాక్రా రుణాలు మాఫీచేస్తానని మహిళలను, జాబు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన చంద్రబాబు. గడిచిన మూడున్నరేళ్లలో సీఎం చంద్రబాబుకానీ, ఆయన మంత్రులుకానీ ఒక్కటంటే ఒక్కసారైనా నంద్యాలకు రాలేదు, ఇప్పుడు ఉప ఎన్నిక వచ్చేసరికి వాళ్లకు ప్రజలు గుర్తొచ్చారు. నంద్యాలలో మీరు వేసే ఓటు చంద్రబాబు దుర్మార్గ పాలకు చెంపపెట్టులాంటిది. న్యాయానికి, ధర్మానికి ఓటు వేయండి. నంద్యాల అభివృద్ధి విషయంలో ఎలాంటి భయాలొద్దు. ఆ బాధ్యత నాది. మూడున్నరేళ్లపాటు ప్రజాధనాన్ని కొల్లగొట్టిన చంద్రబాబు ఆ డబ్బుతో ఎమ్మెల్యేలను కొన్నారని, ఇప్పుడు ప్రజలను కూడా కొనాలనుకుంటున్నారు. నంద్యాలకు దెయ్యాలు వస్తాయి, ఒక్కో ఓటరు చేతిలో రూ.5వేల పెట్టి, ప్రమాణాలు చేయిస్తాయి. మీరంతా జాగ్రత్తగా ఉండాలి. ధర్మానికి ఓటేసి దెయ్యాలని పాత్రదోలాలి." అని జగన్ అన్నారు.

నేతలు అదేస్థాయిలో కౌటర్లిస్తున్నారు. ఇప్పుడు సీన్ చివరికి చేరుకుంది. శనివారం నుంచి ఈ ప్రచారం పతాకస్థాయికి చేరుకోనుంది. చంద్రబాబు శని, ఆదివారాల్లో నంద్యాల నియోజకవర్గంలో ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే వై.ఎస్.జగన్ నంద్యాలలోని గల్లీ గల్లీ చుట్టిముట్టారు. చంద్రబాబుపై వ్యక్తిగతంగా తీవ్ర విమర్శలకు దిగారు. జగన్ వ్యాఖ్యలను టీడీపీ నేతలు తిప్పికొట్టడం అటుంచితే ఇప్పుడు ఏకంగా చంద్రబాబే నంద్యాల బరిలో అడుగుపెడుతున్నారు. జగన్ కూడా ఇక్కడే ఉన్నారు. దీంతో జగన్ వ్యాఖ్యలకు నంద్యాల గడ్డ నుంచి చంద్రబాబు ఎలాంటి కౌంటర్లు వేస్తారో అనేది ఉత్కంఠగా మారింది. ఇప్పుడు సీఎం రియాక్షన్ పైనే అంతా చర్చించికుంటున్నారు. వైసీపీ తరపున ప్రచారం మొత్తాన్ని జగన్ తన భుజాలపై వేసుకున్నారు. టీడీపీ సైతం పక్కా ప్రణాళికతో ప్రచారం చేస్తోంది. ఇంటింటికి ప్రచారం చేస్తూ జనంతో మమేకం కావడం ప్రచారంలో ఉన్న వారికి మౌలిక వసతులు కల్పించడం ఇలా అన్నీ విషయాల్లోనూ ప్లాన్‌గా వెళుతోంది.

ప్రచారంలో సినీ గ్లామర్ : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి సినీ గ్లామర్ సైతం తోడైంది. టీడీపీ తరపున ఇప్పటికే సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ నంద్యాలంతా చుట్టిముట్టి ప్రచారం చేశారు. వైసీపీ తరపున ఇప్పటికే ఓ విడత ప్రచారం చేసిన సినీనటి, నగరి ఎమ్మెల్యే రోజా మళ్లీ రెండో విడతగా రోడ్‌షోలతో హోరెతిస్తున్నారు. ఇలా టీడీపీ, వైసీపీ ఇరువురు సినీగ్లామర్ ప్రదర్శినలో పోటీపడటంలో ఏ మాత్రం తగ్గలేదు.


ప్రలోభాలకు వేళాయే

పారుతున్న కరెన్సీ : ఓ వైపు ప్రచారంతో పార్టీలు నంద్యాలలో హోరెత్తిస్తున్నా మరోవైపు నోట్లు కూడా ఈ ఎన్నికల్లో ప్రధాన అంశంగా మారాయి. నంద్యాలలోని గాంధీచౌక్‌లో ఓటర్లకు డబ్బులు పంచుతున్న 50 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని నంద్యాల వన్‌టౌన్ పీఎస్‌కు తరలించారు. పట్టుబడినవారు కడప, పులివెందుల, నెల్లూరు వాసులుగా పోలీసులు గుర్తించారు. టూటౌన్ పీఎస్ పరిధిలో ఏడుగురిని అదుపులోలకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి రూ. లక్షా 90వేలు స్వాధీనం చేసుకున్నారు. త్రీటౌన్ పీఎస్ పరిధిలో 11 మందిని అరెస్టు చేసి రూ. 6 లక్షలు రికవరీ చేశారు. పోలీసులకు పట్టుబడిన వారిలో 9మంది కడప, ఆరుగురు పులివెందుల, మిగిలిన వారు నెల్లూరు ప్రాంతానికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. వీరు ఏ పార్టీకి చెందినవారన్న దాని ఆరా తీస్తున్నారు. ఇదిలావుంటే వీరిలో వైసీపీ కార్యకర్తలు ఉన్నారని, కడప ఎమ్మెల్యే అంజాద్‌భాష అనుచరులు ఉన్నారని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. నగదు పంపిణీ విషయంలో నేతల మధ్య తలెత్తిన వివాదం కారణంగానే ఈ విషయం బయటకు పొక్కినట్లు తెలుస్తోంది.

10మంది వైసీపీ కార్యకర్తల అరెస్ట్...? : నంద్యాల మూడో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఓటర్లకు డబ్బులు పంచుతున్న 10 మంది వైసీపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వీరి నుంచి రూ.6.08 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వ్యక్తులు వెలుగోడు, బేతంచర్ల ప్రాంతాలకు చెందినవారని పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఈ విషయంపై ఆరా తీశారు. ఖర్చుల కోసం డబ్బులు దగ్గర పెట్టుకుంటే అరెస్ట్ చేయడం సమంజసం కాదని ఆయన పోలీసులతో అన్నారు.

కొనసాగుతున్న బెట్టింగ్‌లు: వచ్చే 2019 సాధారణ ఎన్నికలకు నంద్యాల ఉప ఎన్నికలే రెఫరాండగా భావిస్తున్న తరుణంలో ఈ అధికార టీడీపీ, ప్రధాన ప్రతిపక్షం వైసీపీ ఇరు పార్టీలు ప్రచారంలోనూ అటు వ్యూహాలలోనూ మునిగి తేలుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య హోరాహోరి పోటీ సాగుతుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ విశ్లేషణలు ఇలా సాగుతుంటే బెట్టింగ్ రాయలు సైతం ఈ ఉప ఎన్నికల్లో విజయం ఎవరిది అంటు రెచ్చిపోతున్నారు. బెట్టింగ్‌కు దిగేందుకు బెట్టింగ్‌రాయుళ్లు ఉప ఎన్నిక ఉత్కంఠలో గెలుపు ఎవరి పక్షమో సాధ్యాసాధ్యాలు ఏమిటో తెలుసుకుంటున్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సామాజిక వర్గ ఓటర్ల నాడిని తెలుసుకునేందుకు కూడా ఉత్సాహం చూపుతున్నారు. ఇక్కడి ఓటర్లలో ప్రధానంగా ముస్లిం,మైనార్టీ, కాపుబలిజ, వైశ్య, ఎస్సీ, రెడ్డి సామాజిక వర్గాలు ఎటువైపు మొగ్గు చూపుతున్నారని ఆసక్తితో తెలుసుకొంటున్నారు.

పవన్ వెనుకడుగు?



జనసేన పార్టీ ఎందుకు దూరంగా ఉంటుందన్నది ప్రస్తుతం ఉత్పన్నమవుతున్న ప్రశ్నం. కాకినాడలో కాపు సామాజిక వర్గం పట్టు ఎక్కువ. అదే సందర్భంలో అక్కడ పవన్ అభిమానులు కూడా ఎక్కువే. అయినా ఈ ఎన్నికలకు జనసేన పార్టీ దూరంగా ఉంటుందని ప్రకటించింది. 2019 వరకు వచ్చే ఏ ఉప ఎన్నికలైనా, స్థానిక సంస్థల ఎన్నికలైనా దూరంగా ఉంటామని కూడా ప్రకటిం చింది. రాజకీయ పార్టీగా ఏర్పడిన చిన్నా చితక పార్టీలే ఎన్నికలకు వెళ్తున్న ఈ పరిస్థితుల్లో రాజకీయాలు ప్రక్షాళన చేయాలన్న ఉద్దేశంతో వస్తున్న జనసేన పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండటంతో తన ఆశయాలను ఎంతవరకు నెరవేర్చుతుందన్నది రాజకీయ వర్గాలలో సాగుతున్న చర్చ. అసలు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని ఏర్పాటు చేసింది రాజకీయాలలో మార్పుకోసమేనా లేక ఏదో ఒక కూటమి కోసం పనిచేయడం కోసమా అన్నది కూడా ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వచ్చే సాధారణ ఎన్నికలు 2019 ఎన్నికల కంటే ముందు ఏ ఎన్నిక వచ్చినా ఆ ఎన్నికల తీర్పు ఆయా పార్టీలకు రెఫరాండంగా చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల గోదాలో దిగి జనసేనాని తన సత్తా చాటుకోవాల్సి తరుణం ఇదే. అయితే ఈ ఎన్నికలకు మేం దూరంగా ఉంటామంటే రాజకీయ పార్టీగా ఆ పార్టీ అస్త్రసన్యాసం చేసినట్లేనని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇలా అన్ని ఎన్నిలకు జనసేన పార్టీని దూరంగా ఉంచితే పవన్ కళ్యాణ్ ఎలా తెలుగు ప్రజల్లో రాజకీయ వ్యవస్థ మార్పు విషయంలో ఆత్మవిశ్వాసం పెంచగలరని మేధావి వర్గం భావిస్తోంది. గత 2014 ఎన్నికల మాధిరిగా ఎన్నికలు సమీపించే కొద్దీ హడావుడి చేసి చివరకు టీడీపీ, బీజేపీకి జైకొట్టినట్లుగానే వచ్చే 2019 ఎన్నికల సమయంలోనూ అదే పంథా అనుసరిస్తారా అన్నది రాజకీయవర్గాలలో చర్చసాగుతోంది. ఇద్దంతా ఆయన రాజీవైఖరిలో భాగంగా ఉందా అన్న అనుమానాలను సైతం పవన్ కళ్యాణ్‌పై ప్రతిపక్షపార్టీలు వ్యక్తంచేస్తున్నాయి. ఉప ఎన్నికలలో పవన్ మద్దతు తమకేనని మంత్రి అఖిల ప్రియ పేర్కొన్నారు. అయితే దీనిపై పవన్ తమ మద్దతు ఎవరికి ఉండదని ప్రకటించినా అఖిల ప్రియ మాటలపై ప్రత్యేకించి స్పందించలేదు. అదే సందర్భంలో పవన్ వైఖరితో వైసీపీ రాజకీయ విమర్శల దూకుడు పెంచుతోంది. టీడీపీకి ఈ ఎన్నికల్లో విజయం ఖాయం కాబట్టే పవన్ కళ్యాణ్ తన మద్దతును ప్రకటించలేదని వైసీపీ ఎమ్మెల్యే రోజా పేర్కొన్నారు. తద్వారా పవన్ కళ్యాణ్ టీడీపీకే జై కొట్టే వ్యక్తిగా ముద్రవేసే కార్యక్రమానికి వైసీపీ శ్రీకారం చుడుతోంది. ఈ నేపథ్యంలోనూ జనసేన మౌనం ఆ పార్టీకే నష్టంచే కూర్చుతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

పొలంలో పని చేయడానికి ఒప్పుకోలేదని దళిత మహిళ ముక్కు కోశారు

భోపాల్ : తమ పొలంలో పని చేయడానికి ఒప్పుకోవడం లేదని ఉన్నత వర్గానికి చెందిన కుటుంబం ఓ దళిత మహిళ ముక్కును కోసేశారు. ఈ ఘటన మధ్య ప్రదేశ్‌లోని రాజా గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన నరేంద్ర సింగ్ పొలంలో మందు చల్లడానికి అదే గ్రామానికి చెందిన దళిత మహిళ జానకీ బాయిని పిలిచారు. మందు చల్లడానికి ఆమె నిరాకరించడంతో నరేంద్ర సింగ్, తన తండ్రి సాహెబ్ సింగ్ ఆమెను కొట్టారు. తరువాత ఈ విషయం గురించి తన భర్త రాఘవేంద్రతో కలసి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి జానకీ బాయి బయలుదేరింది. వీరిని మార్గమధ్యంలో అడ్డగించి నరేంద్ర సింగ్, అతని అనుచరులు ఆమెను చితకబాదారు. అంతే కాకుండా గొడ్డలితో తన ముక్కును నరికినట్లు జానకీ బాయి తెలియజేసింది. నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం జానకీ బాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఇది ఇలా ఉండగా, ఈ గొడవ రెండు కుటుంబాల మధ్య జరిగిందని, కావాలని ఈ వివాదానికి కులం రంగు పులిమారని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి భూపేంద్ర సింగ్ అన్నారు.

మొదటి పేజీ తరువాయి

దేశమంతా నదుల అనుసందానం

అనుసంధానంతో రాష్ట్రాల మధ్య జల వివాదాలకు తెరపడుతుంది, ఇందుకోసం పార్లమెంటరీ కమిటీ క షి చేయాలన్నారు. దేశమంతా భూగర్భజలాల పెంపుపై ద ష్టి పెట్టాల్సి వుంది, ఆంధ్రప్రదేశ్‌లో భూగరే జలాల పెంపునకు దేశంలో ఎక్కడా లేనట్టుగా సుమారు 5 లక్షల వరకు పంటకుంటలు ఏర్పాటు చేశామన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికి సంపూర్ణ సహకారం అందించాలని: పార్లమెంటరీ కమిటీ సభ్యులను కోరారు.

ఇన్ఫోసిస్‌కు విశాల్ సిక్కా రాజీనామా

మేనేజ్ మెంట్ పై ఉద్యోగులు, కస్టమర్లలో పెరుగుతున్న వ్యతిరేకత సంస్థ వృద్ధికి అడ్డంకులుగా నిలిచాయని పేర్కొన్నారు. తదుపరి తరం ఐటీ కంపెనీగా ఇన్ఫీ ఎదిగే క్రమంలో ఎన్నో అడ్డంకులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇక రాజీనామాను ఆమోదించిన బోర్డు, రాజీనామాకు సిక్కా చెప్పిన కారణాలను అర్థం చేసుకున్నాం. ఆయన నిర్ణయం బాధాకరమే అయినా, ఆమోదిస్తున్నాం. మేనేజ్ మెంట్ పై వచ్చిన విమర్శలన్నీ అవాస్తవాలు అని పేర్కొంది. కాగా, ఎండీ, సీఈఓ పోస్టులకు రాజీనామా చేసినప్పటికీ, విశాల్ సిక్కా సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ హోదాలో కొనసాగుతారని, ఆయన సేవలను మరింత కాలం పాటు వినియోగించుకుంటామని తెలిపింది. సంస్థకు తాత్కాలిక ఎండీ, సీఈఓగా యూబీ ప్రవీణ్ రావును నియమిస్తున్నామని వెల్లడించింది. ప్రవీణ్ రావు బాధ్యతలు స్వీకరించేంత వరకూ సిక్కా బాధ్యతల్లో కొనసాగుతారని తెలిపింది.

కొత్త రూ.50 నోటు ఇదే

ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ సంతకం ఉండనుందని ఇది వరకే ఆర్‌బీఐ వెల్లడించింది. తాజాగా తీసుకొస్తున్న నోటు వెనక భాగంలో దక్షిణ భారతానికి చెందిన ఓ ఆలయం చిత్రం ఉంటుందని సమాచారం. పెద్ద నోట్ల రద్దు సందర్భంగా అప్పటి వరకు చలామణీలో ఉన్న రూ.1000, రూ.500 నోట్లను రద్దు చేసిన సంగతి తెలిసిందే. కొత్త రూ.500, రూ.2000 నోట్లను ప్రవేశపెట్టిన ఆర్‌బీఐ.. రూ.1000 నోటును కూడా తీసుకొస్తుందన్న వూహాగానాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అలాంటి ప్రతిపాదనేదీ లేదని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శక్తికాంత దాస్ ఇది వరకే తెలిపారు.



వరంగల్ నగర అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః వరంగల్ నగరంలోని రోడ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పేర్కొన్నారు. శుక్రవారం హన్మకొండలోని సర్క్యూట్ గెస్ట్ హౌజ్‌లో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలోని జంక్షన్‌లు, ప్రధాన కూడళ్ల వెడల్పు కార్యక్రమాన్ని సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లుడుతూ నగరాభివృద్ధిలో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పాత్ర కీలకమని రాష్ట్ర పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఆర్అండ్‌బి, పంచాయితీ రాజ్ అధికారులు సమిష్టిగా పనిచేస్తూ రోడ్లను మెరుగుపడే విదంగా తీర్చిదిద్దాలన్నారు. పెరుగుతున్న నగర జనాభాను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరం చుట్టూ నేషనల్ హైవేను కలుపుతూ 39 కిలోమీటర్ల ఔటర్ రింగ్‌రోడ్‌ను నిర్మించాలని ప్రతిపాదించారు.నేషనల్ హైవే, రోడ్లు భవనాల శాఖ అధికారులు సంయుక్తంగా ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రింగ్ రోడ్ చుట్టూ గ్రోత్ కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుగానే ప్రణాళికలు రచించాలన్నారు. వరంగల్‌తో పాటు జనగామ పట్టణ ఆధునీకరణ కోసం కూడ అధికారులు డిపిఆర్‌ను రూపొందించాలన్నారు. హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామంలో కుడా కు సంబందించిన భూములున్నాయని వాటిలో టౌన్ ప్లానింగ్ చేస్తూ సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేవిదంగా తీర్చిదిద్దాలన్నారు. తన రాజకీయ జీవితం కుడా ఛైర్మన్‌గానే ప్రారంభమయిందన్న ఆయన అధికారులకు పూర్తి స్థాయిలో అండదండలందిస్తానన్నారు. ఈ సమావేశంలో వరంగల్ అర్బన్ కలెక్టర్ ఆమ్రపాలి కాట, కుడా ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి, నగర మేయర్ నన్నపునేని నరేందర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, కమీషనర్ శృతి ఓఝూ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ రూరల్ జిల్లాపై టిఆర్ఎస్ ప్రత్యేక దృష్టి

- ముఖ్యమంత్రి ఆదేశాలను పాటిస్తున్న ఎమ్మెల్యేలు
- పార్టీని బలోపేతం చేసే దిశగా నేతల ప్రయత్నాలు
- నామినేటెడ్ పదవులలో సీనియర్లకు పెద్ద పీట
- సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు
- నర్సంపేట, గీసుకోండ మధ్య ఏర్పాటు కానున్న టెక్స్‌టైల్ పార్కు
- పెద్ది సుదర్శన్‌రెడ్డితో సఖ్యతగా మెదులుతున్న ఆరూరి, చల్లా



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : వరంగల్ రూరల్ జిల్లాలో అధికార టిఆం ర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు నేతలు ప్రయత్నాలు మొదులుపెట్టారు. జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలోను బలం పెంచుకుంటున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో అధికార పార్టీ నేతలు ఐక్యంగా ముందుకు కదులుతున్నారు. నామినేటెడ్ పదవుల పంపిణీలో సీనియర్లకు పెద్దపీట వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన వారిని కాపాడుకుంటున్నారు. ఓ వైపు పార్టీ పదవులను భర్తీ చేస్తూనే మరోవైపు పార్టీ నేతలను ఐక్యం చేస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో పరకాలలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాదించిన చల్లా ధర్మారెడ్డి తదనంతర పరిస్థితులలో టిఆర్ఎస్‌లో చేరారు. పాత టిఆర్ఎస్‌తో పాటు కొత్తగా వచ్చిన టిడిపి క్యాడర్‌కు కూడ సరైన ప్రాతినిధ్యం వచ్చేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఫలితంగా వరంగల్ రూరల్ జిల్లాపై అధికార టిఆర్ ఎస్ పార్టీ పట్టు బిగిస్తోంది. జిల్లా కేంద్రం లేకుండా ఏర్పాటయిన జిల్లాగా రూరల్ పేరు గాంచింది. నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుతూ ఈ జిల్లాను ఏర్పాటు చేశారు. వరంగల్ అర్బన్, రూరల్‌జిల్లాల ఏర్పాటుపై తొలుత అనేక సందేహాలు ఏర్పాడ్డాయి. రూరల్ జిల్లాలోని ఎక్కువ ప్రాంతం వరంగల్ నగరం చుట్టు కేంద్రీకృతం కావడంతో ముగ్గురు ఎమ్మెల్యేలు కూడ ఈ ప్రాంతాన్ని అర్బన్ జిల్లాలోనే కొనసాగించాలని పట్టుబట్టారు. అయినప్పటికి సిఎం కెసిఆర్ పట్టుబట్టి మరి జనాభా ప్రాతిపాదికన రెండవ జిల్లా అవసరం అని భావించి ఈ జిల్లాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం జిల్లా పరిదిలో నలుగురు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని రాయపర్తి మండలం ఈ జిల్లాలోనే కలిసింది. వర్ధన్నపేటలోని నాలుగు మండలాలు, పరకాలలోని ఐదు మండలాలు, నర్సంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలు వెరసి రూరల్ జిల్లాగా ఏర్పడింది. రాజకీయంగా ఈ ప్రాంతంలో పట్టు పెంచుకునేందుకు అన్ని ప్రధాన పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్‌సిలకు రిజర్వు కాగా పరకాల, నర్సంపేట, పాలకుర్తిలు జనరల్‌గా ఉన్నాయి. గత సార్వత్రిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ కేవలం వర్ధన్నపేట నియోజకవర్గంలో విజయం సాదించగా పరకాలలో టిడిపి, నర్సంపేటలో ఇండిపెండెంట్ అభ్యర్థి దొంతి మాదవరెడ్డి విజయం సాదించారు. మారిన రాజకీయా పరిస్థితులలో బాగంగా పరకాల ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి అధికార టిఆర్ఎస్‌లోకి మారారు. నర్సంపేట ఎమ్మెల్యే మాదవరెడ్డి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. వర్ధన్నపేటలో గత ఎన్నికలలో టిఆర్ ఎస్‌కు భారీ మెజారిటీ వచ్చింది. అయితే ఇటీవల జరిగిన గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ ఎన్నికలలో నియోజకవర్గంలోని పది డివిజన్లలో టిఆర్ఎస్ కేవలం నాలుగు స్థానాలలో మాత్రమే గెలుపొందగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మూడు ఇండిపెండెంట్ అభ్యర్థులు మరో మూడు స్థానాలను కైవసం చేసుకున్నారు. అయితే స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌పై ఉన్న వ్యతిరేకతే టిఆర్ఎస్ ఓటమికి కారణమనే విశ్లేషణలు మొదలయ్యాయి.

టిఆర్ఎస్ బాధ్యతలను పంచుకుంటున్న శాసనసభ్యులు

అధికార టిఆర్ఎస్ పార్టీ బాధ్యతలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో పాటు రాష్ట్ర పౌర సరఫరాల కార్పోరేషన్ ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డిలు పంచుకుంటున్నారు. నర్సంపేట నియోజకవర్గం నుండి గత సార్వత్రిక ఎన్నికలలో పోటీచేసి ఓటమి పాలైన తరువాత కొద్ది రోజుల పాటు నియోజకవర్గానికి దూరంగా ఉన్న పెద్ది తదనంతరం తన వ్యూహన్ని మార్చుకున్నారు. సిఎం కెసిఆర్ ఆశీస్సులతో నామినేటెడ్ పదవి పొందిన అనంతరం దూకుడుగా వ్యవహరిస్తున్నారు. రూరల్ జిల్లాలో టిఆర్ఎస్ బలం పెంచేందుకు వ్యూహలు రచిస్తున్నారు. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా గెలిచిన దొంతి మాధవరెడ్డిని టిఆర్ఎస్‌లోకి రాకుండా అడ్డుకోవడంలో సుదర్శన్‌రెడ్డి విజయం సాదించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అదేవిదంగా రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ ఛైర్మన్ పదవిని సొంతం చేసుకున్న ఆయన పాలన వ్యవహారాలలోను తనదైన ముద్ర వేస్తున్నారు. పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తనదైన శైలిలో పనిచేసుకుపోతున్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారిని తనను నమ్ముకుని టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని కలుపుకుని పోతున్నారు. వర్ధన్నపేటలో ఆరూరి రమేశ్‌కు కాస్తా వ్యతిరేక పవనాలు వీస్తున్నప్పటికి వాటన్నింటిని తట్టుకుని పార్టీని ముందుకు తీసుకెళ్లాలనే ప్రయత్నంలో ఆరురి అనుచరులు ఉన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలం మొదటి నుండి ఎర్రబెల్లి కంచుకోటలా ఉంది. గత ఎన్నికలలో ఆయనకు ఈ ఒక్క మండలం నుండే ఐదువేలకు పైగా మెజారిటీ రావడం గమనర్హం. ఈ జిల్లా పరిదిలోకి భారీ టెక్సుటైల్ పార్కు రాబోతుంది. దీని వల్ల వేలాదిమంది యువకులుకు ఉపాధి దొరుకుతుందని అధికార పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. పారిశ్రామికంగా ఈ ప్రాంతం దిన దినాభివృద్ధి చెందుతుండటం టిఆర్ఎస్ నేతలకు కలసి వస్తుంది.

కేంద్ర పర్యావరణ శాఖ కార్యదర్శిని కలిసిన శశిధర్‌రెడ్డి



ఢిల్లీ: కేంద్ర పర్యావరణ శాఖ కార్యదర్శిని కాంగ్రెస్ నేత మర్రి శశిధర్‌రెడ్డి కలిశారు. 22న నిర్వహించే కాళేశ్వరం ప్రాజెక్ట్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ... వాయిదా వేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రజాభిప్రాయ సేకరణకు ముందస్తు నియమాలు ఉల్లంఘించారని, ప్రజాభిప్రాయ సేకరణకు రాకుండా ఆంక్షలు పెట్టి వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రాణహిత–చేవెళ్లకు జాతీయ హోదా ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. రీడిజైన్ పేరిట నిధులు దోచుకుంటున్నారని శశిధర్‌రెడ్డి దుయ్యబట్టారు.

మట్టి విగ్రహాల తయారిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్



సూర్యాపేటటౌన్, మేజర్‌న్యూస్: రానున్న వినాయక చవితి కి మట్టి విగ్రహాలను పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను పూజించ రాదని, పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో తయారు చేస్తున్న మట్టి విగ్రహాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్ అనంత రం ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వలన పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో మట్టి గణేష్ విగ్రహాలు తయారు చేస్తున్న జీవనం కొనసాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన యువకుని అభినందించారు. వినాయక చవితి పండగకు 3వేల విగ్రహాలు తయారు చేసి ఇవ్వాలని కోరారు.

నేడు మంత్రి జగదీష్‌రెడ్డి పర్యటన

విప్రహిత బ్రాహ్మణ సదనం శంకుస్థాపన



సూర్యాపేట, మేజర్‌న్యూస్: విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విప్రహిత బ్రాహ్మణ సదనం శంకుస్థాపన చేయనున్నారు. కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా ఉపసభాపతి, శాసన మండలి నేతి విద్యాసాగర్, ప్రభుత్వ విఫ్ శాసన మండలి పల్లా రాజేశ్వర్‌రావు, సభాధ్యక్షులు ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్) ప్రభుత్వ సలహాదారులు మరియు చైర్మన్ బ్రహ్మణ సంక్షేమ పరిషత్ పలు నియోజక వర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ తదితరులుపాల్గొనున్నారు.

‘టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెపుతారు’



సూర్యాపేట, మేజర్‌న్యూస్: పంద్రాగస్టు వేడకలలో దీక్ష కార్యక్రమంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్డ్డి పోలీసు బలవంతంగా అరెస్టు చేస్తున్న సంద ర్భంలో సృహ తప్పి పడిపోయిన రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హైద్రాబాద్‌లో చిక్సిత పొందిన తరువాత శుక్రవారం సూర్యాపేట పట్టణానికి చేరుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగినబుద్ధి చేబుతారని, సూర్యాపేటలో టిఆర్ఎస్ నాయకులు, మంత్రి జగదీష్‌రెడ్డి ఆగడాలు అంతయింత కాదని న్యాయ బద్దంగా పోరాటం చేస్తుంటే పోలీసు అప్రజాస్వామికంగా వ్యవహరించారని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజల ఉద్యమలతో ముందుకు పోతుందని అన్నారు. పబ్లిక్ క్లబ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించేందుకు స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో తమ పార్టీకార్యకర్తలను అక్రమ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, కోర్టులను, ప్రజల తీర్పును కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తుందన్నారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ చెందిన స్వామినాయుడు తల్లి గారి పదవరోజు కార్యక్రమాన్ని హజరై శ్రద్దాజంలి ఘటించారు. ఈకార్యక్రమంలో పట్టణ అద్యక్షులు అబ్దుల్ రహీం, సినియర్ నాయకులు వేణారెడ్డి, జిల్లా నాయకులు బైరు వెంకన్నగౌడ్, వెంకట్‌నారాయణ్‌గౌడ్, కుమ్మరికుంట్ల వేణు, బాషా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈద ప్రవీణ్, చోక్కయ్యగౌడ్, జహీర్, అయూబ్‌ఖాన్, అలేటి మాణిక్యం, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది!

డిసిసిబి ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : తనను రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేకనే ప్రభుత్వం రాజకీయ కక్ష సాదింపు చర్యలకు పాల్పదుతుందని డిసిసిబి ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు చేసిన అభివృద్ధి పనులను తాము చేశామంటు చెప్పుకోవడం టిఆర్ఎస్ నేతలకు అలవాటయిపోయిందని మండిపడ్డారు. శుక్రవారం హన్మకొండ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మూడు సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం మినహ సాదించింది ఏమి లేదన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలచే రాజీనామాలు చేయించి ఎన్నికలకు వెళ్లే దమ్ము అధికార పార్టీ నేతలకుందా అని ఆయన ప్రశ్నించారు. కమలాపూర్ గ్యాస్ ప్లాంట్‌ను తాము అధికారంలో ఉన్నపుడు మంజూరు చేయిస్తే దానిని టిఆర్ఎస్ పార్టీ తీసుకువచ్చినట్లు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియాకు తెలంగాణ ప్రజల మనసులలో సుస్థిర స్థానం ఉందన్నారు. తమపై ఎవరెన్ని విమర్శలు చేసిన వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అధికారంలోకి వస్తామన్నారు. టి జెఎసి నేతలపై టిఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తాము ఖండి స్తున్నామన్నారు. తటస్థులు మేధావులు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ విలేఖరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, ఇవి శ్రీనివాసరావు, బట్టి శ్రీనివాస్, రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌వో, వీఆర్ఏలను వ్యవసాయశాఖలో విలీనం చేయొద్దు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః గ్రామ స్థాయి నుంచి పాలన సక్రమంగా ఉండాలంటే వీఆర్‌వో, వీఆర్ఏలను వ్యవసాయశాఖలో విలీనం చేయవద్దని, లేదంటే ఆందోళనకు సిద్ధమవుతామని రెవెన్యూ ఉద్యోగుల సంఘం నేత లచ్చిరెడ్డి హెచ్చరించారు. సీఎస్ ఎస్పీ సింగ్‌ను రెవెన్యూ ఉద్యోగుల సంఘం నేతలు కలిశారు. వీఆర్‌వో, వీఆర్ఏలను వ్యవసాయశాఖలో విలీనం చేస్తారని వార్తలొస్తున్నాయని, ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని సీఎస్‌కు లచ్చిరెడ్డి వివరించారు. గతంలో రెవెన్యూ వ్యవస్థపై అనేక ప్రయోగాలు చేసి విఫలమయ్యారని ఆయన పేర్కొన్నారు.

సెంట్రల్ డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టంపై అధ్యయనం



విజయవాడ, సూర్య బ్యూరో : నగరంలోని ఎపిసీఆర్‌డీఎ కార్యాల యంలో శుక్రవారం ఎపీసీఆర్‌డీఎ కమీషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ తో సింగపూర్ కన్సార్షియం, ఎస్పీ గ్రూప్, టెర్రా ఫర్మా ప్రతినిధు లు సమావేశమయ్యారు. సెన్ట్రల్ డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం గురించి ఎస్పీ గ్రూప్ ప్రతినిధులు వివరించడం జరిగింది. ఒక ప్రాంతంలో కూలింగ్ టవర్, చిల్లర్ ఏర్పాటుచేసి పలు భవనాలకు పైపుల ద్వారా ఎసీ సరఫరా చేసే విధానాన్ని తెలియజేయడం జరిగింది. హెచ్‌వీఏసీ (హీట్ వెంటిలేషన్ ఎయిర్ కండీషనింగ్) ఒక్కో భవనానికి ప్రత్యేకంగా, లేదా సెన్ట్రల్ డిస్ట్రిక్ట్ కూలింగ్ ద్వారా సరఫరా విధానాల్లో ఏది మెరుగైనదనే అంశంపై అధ్యయనం చేయాలని కమీషనర్ సూచించారు. అమరావతి రాజధాని నగరానికి ఏవిధానం మెరుగైన దనేది పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఏడీసీ, తెరి ప్రతినిధులకు సూచించారు. టెర్రా ఫర్మా ప్రతినిధులు పౌడర్ బేస్డ్ పాలిమర్ కాంపౌండ్గ గురించి వివరిం చారు. మెతక నేల్లో రోడ్ల నిర్మాణానికి ఇది ఎంతో అనువైనది వారు వివరిం చారు.

మెతక నేలల్లో రోడ్డు వేసే సమయంలో ముందుగా ఒక లేయర్ మట్టిని కదిలించి దానిలో పౌడర్ బేస్డ్ పాలిమర్ కాంపౌండ్గను కలిపి, నీరు చల్లి రోలింగ్ చేస్తే నేల గట్టిగా మారుతుందని తెలిపారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేయాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.

సూర్యపేటలో సర్ధార్ పాపన్న గౌడ్ జయంతి




సూర్యాపేట కల్చరల్, మేజర్‌న్యూస్:తెలంగాణలో పుట్టి తెలంగాణ ప్రజల విముక్తి కొరకు పోరాటం చేసిన బహుజన రాజ్యాధికారాన్ని స్థాపించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367 జయంతిని యువజన సంఘాల రాష్ట్ర కోకన్వీనర్ భూపతిరాములుగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు గోపగాని వెంకట్‌నారాయన్‌గౌడ్ లు స్థానిక ప్రెస్‌క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 350 సంవత్సరాల క్రితమే బహుజనుల హక్కుల కోసం పోరాటం చేసినారని, మొగల్ చక్రవర్తిలను ఓడించి గోల్కాండ కోటను ఏలిన గొప్ప వీరుడని పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలలో బావితరాలకోసం ముంద్రించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌడ్ నాయకులు బైరు వెంకన్నగౌడ్, ఎల్గూరి గోవింద్, కక్కిరేణి నాగయ్యగౌడ్, నేరెళ్ళ మదుగౌడ్, అబ్బగోని బిక్షం, దేశగాని శ్రీనివాస్, కర్నాటి సతీష్, టైసన్ శ్రీనువాస్‌గౌడ్, డి. పిచ్చయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జైగౌడ్ ఉద్యమ సంఘం ఆద్వర్యంలో

జైగౌడ్ ఉద్యమ సంఘం ఆద్వర్యంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జైగౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ హజరై మాట్లాడుతూ పాపన్నగౌడ్ జయంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కట్టిన 35 కోటలను పరిరక్షించి టూరిజం పార్కుగా ఏర్పాటు చేయాలని జనగామ జిల్లా కు సర్దార్ పాపన్న జిల్లా గా నామకరణం చేయాలని, హైద్రాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై పాపన్నగౌడ్ విగ్రహం పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శేషగాని నరేష్‌గౌడ్, జిల్లా ఉపాద్యాక్షులు రాపర్తి సురేష్‌గౌడ్ , కార్యదర్శి అండెం మదుగౌడ్, రమేష్, శేషుగౌడ్, నరేష్, ఉపేందర్, శివకుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.


ఇంటర్ చదివితే కారుణ్య నియామకంలో పోస్టింగ్



విజయవాడ, సూర్య బ్యూరో : క్లర్క్ పోస్టులో చేరాలంటే కారుణ్య నియామ కాల్లో అభ్యర్థులు తప్పనిసరిగా డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. ఈ నిబంధన వల్ల వేలాది మంది నష్టపోతున్నారు. ఏళ్ల తరబడి ఉద్యోగులు పొందలేకపోతున్నారు. ఇదే విషయాన్ని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు సీఎం చంద్రబాబు దష్టికి తీసుకెళ్ళగా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల గురించి సీఎంతో చర్చించారు. దీనిపై తక్షణమే స్పందించిన సీఎం చంద్రబాబు వారి సమక్షంలోనే సంబంధిత ఫైల్‌ను తెప్పించి సంతకం చేశారు. ఇంటర్ పూర్తి చేసిన వారికీ కారుణ్య నియామ కంలో పోస్టింగ్ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. తమ వినతిపై సీఎం వెంటనే స్పందించి ఫైల్‌పై సంతకం చేయడంతో ఎన్జీవో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం నిర్ణయం వల్ల ఇంటర్ పూర్తి చేసిన అభ్యర్థులకూ క్లర్క్ పోస్టు ఇస్తారని విలేకరులకు చెప్పారు. క్లర్క్ పోస్టులో చేరిన ఐదేళ్లల్లో డిగ్రీ పూర్తి చేయాలని తెలిపారు. సీఎం నిర్ణయం వల్ల వేలాది మందికి న్యాయం జరుగు తుందని అన్నారు. ఈమేరకు త్వరలోనే జీవో వస్తుందని చెప్పారు. దీనివల్ల కొంతమంది నిరుద్యోగులకు ఊరట కలగవచ్చు.

విచ్చలవిడిగా విక్రయం

- జిల్లాలో జోరుగా గుట్కా దందా
- నిషేధించినా ఆగని అమ్మకాలు
- గిఫ్ట్ ప్యాకుల్లో తరలిస్తున్నట్టు సమాచారం
- చక్రం తిప్పుతున్న ముగ్గురు బడా వ్యాపారులు
- ఎప్పటికప్పుడు స్థావరాలు మారుస్తూ తప్పించుకుంటున్న వైనం
- మామూళ్ల మత్తులో ఆహార కల్తీ నిరోధక శాఖాధికారి



గుట్కాలు ప్రమాదకరమని తెలిసి ప్రభుత్వాలు వాటిని నిషేదించారు. అయితే కాకినాడ, తాళ్ళరేవు, పిఠాపురం, రాజమండ్రి, తునిలోని కొందరు వ్యాపారులు దర్జాగా అమ్ముతూ కాసులు సంపాదిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ నిషేదిస్తే మాకేంటి అనేటట్టుగా కొందరు ప్రవర్తిస్తున్నారు. పోలీస్‌లకు అనుమానం వచ్చినప్పుడు వీరి దందాను ఇంకోచోటుకు మార్చడం వారికి వెన్నతో పెట్టిన విద్య. గుట్కా దందా బయటపడకుండా ఉండటానికి ప్రత్యేక గూడ్స్ వ్యానుల్లోనూ, పార్సిల్ సర్వీసుల్లోనూ, నిత్యవసర సరుకులతో పాటు ఇతర గిఫ్ట్ ప్యాకుల్లో అక్రమంగా రవాణా చేస్తూ వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. దీనిపై సూర్య బ్యూరో ప్రత్యేక కథనం...

సూర్య బ్యూరో – కాకినాడ: ఏళ్ళ క్రితమే నిషేదానికి గురైన గుట్కాలు కావాలంటే కాకినాడలో అడుగుపెట్టాల్సిందే. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కంటికి కూడా కనిపించని ఈ గుట్కాలలో ఎన్ని రకాలున్నాయో... అన్ని రకాలను కాకినాడ కేంద్రంగా జోరుగా విక్రయిస్తున్నారు. ఇక్కడ.. అక్కడ అనే తేడా లేకుండా నగరంలోని పలు పాన్‌షాపులు, దుకాణాల్లో యదేచ్ఛగా అమ్ముతున్నారు. జీరో దందాకు కేరాఫ్ అడ్రస్‌గా పేరుగాంచిన కాకినాడ మహానగరంలో గుట్కా వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఇక్కడి నుంచే జిల్లాలోని చాలా ప్రాంతాలకు సరఫరా అవుతున్నట్టు... వీరికి వేదికలు హైదరాబాద్ బస్సులలో తరలిస్తున్నట్టు సమాచారం.

నిషేదాన్ని పక్కన పెట్టిన వ్యాపారులు

గుట్కా దందాలో నగరానికి చెందిన ముగ్గురు వ్యాపారులు కీలక పాత్ర పోషిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ప్రత్యేక గూడ్స్ వాహనాలలో కాకినాడకు తరలించి భారీ స్థాయిలో నిల్వ చేస్తున్నట్టు తెలిసింది. పోలీస్‌లకు అనుమానం వచ్చినప్పుడు తమ స్థావరాలను హుటాహుటిన పిల్లిపిల్లల మాదిరిగా మార్చడంలో వీరిది అందె వేసిన చెయ్యి. ఈ ముగ్గురు వ్యాపారులకు తోడు మరికొందరు జత కలిసి గుట్కాలను గుట్టుచప్పుడు కాకుండా రవాణా చేస్తున్నట్టు సమాచారం. మానవులకు హాని కలిగించే ఈ గుట్కాలపై నిషేదం విదించినా ఆ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీరికి ఆహార కల్తీ నిరోధక శాఖాధికారి సహకారం అందిస్తున్నారనే సమాచారం.

క్షణాల్లో లభిస్తున్న గుట్కాలు

కాకినాడలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న గుట్కా వ్యాపారం గురించి శుక్రవారం ‘సూర్య’ సిబ్బంది పలు పాన్ షాపుల్లో విచారించారు. అన్ని పాన్ షాపులలో బహిరంగ గుట్కాల విక్రయం సాగుతోంది. అధిక ధరలకు విక్రయిస్తూ... నకిలీవి ఆరోగ్యానికి ఎంతో హానికల్గించే గుట్కా రకాలు యదేచ్ఛగా విక్రయిస్తున్నారు. ప్రతి దుకాణంలోనూ అధికంగా నిల్వలు కన్పించాయి. అయితే గతంలో రూ.1కు విక్రయించిన గుట్కాలను రూ.5కు విక్రయిస్తున్నారు. అంబర్ ప్యాకెట్లను రూ.10కి అమ్ముతున్నారు. ఈ ప్యాకెట్లపై ఉన్న ఎమ్మార్పీ ధరల కంటే మూడు నుంచి నాలుగు రెట్లు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. విచ్చలవిడిగా జరుగుతున్న ఈ దందా గురించి నిఘా వర్గాల దృష్టాలో కూడా ఉన్నట్టు తెలిసింది. పలుమార్లు దాడులు చేసే ప్రయత్నం చేసినప్పటికీ స్థావరాల మార్పుతో ప్రయత్నం విరమించుకున్నట్టు తెలిసింది.

కోట్లాది రూపాయల వ్యాపారం

హానికరమైన గుట్కాలు పొగాకు ప్యాకెట్లను ప్రోత్సహించవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నారు. సినిమా థియేటర్లతో పాటు టివిలు, పత్రికలు, కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్నాయి. కానీ ఏ గుట్కాలపై నిషేదం వుందో ఆ గుట్కాలతోనే కోట్లాది రూపాయల క్రయవిక్రయాలు జరుపుగుతున్నారు. తమ దందా బట్టబయలు కాకుండా ఉండేందుకు ప్రత్యేక గూడ్స్ వాహనాలు వాడుతున్నారు. అందుకే నేరుగా పట్టుబడిన సందర్భాలు వెలుగు చూడలేదు. గుట్కా దందా నడిపే ఆ వ్యాపారుల పేర్లు అందరి నోళ్లలో నానుతున్నా వారి వ్యాపారాన్ని నియంత్రించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. నిఘా వర్గాలు దృష్టి సారిస్తే అక్రమార్కులను పట్టుకునే అవకాశాలు ఉన్నాయి.

మొక్కలు సహజ వారసత్వానికి ప్రతీకలు

విజయవాడ, సూర్య బ్యూరో : మొక్కలు సహజవారసత్వానికి ప్రతీకలు అవి సమాజంలో ఎకోసిస్టమ్ కాపాడ టంలో ప్రముఖ పాత్ర వహించడంతో పాటు బయోడైవర్శిటికి దోహదపడు తున్నాయి. ప్రస్తుత కాలంలో నగరీక రణ పెరగడంతోపాటు పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనలో వివిధ రకాల ప్రాజెక్టులు చేపట్ట డంతో మొక్కల పెరుగుదలకు అవరోధాలు కలుగుతున్నాయి. బయోడైవర్శిటీ అంతరాయం లేకుండా అభివృద్ధి సాధించడానికి నూతన పద్దతుల ద్వారా ప్రయత్నించాల్సిన అవసరం నేడు ఏర్ప డింది. దీనిపై ప్రజలలో అవగాహన కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనింగ్ అండ్గ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్గ (ఎ.పి.యూ.జి అండ్గ బి.సి.యల్) ఆధ్వర్యంలో ట్రీ ట్రాన్స్‌ప్లాన్‌టేషన్ పై జాతీయ సెమినార్‌ను విజయవాడలో టెల్ మురళీ ఫార్చున్‌లో శనివారం ఉదయం గం. 9.30 నిమిషాల నుంచి సాయంత్రం 5.30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతీయ సెమినార్‌లో ముఖ్య అతిథిగా గౌరవ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద రావు హాజరవుతారు.

కాకినాడ ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

కాకినాడ, మేజర్‌న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా కాకినాడ నగరపాలక సంస్థల ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఎన్నికలపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారును వ్యతిరే కిస్తూ హైకోర్టులో దాఖలైన మూడు పిటిషన్లు విచారణకు స్వీకరించిన ఉన్నత న్యాయస్థానం.. కౌంటర్లు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఎన్నికల ఫలితాలు తమ తుది తీర్పుకు లోబడి ఉండాలని స్పష్టం చేసింది. ఎన్నికలు ఆపాలంటూ రెండు.. మేజర్ రిజర్వేషన్‌పై స్పష్టత ఇవ్వాలంటూ దాఖలయిన మరో వ్యాజ్యంపై హైకోర్టు గురువారం స్పందిం చింది. తొమ్మిది గ్రామాలను విలీ నం చేసి అక్కడ జనాభా, ఓటర్లను పరిగణనలోకి తీసుకుని 50 వార్డులుగా విభ జించి రిజర్వేషన్లు ఖరారుచేసారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఆ తరువాత హైకోర్టు మూడు గ్రామాల విలీనాన్ని నిలిపివేసిందని తొమ్మిది గ్రామాల విలీనంపై కేసులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు జరిపితే రిజర్వే షన్లు, వార్డులపై ప్రభావం చూపుతుందన్నది పిటిషనర్ల వాదన. పిటిషనర్ల వాదనను రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం తోసిపుచ్చాయి. ఎన్నికలు నిలిపివేయవద్దని, నోటిఫికేషన్ జారీ అయిన తరువాత న్యాయస్థానాలు జోక్యంచేసుకోవద్దని గతంలో సుప్రీంకోర్టు పేర్కొందని తెలిపాయి. మరోవైపు ఉమ్మడి రాష్ట్రంలో ఖరారు చేసిన రిజర్వేషన్ ఆధారంగా మేయర్ ఎన్నిక చట్ట విరుద్ధమని, రాష్ట్ర విభజన నేపథ్యంలో మేయర్ రిజర్వేషన్ తిరిగి చేపట్టాలని మరో వ్యాజ్యం దాఖలు చేసింది. కార్పొరేషన్‌లో ఎస్సీ జనాభా ఆధారంగా మేయర్ రిజర్వేషన్ ఖరారు చేయాలని కోరారు. మూడు వ్యాజ్యాలను విచారణకు స్వీకరించిన ఉన్నత న్యాయ స్థానం పూర్తి వివరాలతో కౌంటరు దాఖలుచేయాలని ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. మేయర్ రిజర్వేషన్‌కు సంబంధంచిన వ్యాజ్యాన్ని ఈనెల 30వ తేదిన వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు అంశాలపై సెప్టెంబర్‌లో విచారణ చేపట్టనుంది.



పోలవరంను సందర్శించిన స్టాండింగ్ కమిటీ

- జలవనరులు వినియోగంలో చంద్రబాబు ముందుచూపు భేష్
- 2019 నాటికి ఆంధ్రప్రదేశ్ మిగులు జలాలను సాధించనుంది
- ప్రాజెక్టు నిర్మాణంలో చంద్రబాబు కృషి అమోఘం

ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ : భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2019 నాటికి మిగులు జలాలు సాధించే ఘనత దక్కించుకోనున్నదని జలవనరులు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ హుకుంసింగ్ అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న జలవనరులు ప్రాజెక్టును సందర్శిస్తున్న ఈకమిటీ హుకుంసింగ్ నాయకత్వంలో 9 మంది పార్లమెంటు సభ్యులు శుక్రవారం పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టనలు సందర్శించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ హుకుంగ్‌సింగ్ మాట్లాడుతూ జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషిచేస్తున్నారన్నారు. జలవనరుల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ సియం నారా చంద్రబాబునాయుడు ముందుచూపు దేశానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. రాజమండ్రి పార్లమెంటు సభ్యులు మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులను సందర్శించేందుకు వచ్చిన పార్లమెంటరీ స్టాండింగ్ కమీటీ సభ్యులను విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో పోలవరం ప్రాజెక్టు పనులకు సంబంధించి పూర్తి వివరాలను ముఖ్యమంత్రి వివరించారన్నారు. విజయవాడ నుండి పోలవరం చేరుకున్న ఈ బృందం సభ్యులు పోలవరం ప్రాజెక్టు పనులను కళ్ళారా చూసిన తర్వాత వారంతా సంతృప్తిని వ్యక్తంచేశారన్నారు. భారతదేశంలో అత్యుత్తమ ప్రాజెక్టుగా పోలవరం ప్రాజెక్టురూపుదిద్దుకుంటుందని వారు పేర్కొన్నారన్నారు. అనుకున్న ప్రకారం 2019 నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని 2018లో కొతమేర గ్రావెటీ ద్వారా నీరు అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ పనులంతా మంచిగా జరగాలని ఆకాంక్షించడం జరిగిందన్నారు. రాత్రింబవళ్ళు ప్రాజెక్టు పనులు సియం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో శరవేగంగా జరగడంపై సభ్యులుపూర్తి సంతృప్తి వ్యక్తంచేశారని ఆయన అన్నారు. రాష్ట్ర జలవనరులు శాఖా మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 37సార్లు వర్చ్యువల్ ఇన్స్‌ఫెక్షన్, 18సార్లు ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిన విషయాన్ని కమిటీ సభ్యులకు వివరించామని అన్నారు. జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనబడిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర జలవనరులు శాఖా మంత్రి ఉమాభారతి, ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి ధృక్పధంతో త్వరిత గతిన పూర్తిచేయాలనే తలంపుతో ఉన్నారన్నారు. వరవేగంతో పోలవరం ధ్యామ్ పనులు జరుగుతున్న తీరుపై కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తంచేశారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2018 నాటికి గ్రావెటీ ద్వారా నీరందించాలని 2019 నాటికి ప్రాజెక్టు పూర్తి చేర్తిచేయాలనే పూర్తి లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. మొత్తంమీద శుక్రవారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పరిశీలించారని ముఖ్యంగా స్పిల్‌వే కాంక్రీటు పనులు రేడియల్ గేట్ల తయారీ పనులు కూడా వారు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచ చేశారన్నారు. ఈ బృందం ఆంధ్రప్రదేశ్‌తోపాటు పంజాబ్, చండీఘర్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలో క్షేత్ర పరిశీలన చేసి వివిధ జలవనరుల ప్రాజెక్టులను పరిశీలించడం జరుగుతుం దన్నారు. తద్వారా రాబోయే రోజుల్లో దేశంలో నీటికొరత లేకుండా నీటిభద్రత కల్పించే విషయంపై దృష్టిపెట్టేందుకు అవసరమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి ఈ కమిటీ అందిస్తుందని ఆయన తెలిపారు. ఏలూరు పార్లమెంటు సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తికి పూర్తి సహకారం అందించాలని స్టాండింగ్ కమిటీ సభ్యులను ఆయన కోరారు. ప్రతీ సోమవారం ముఖ్యమంత్రి పోలవరంపై సమీక్ష నిర్వహించడంతోపాటు ప్రతీనెలా 3వ సోమవారం ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ పనులు శరవేగంగా చేస్తున్నారని వివరించారు.



తొలుత పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి చేరుకున్న కమిటీ సభ్యులకు పోలవరం ప్రాజెక్టు నమూనా పటాన్ని, ఇతర ప్రాజెక్టుకు సంబంధించిన ఛాయా చిత్రాలను చూపిస్తూ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒనగూరే ప్రయోజనాలను, ప్రాజెక్టు నిర్మాణ పనుల ప్రగతిని జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, పోల వరం ప్రాజెక్టు సిఇ రమేష్‌బాబులు వివరించారు. అనంతరం కమిటీ సభ్యులు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి ఫ్యూ పాయింట్ వద్ద నుండి ప్రాజెక్టు ప్రాంతాన్ని చాలా సేపు పరిశీలించారు. ఈ పర్యటనలో కమీటీ చైర్మన్ హుకుంగ్‌తోపాటు సభ్యులు మాగంటి మురళీమోహన్, వి సత్యభామ, అపూరూకొద్దార్, సర్ధార్ బల్వీందర్, యస్. గుహందర్, హర్షవర్ధన్ సింగ్ దుంగార్‌పూర్, రాపోలు ఆనంద భాస్కర్, ప్రదీప్ తమాటా, డా॥ సిద్ధాంత్ మహో పాత్రాలతోపాటు రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్య నారాయణ, ఏలూరు పార్లమెంటు సభ్యులు మాంగంటి వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టరు డా॥ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గుట్కా, పొగాకు విక్రయిస్తే బహిష్కరణ



విజయవాడ, సూర్య బ్యూరో : నిషేధిత గుట్కా, పోగాకు ఉత్పత్తులను నిల్వ చేయడంతోపాటు, అమ్మకాలు నిర్వహించినట్లు నిర్ధారణ కావడంతో మచిలీపట్నంవాసి గెల్లి కిషోర్‌ను జిల్లానుండి బహిష్కరిస్తున్నట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం ఉత్తర్వులు జారీచేశారు. మచిలీపట్నం సర్కిల పేటకు చెందిన గెల్లి కిషోర్ (తండ్రి వెంకట సుబ్రమణ్య మల్లేశ్వరరావు)ను జిల్లా నుండి బహిష్కరిస్తున్నట్లు కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేట్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోగ్యానికి హానికరమైన గుట్కా పోగాకు ఉత్పత్తులను నిల్వ చేసినందుకుగాను. గెల్లి కిషోర్‌పై పలుమార్లు కేసులు నమో దు చేసి జరిమానాలు వేసినప్పటికి అతనిలో మార్పు రాకపోవడంతో అస్టిసెంట్ వుడ్ కంట్రోలర్ ఆఫీసర్ ఇచ్చిన నివేదిక ప్రకారం పదేపదే నిషేధిత గుట్కాలు భారీ స్థాయిలో నిలువలు కలిగివుండడం వల్ల కిషోర్‌ను వ్యతిరేక-సామాజిక మరియు హానికర చట్టం-1980 ప్రకారం జిల్లానుండి బహిష్కరించనట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఆహార భద్రత -ప్రమాణాలు 2011 చట్ట ప్రకారం పోగాకు నికోటిన్‌వంటి ఆహార పదార్థాలలో వినియోగించడం కాని, తీసుకోవడం ప్రాణాంతకమని కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు.

ఎపిలో బిజెపి బలపడేలా ప్రయత్నం చేయాలి



విజయవాడ, సూర్య బ్యూరో : నగరంలోని బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు పైడికొండల మాణిక్యాలరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొత్తంలో అమిత్‌షా పర్యటించిన ప్రతి రాష్ట్రంలోను బిజెపి అఖండ విజయాలతో ముందుకు పోతుందని అదే స్ఫూర్తితో ఈనెల 28, 29, 30 తేదీలలో జరగబోవు అమిత్‌షా పర్యట నను ఉపయోగించుకుని రాబోయే ఎన్నికలలో ఎపిలో కూడా బిజెపి బలపడే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. దీనిలో యువతకే ముఖ్య ప్రాధాన్యతని ఆయనకు పెద్దఎత్తున యువకులు హాజరై వారికి స్వాగతం పలకాలన్నారు. మాజీమంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జరగబోయే ర్యాలీలో యువకులంతా క్రమశిక్షణతో, ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా ర్యాలీని జయప్రదం చేయా ని పిలువు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జి. రవీంద్ర రాజు, రమేష్ నాయుడు, దయాకం రెడ్డి, నీల కంఠం, బిజెపి యువ మోర్చా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఓటు హక్కుతో జగన్‌కు బుద్ధి చెబుతారు



- అధికార దాహంతో నీచ రాజకీయాలు
- నంద్యాల ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- చంద్రబాబును విమర్శించే స్థాయి, అర్హత నీకు లేదు
- ప్రజలు టిడిపి ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారు
- ఓటు హక్కుతో జగన్‌కు ప్రజలు బుద్ధి చెబుతారు
- టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మనందరెడ్డి ఘన విజయం ఖాయం
- నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి శిద్ధా రాఘవరావు

నంద్యాల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అధికారం కోసం కుట్రలు, కుయుక్తులు పన్నుతున జగన్‌కు ప్రజలు తగు విధంగా బుద్ధి చెబుతారనరి, జగన్ అవాస్తవాలను ప్రచారం చేస్తున్నాడని మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దుతుగా నంద్యాల పట్టణంలో నిర్వహించిన పాద యాత్రలో ఎంపి టిజి వెంకటేష్, భూమా బ్రహ్మానందరెడ్డితో కలిసి పాల్గొన్నారు. సాయంత్రం 11వ వార్డులో వెండి మరియు బంగారం వర్తకం సంఘం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా, 9 ఏళ్ళు ప్రతిపక్ష నేతగా పనిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హుందాగా వ్యవహరిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు విపక్ష నేతగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉద్దేశించి ఎటువంటి అసభ్య కర వ్యాఖ్యలు చేయలేదన్నారు. నంద్యాలను విజయవాడ, విశాఖపట్నం తరహాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేయనున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన పట్ల ప్రజలంతా అచంచల విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. నంద్యాలలో వైకాపా వేసే ఓటు అభివృద్ధికి నిరోధకంగా మారుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో అమలుఅవుతున్న సంస్కరణలను భారత దేశంలో మిగతా రాష్ట్రాలుగా ఆదర్శంగా తీసుకుంటుంటే జగన్ అసలు అభివృద్ధి జరగడం లేదనడం విడ్డూరంగా ఉందన్నారు. నంద్యాలలో ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఎన్నికలను యుద్ధంతో పోల్చడం అతనిలోని ఫ్యాక్షన్ మనస్తత్వానికి అద్దం పడుతుందని మంత్రి ఎద్దేవా చేశారు. వ్యాపార వర్గాలు, ఆర్యవైశ్యలందరూ టిడిపితోనే ఉన్నారన్నారు. టిడిపి అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్, ఎమ్మెల్యేలు ఎస్‌వి మోహన్ రెడ్డి, శ్రీరాం తాతయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రతిపక్షానికి వ్యాఖ్యలు తగవు'



విజయవాడ, సూర్యబ్యూరో : ప్రతిపక్ష పార్టీ నంద్యాల ఉపఎన్నికల తర్వాత జెండా పీకేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. ఉపఎన్నికల్లో ఓడిపోతామనే ఆ పార్టీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే ఆందోళనలతో ఎన్నికలు వాయిదా వేయించాలని ఆ పార్టీ నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. నంద్యాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఉపఎన్నికల్ని నిలువుదల చేయించే యోచనలో ఆ పార్టీ నేతలున్నారని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే ఆ పార్టీ అధినేత జగన్ సీఎంను కాల్చేయాలని, ఉరి తీయాలని తీవ్ర వ్యాఖ్యలతో నోరు పారేసుకుంటున్నారని మంత్రి మండిపడ్డారు. ఉపఎన్నికల ప్రచారంలో జగన్ అసలైన ఫ్యాక్షన్ నేతలాగానే మాట్లాడుతున్నారని ఆరోపించారు. వైసీపీ చేస్తోన్న కుట్రలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే విషయంలో ఎవరైనా రాజ్యాంగం ప్రకారమే పనిచేయాలని మంత్రి వ్యాఖ్యానించారు.

అన్నవరం దేవస్థానంలో ఆధిపత్యం కోసం ఆరాటం

- రెండుగా చీలిపోయేందుకు సిద్ధమవుతున్న పురోహితులు
- చీలిక వెనుక కొందరు వ్రతపురోహిత ముఖ్యులు
- చైర్మన్ అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ ప్రచారం?
- గతంలో రెండేళ్ల కాల పరిమితితో ఏర్పాటైన సంఘం
- ఆరు నెలలు గడవకుండానే అవిశ్వాసమా?
- ఆశ్చర్యపరుస్తున్న వ్రతపురోహితుల తీరు

అన్నవరం (తూర్పు గోదావరిజిల్లా) మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మికతతో.. ప్రశాంతతో కూడిన వాతవరణంలో ఉండాల్సిన అన్నవరం సత్యదేవుని పుణ్య క్షేత్రం నేడు వివాదాలు, వర్గవిభేదాలతో రగిలిపోతోంది. ఒక్కటిగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవడంతోపాటు భక్తులకు సేవలందించాల్సిన వ్రత పురోహితులు తమ ఆధిపత్యం కోసం ఆరాటపడుతున్నారు. ఇందుకు ఆజ్యం పోస్తుంది కూడా కొందరు ప్రతపురోహిత ముఖ్యులే కావడం విశేషం. అసలు విషయానికొస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు కలిగిన అన్నవరం సత్యదేవుని కొండపై సుమారు 300 మంది వరకు పురోహితులు కమిషన్ బేసిస్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. దశాబ్దకాలం కిందట వీరంతా ఒకే వర్గంగా ఉంటూ ఏకతాటిపై నడిచేవారు. అలాంటి వ్రతపురోహితుల మధ్య ఉన్నతాధి కారులు చిచ్చుపెట్టి రెండుగా చీల్చేశారు. అక్కడ నుంచి పురోహితులలో విభేదా లు మొదలై వర్గాలుగా విడిపోయారు. నాటి నుంచి నేటి వరకు రెండు వర్గాలుగాఉన్న వీరు విధులలో కూడా బాధ్యతగా వ్యవహరించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మూడేళ్ల కిందట పురోహితులంతా కలిసి అధికారుల దగ్గర నుంచి ఇతరత్రా సిబ్బంది వరకు నెలసరి మామూళ్లు అందించే బాధ్యత ఒక పురోహితుడిపై పెట్టారు. వ్రతాలలో భక్తుల నుంచి ముక్కుపిండి మరీ వసూలు చేసిన సొమ్ములో కొంత మొత్తం పక్కనపెట్టి నెలనెలా అధికారులకు అందించే వారు. అలాగే పురోహితులకు కొమ్ముకాసే పలువురు వ్యక్తులకు కూడా ముఖ్యమైన మాసాలలో రూ. 30 వేల నుంచి రూ. 50వేలకు వరకు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఇలా బాధ్యత వ్యవహరిస్తున్న పురోహితుడు రెండు మూడు దఫాల సొమ్మును క్రికెట్ బెట్టింగ్‌లు,జూదం,ఇతర విషయాలలో ఖర్చు చేసి పురోహిత సంఘాన్ని వీధిలోకి నె ట్టడంతో సంఘం ఇతనిపై చర్యలు తీసుకుని పక్కన పెట్టింది. దీంతో అబాసుపాలైన ఆ పురోహితుడు వ్రతపురోహితులను రెచ్చగొట్టే ప్రయత్నం చేసి ఇటీవల ఎన్నికలు నిర్వహించేలా చేశాడు. ఈ ఎన్నికలు రెండేళ్ల కాలపరిమితితో నియమ నిబంధనలతో నిర్వహించారు. సంఘం నిర్వహించిన ఈ ఎన్నికలలో అధ్యక్ష పదవికి ఇద్దరు పురోహితులు పోటీచేశారు. వీరిలో ఈ పురోహితుడు కూడా పోటీచేయడంతో రహస్య బ్యాలెట్‌లో ఆపురోహితుడికి డిపాజిట్లు కూడా రాకుండా పురోహితులంతా ఏకం గా చామర్తి కన్నబాబుని ఎన్నుకున్నారు. ఎన్నికలు జరిగి ఆర్నెళ్లు కాలం ప్రశాం తంగా గడవగా మరలా పురోహితుల మధ్య చిచ్చుపెట్టేందుకు పురోహితుడు పన్నాగం పన్నాడు. పురోహితులందరికీ కమిషన్ కాకుండా ఏకంగా స్కేల్ రూపంలో జీతాలు వచ్చేలా ఉన్నతాధికారులతో మాట్లాడతానని,కమిషనర్ కార్యాలయంలో కూడా ఫైలు పెట్టిస్తానని కొందరు పురోహితులకు ప్రచారం చేయడం మొదలుపెట్టాడు.



అలాగే తన రక్తసంబధీకుడైన పురోహిత ముఖ్యుడు దేవస్దానం చైర్మన్‌కు అత్యంత సన్నిహితంగా ఉంటున్నారన్న సంగంతి అందరికీ తెలిసిందేనని దీంతో తాము అనుకున్న పనులన్నీ త్వరగా జరిగిపోతాయని ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై పురోహితులంతా ఇప్పుడున్న సంఘాన్ని ఉంచాలా? లేక అవిశ్వాస తీర్మానం పెట్టి అధ్యక్షుడిని మార్చాలా? అన్న సందిగ్దంలో పడ్డారు. ఇదంతా ప్రత్యక్షంగా చూస్తున్న దేవస్దానం ఉద్యోగులు,అధికారులు వ్రత పురోహితుల తీరును దుయ్యబడుతున్నారు. రాజకీయాలలో వర్గాలు ఉంటాయి కానీ దేవాలయంలోని వ్రతపురోహితులకు వర్గాలు ఏమిటని విమర్శిస్తున్నారు.

ఎపి పోటోగ్రఫీ అకాడమీకి ప్రభుత్వం తోడ్పాటు

ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్



విజయవాడ, సూర్య బ్యూరో : ఎపి ఫొటోగ్రఫీ అకాడమీకి ప్రభుత్వం తోడ్పాటు ఎల్లవేళలా వుంటుందని అసెంబ్లీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఎపి ఫొటోగ్రఫీ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో అకాడమీకి ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా సాయం అందించడానికి తాను ముందుంటానన్నారు. భవిష్యత్‌లో ఛాయా చిత్రకారులకు తెలుగువారికి పద్మశ్రీ అవార్డు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిభావంతులైన ఛాయా చ్రికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తుందన్నారు. నరసాపురం పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ఫొటోగ్రఫీ ఈ రోజు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. కాలేజీల్లో, యూనివర్శిటీల్లో ఫొటోగ్రఫీని కోర్సు క్రింద చేస్తే యువతకు దోహదపడుతుందన్నారు. ఎపి రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సిఇఓ విజయభాస్కర్ మాట్లాడుతూ అకాడమీకి ప్రస్తుతం మున్ముందు ఎంతో తోడ్పాటునందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి గోళ్లనారాయణరావు, మాలక్ష్మీ గ్రూప్ చైర్మన్ వై. హరిశ్చంద్రప్రసాద్, అకాడమీ అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

'అర్బన్ ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్, ఆటోమేషన్ అండ్ సస్టెయినబిలిటీ' వర్క్‌షాప్


విజయవాడ, సూర్యబ్యూరో : అర్బన్ ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ రంగాలలో నిష్ణాతులు పదులు సంఖ్యలో అమృత యూనివర్సిటీ, ఎపీ సీఆర్‌డీఏ సంయుక్తంగా ఏర్పాటుచేసిన 'అర్బన్ ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్, ఆటోమేషన్ అండ్ సస్టెయినబిలిటీ' వర్క్‌షాపులో పాల్గొని విపత్తుల నిర్వహణ, రవాణా, గ్రీన్ కవర్, సస్టెయినబిలిటీ, కన్‌స్ట్రక్షన్, డిజైన్ రంగాల్లో భారతీయ నగరాలు ఎదుర్కొంటున్న సవాళ్ళ గురించి చర్చించారు. ఈ వర్క్‌షావులో పరిశ్రమ నిష్ణా తులు, విద్యావేత్తలు, సివిల్ ఇంజనీరింగ్ నిపుణులైనటువంటి డాక్టర్ స్పైరోస్ సౌకాంతాస్ పూర్వ ప్రొఫెసర్, ఏథెన్స్ యూనివర్శిటీ, గ్రీస్, ప్రీకాస్ట్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్‌లో ప్రపంచ ప్రసిద్ధ కన్సల్టెంట్ భాను గెజ్జల, ఫౌండర్ అండ్ల ఎండీ, బిమ్ గ్రాఫ్‌ఎక్స్, స్వాతి వుచ్చులపల్లి, ఫౌండర్ డైరెక్టర్ టెర్రా విరిడీస్‌తో పాటుగా అమృత యూనివర్శిటీలో సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ శ్రీవల్స కొథయార్, డాక్టర్ రాహుల్



టీఎం మరియు డాక్టర్ ఎ.శివసేనరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవల్స కొలథయార్ మాట్లాడుతూ "భారతీయ నగరాలు ఎదుర్కొంటున్న అతి పెద్ద విపత్తులలో వరదలు, భూకంపాలు వుంటున్నాయి. అమరావతి గురించి డాక్టర్ శ్రీవల్స మాట్లాడుతూ "ఈ ప్రాంతం విపత్తుల ప్రభావాన్ని ఎదు ర్కొనే అవకాశాలు అధికంగా వున్నప్పటికీ సరైన ప్రణాళిక ద్వారా దాన్ని నివారించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కొండవీటి వాగు వెడల్పు చేయడం, సరైన నీటిపారుదల వసతులు కల్పించడం ద్వారా తగిన చర్యలు తీసుకుం టుంది. విపత్తులకు ఎక్కువగా అమరావతి నగరం ప్రభావితమయ్యే అవకాశలున్నాయి. కావున విపత్తు ప్రమాదాలు తగ్గించే వ్యూహాలపై భారీ పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు కూడా అధికంగా వున్నాయి" అని అన్నారు. డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ నగర రవాణా వ్యస్థను మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దాల్సివుందన్నారు.

కాకినాడ కార్పొరేషన్‌లో

విఎల్‌టి పన్ను వసూలులో కుంభకోణం



కాకినాడ, సూర్య ప్రతినిధి : కాకినాడ కార్పొరేషన్‌లో విఎల్‌టి టాక్స్‌లో కొంత మంది ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించి సుమారు రూ. కోటి వరకూ కైంకర్యం చేసినట్టు ఆలస్యంగా వెలుగు చూసింది. కార్పొరేషన్ పరిధిలో సుమారు 4వేల ఖాళీ స్థలాలు ఉన్నాయి. సుమారు 50 డివిజన్ల పరిధిలో ఉన్న ఈ ఖాళీ స్థలాలకు సంబంధించి మూడు సంవత్సరాలకు ఒకసారి పన్నులు వసూలు చేస్తుంటారు. గతంలో కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ శాఖ సంవత్సరానికి ఒకసారే పన్నులు వసూలు చేయాలని ప్రతిపాదించగా, కోర్టు దీనిపై తీవ్ర అభ్యంతరాలు తెలిపి మూడు సంవత్సరాలకు కలిపి పన్నులు వసూలు చేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను అనుసరించి కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు లోపాయికారి ఒప్పందాల ద్వారా ఒక సంవత్సరానికి సంబంధిం చిన పన్ను వసూలు చేసి, మిగిలిన పన్ను సొమ్ములను తమ జేబులో వేసు కున్నట్టు ఇటీవల జరిపిన దర్యాప్తులో చేరింది. ఇలా సుమారు రూ. కోటి వరకూ అధికారులు తమ జేబులో వేసుకున్నట్టు పై అధికారులు గుర్తించారు. కేవలం ఖాళీ స్థలాల యజమానులు సంవత్సరం పన్ను మాత్రమే కట్టినట్టు చూపెడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. గత ఏడు సంవ్ త్సరాలుగా పాలకపక్షం లేకపోవడం వల్ల చాలా కుంభకోణాలు జరిగాయని, ఈ విఎల్‌పి పన్ను కుంభకోణం తాజాగా వెలుగు చూసిందని అధికారులు చెబుతు న్నారు. ప్రస్తుతం కాకినాడ కార్పొరేషన్‌కు ఎన్నిక జరుగుతున్నాయి. ఈ ప్రచార హడావుడి వల్ల ఈ కుంభకోణం ప్రస్తుతానికి ప్రచారానికి నోచుకోకపోయినా... తర్వాత కాలంలోనైనా వెలుగుచూడక తప్పదు.

తునిలో పెట్రోల్ బదులుగా మంచినీరు



కాకినాడ, సూర్య ప్రతినిధి : తుని మండలం ఎర్రకోనేరు పెట్రోల్ బంకులో పెట్రోల్ బదులుగా నీరు రావడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక లోపం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని బంకు యాజమాన్యం చెబుతున్నా మంచినీరు రావడంతో వాహనాలు పాడైతే తమకు దిక్కు ఎవరని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన శుక్రవారం తుని ప్రాంతంలో తీవ్ర సంచలనం సృష్టించింది. దీనికి గల కారణాలను అన్వేషిస్తున్నట్టు బంకు యాజమాన్యం ప్రకటించింది.

ఓఎన్‌జిసి రాజమండ్రికి జాతీయ భద్రతా పురస్కారం

అవార్డును స్వీకరించిన డిఎంఆర్ శేఖర్

రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : రాజమండ్రి ఓఎన్‌జిసి అసెట్ ప్రతిష్టాత్మకమైన జాతీయ భద్రతా పురస్కారం (మైన్స్) 2013 డ్రిల్లింగ్ మైన్స్‌లో అత్యల్ప గాయం ఫ్రీక్వెన్సీ రేట్ విభాగంలో 2013-14 సంవత్సరంలో విజేతగా నిలిచింది. ఈ అవార్డును గురువారం ఢిల్లీలో భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ఓఎన్‌జిసి రాజమహేంద్రవరం అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్ మేనేజర్ డిఎంఆర్ శేఖర్ తీసుకున్నారు. ఇది పురస్కారాన్ని ఇంతకు ముందు 2011, 2012 సంవత్సరాల్లో కూడా గెలుచుకుంది. ఈ సందర్భంగా శేఖర్ ఈ అద్భుత విజయంలో రాజమండ్రి అసెట్ ఉద్యోగుల కృషిని అభినందించారు. ఇటువంటి విజయాలు మున్ముందు అనేక విజయాలకు స్ఫూర్తిగా ఉంటాయని అన్నారు.





కలర్స్

LIFE IS A RAINBOW

మధుర స్మృతులకు ప్రతిబింబం ఫోటో

ఓ మాట వింటే కొన్నాళ్ళకు మర్చిపోతాం. ఓ పదం చదివితే ఇంకొన్నాళ్ళకు మరుగున పడుతుంది. కాని ఓ ఫోటో చూస్తే ఎంతోకాలం మదిలో ముద్రవేసుకు పోతుంది. ప్రతి ఫోటో వెనుక ఓ జ్ఞాపకం.... ఓ కథ.... ఓ అనుభూతి దాగుంటుంది. ఇంతటి తీయని ముద్రలు వేసే ఈ ఫొటోగ్రఫీ కోసం ప్రపంచవ్యాప్తంగా ఓ రోజు ఉంది . అదే ఆగస్టు 19. ఆ రోజే ప్రపంచ వ్యాప్తంగా పోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. క్షణాల్లో ఫోటోలు చేతుల్లోకి వచ్చేసే నేటి ఆధునిక ఫోటోగ్రాఫ్ పరిజ్ఞానం వెనక ఎందరెందరో అధ్యయనాలు, పరిశోధనలు ఉన్నాయి. అంచెలంచెలుగా ఒక్కో దశ సాగి 100 ఏళ్ళ కాలంలో నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం హంగులు సమకూరాయి. నాటి నుంచి నేటి దాకా ఎందరి శాస్త్రవేత్తల కృషి ఉందో గుర్తుదేసుకోవడం కోసమే ఈ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.




(నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం)



ఫొటోగ్రఫీ చరిత్ర..

కరిగేకాలములో చెదరని మధుర స్మృతులకు ప్రతిబింబాలు ఫొటోలు. ప్రతి ముఖ్య సన్నివేశాన్ని కెమెరాలో బంధించి, జీవతకాలం వాటిని పదిలంగా దాచుకుని, అలనాటి జ్ఞాపకాల్ని మళ్ళీ మళ్ళీ తనివితీరా వీక్షించుకునే అవకాశాన్ని ఇచ్చేవి ఫోటోలు. పుట్టింది మొదలు చినిపోయే వరకు ఏ ఫంక్షన్ జరిగినా ఫోటోగ్రాఫర్ లేకుండా జరగడం లేదంటే మన జీవితంతో పోటోగ్రఫీ ఎంతగా పెనవేసుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు స్మార్ట్ ఫోన్ల రాకతో.. ఈ సీన్ మారిపోయింది. చేతి లో సెల్ ఉంటే చాలు. అనుకన్న చోట అనుకున్నట్లు మన ఫోటోలు మనమే తీసుకోవచ్చు. అదే నండి సెల్ఫీలు. దాదాదాపు వేయి సంవత్సరాల చరిత్ర మన పోటోగ్రఫీది. అందుకే చరిత్రలోకి ఒక్కసారి తొంగి చూద్దాం...! ఫోటోలను , వీడి యోలను రేడియో - సెన్‌సిటివ్ పదార్దము(ఫొటొ పేపరు, ఫ్లాస్ డ్రైవు, హార్డ్ దిస్క్)పై రికార్డ్ చేయడాన్నే ఫొటో గ్రఫీ అంటాం. ఇది ఒక ఆరోగ్యక రమైన అలవాటు. ఫోటోగ్రఫీని వినోధం కోసం వ్యాపారము, సైన్సు ప్రయోగాలు, కళాత్మకము, మాన్యుఫాక్చురింగ్‌ల కోసము వాడుతారు. 1839 జనవరి 9 వ తేదీన ఫ్రెంచ్ అకాడమి ఆఫ్ సైన్సెస్ ' డాగ్యురె టైప్ ను ప్రకటించినది. రాయల్ సొసైటీకి చెందిన సర్ జాన్ హెర్ సెల్ 14-మార్చి -1839న ఫొటోగ్రఫీ ని ప్రపంచానికి పరిచయం చేసారు. మరో ఫొటోగ్రఫీ ప్రక్రియ అయిన ' కెలొటైప్ ' ను 1839 లో విలియం ఫాక్స్ టాల్బొట్ కనుగొనగా, దానిని 1841 లోప్రకటించారు . ఫోటోగ్రఫీ అనే పేరు గ్రీక్ భాష నుండి వచ్చినది. ఫొటొగ్రఫీని సెలబ్రేట్ చేసుకుంటూ, ఫోటోగ్రఫీ ఏ విధంగా ప్రత్యేకమైనదో తెలియజెప్పేందుకే ఈ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఏటేటా నిర్వహిస్తుంటారు. ఈ రోజుల్లో క్షణాల్లో ఎన్ని ఫోటోలనైనా తీసివేసి వెంటనే చూడగల శాస్త్రీయ పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. స్మార్ట్ ఫోన్ ప్రేవేశంతో ఇది మరింత వేగంపుంజుకుంది. క్షణాలలో మనం అనుకున్న పోటోను మన స్మార్ట్ ఫోన్ స్క్రీన్ పై దర్శనం ఇస్తోంది. చరిత్రకు సాక్షిగా,విజ్ఞాన,వినోద మరియు ఎన్నో రంగాలలో ఫోటోగ్రఫీ ని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. మానవుల జీవితాలలో ఫోటోగ్రఫీ ఎంతో ప్రభావితం చేస్తుంది . ఫొటో లను తీయడానికి కెమారాను వాడుతారు. ఇప్పుడు ఎంతో అధునాతన కెమారాలు వచ్చాయి. ఎన్నో సంవత్సరాల పూర్వమునుండి ఫోటొ లు తీసిన వారూ ఉన్నారు. గతస్మృతులను జ్ఞాపకము చ్సేవి ఫొటోలే. వీడియోలు ఈకోవకే చెందుతాయి. మొదటిలో బ్లాక్ వైట్ ఫొటోలు మాత్రమె తీయగలిగేవారు. కాలక్రమేనా కలర్ ఫొటొగ్రఫీ బాగా ప్రాచుర్యం లోకి వచ్చినది. ప్రతి సెల్ ఫోన్ కెమెరాను కలిగి ఉంటుంది అంటే ... ఫొటోగ్రఫీ ఎంత అభివృద్ధి చెందిందో అర్దమవుతుంది . దీన్నే డిజిటల్ ఫొటోగ్రఫీ అంటారు. చైనీస్ ఫిలాసఫర్ మొట్రై, గ్రీకు మేధమెటీషియన్లు అరిస్టాటిల్, యూక్లిడ్‌లు క్రీస్తుపూర్వం 4-5 శతాబ్దాలలో ' పిన్‌హోల్ కెమెరా గురించి వివరించారు. ఆరో శతాబ్దం లో బైజంటైన్ శాస్తవేత్త అంధెమియస్ తన ప్రయోగాలకోసం అబ్స్క్యురా కెమెరాను ఉపయోగించాడు. తరువాత ఇబ్న్ ఆల్-హేతమ్ అనే శాస్త్రవేత్త వీటిపై అధ్యయనం చేసారు. అల్బెర్టస్ మాగ్నస్ సిల్వర్ నైట్రేట్ ను గుర్తించగా, జార్జెస్ ఫాబ్రిసియస్ సిల్వర్ క్లోరైడ్‌ను కనుగొన్నాడు. 1568 లో మరో శాస్త్రవేత్త' డేనియల్ బార్ బరొ' డయాఫ్రమ్‌ను వర్ణించాడు. విల్ హెల్మ్ హాం బర్గ్ అనే ప్రముఖుడు కొన్ని రసాయానా లను (ఫోటోకెమికల్ ఎఫెక్ట్) కాంతి ఏవిధంగా చేదిస్తుందన్న విషయాన్ని వివరించారు. మరో ఫ్రెంచ్ నివు ణుడు 1729- 1774 మధ్య ఫోటో గ్రఫీ గురించి వివరించాడు. ఇలా నేడు కనురెప్ప పాటులో క్లిక్ మనిపించే ఫోటోగ్రఫీ వెనక ఎందరో శాస్త్రవేత్తల కృషి - అధ్యయనాలు ఉన్నాయి. 1839 అక్టోబర్ - నవంబర్ నెలల మధ్యలో డాగ్యుర్రియో టైప్ సాయం తో సుమారు క్వార్టర్ ప్లేట్ ఫొటో తీశారు. ఇది తొలి లైట్ పిక్చర్. 1826 లో ఓ ఫ్రెంచ్ ఇన్‌వెంటర్ తొలి శాశ్విత ఫోటోగ్రాఫ్ తీసే ప్రయత్నాలు సాగించాడు. రక రకాల ప్రక్రియలతో ఫోటోలు తీయడంపై ప్రయోగాలు సాగించాడు. జార్జ్ ఈస్ట్ మేన్ నేటి కెమికల్ ఫిల్మ్ కెమెరాల టెక్నాలజీకి ఆధారాన్ని ఇచ్చాడు. జూనెజ్ వుహార్ 1841 లో గ్లాస్ పై ఫోటోగ్రాఫ్స్ తీయగల ప్రక్రియను గుర్తించగా, దానిని 1852 లో ప్యారిస్ లా ఎకడమిక్ నేషనల్ అగ్రికోల్ మ్యానుఫాక్చరర్స్ కమర్షియల్ గుర్తింపు ఇచ్చినది. 1847లో నిప్సే సెయింట్ విక్టర్ గ్లాస్ ప్లేట్స్ తయారీ గురించి తాను గుర్తించినట్లు ప్రక్రియను ప్రచురించాడు. బోస్టన్ కు జాన్ విప్పల్ కూడా గ్లాస్ నెగిటివ్ ప్రక్రియ మెరుగుదలకు కృషి చేశాడు. 1851 లో ఫ్రెడరిక్ స్కాట్ అర్చర్ కలోడియన్ ప్రక్రియను గుర్తించగా ఫోటోగ్రాఫర్, పిల్లల రచయిత లూయిస్ కరోల్ ఈ ప్రక్రియను ఉపయోగించాడు. తర్వాతి పరిశోధకులు రకరకాల రసాయన చర్యల ద్వారా ఫోటో ల అభివృదద్ధికి పరిశోధనలు సాగించారు. 19 వ శతాబ్ది నాటికి అనేకరకాల కెమెరాలు, ఫోటోగ్రఫీ పద్దతులు అందుబాటులోకి వచ్చాయి. దశాబ్దాలు గడిచేకొద్దీ రకరకా కెమెరా డిజైన్లు అందుబాటులోకి వచ్చేశాయి. ఎన్నో మెరుగుదలలు,





ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పోటోగ్రాఫర్స్‌కు సూర్య దినపత్రిక అందిస్తోంది శుభాకాంక్షలు

సిరీస్‌లతో ఫోటోగ్రాఫిక్ ప్రక్రియ ఇరవై ఏళ్ళలో ఎంతో బలపడింది. 1901 లో మార్కెట్లోకి కొడక్ బ్రౌనీ' రావడంతో ఎవరైనా ఫోటోలు తీసుకోవడానికి వీలైన పరిజ్ఞానము అందుబాటులోకి వచ్చేసింది. తొలి డిజిటల్ స్కానింగ్ ఫోటోగ్రాఫ్ 1957లో ఆరంభమైంది. తొలి కలర్ ఇమేజ్‌ను 1861లో ఫోటోగ్రాఫ్ చేసినా, కలర్ ఫోటోగ్రఫీపై 19వ శతాబ్ది అంతా అభివృద్ధి సాగుతునే ఉంది. మొత్తానికి క్షణాల్లో ఫోటొలు చేతుల్లోకి వచ్చేసే నేటి ఆధునిక ఫోటోగ్రాఫ్ పరిజ్ఞానం వెనక ఎందరెం దరో అధ్యయనాలు, పరిశోధ నలు ఉన్నాయి. అంచెలంచెలుగా ఒక్కో దశ సాగి 100 ఏళ్ళ కాలంలో నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం హంగులు సమకూరాయి.


ప్రపంచ ఫోటోగ్రాపర్ల స్వర్గదామం భారత్

ఫొటోగ్రఫీకి అవసరమైన వనరులు భారతదేశంలో వుష్కలంగా ఉన్నాయి.అదే ప్రస్తుతం ప్రపంచ ఫొటోగ్రాఫర్లను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రతి ఏడాది బ్రిటిష్ రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ, ఫొటోగ్రఫీ సొసైటీ ఆఫ్ అమెరికా, ఫ్రాన్స్‌కు చెందిన ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ డీలా ఆర్ట్ సంస్థలు అందించే ఫొటోగ్రఫీ ఆనర్స్‌లో అత్యధిక అంశాలు మన దేశంలో చిత్రీకరించినవి కావడం విశేషం. ప్రపంచ ప్రసిద్ధ ఫొటోగ్రాఫర్ స్టీవ్ మ్యాక్‌రే ఇప్పటికే 85 సార్లు భారతదేశాన్ని సందర్శించాడంటే మరోమాట చెప్పక్కర్లేదు. మనదేశంలో ఏ మూలకు వెళ్లినా కెమెరాకు 365 రోజులు పని దొరుకుతుంది. ముఖ్యంగా ఆగస్టు నుండి ఏప్రిల్ వరకు మనదేశంలో జరిగే వివిధ పండుగలు, ఉత్సవాలు కెమెరా కంటికి అద్భుతమైన అందాలను అంది స్తాయి. భారతీయ గ్రామీణ సౌందర్యం గురించి చెప్పనక్కర్లేదు. ఒడిశాలో నివసించే బొండా, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లలో నివసించే బంజారీలు, లడక్‌లో నివసించేధా గిరిజనుల జీవనశైలి, ధరించే దుస్తులు, ఆభరణాలు ఛాయాచిత్రకారులకు వరంగా చెప్పుకోవచ్చు. ఛాయాచిత్రకారుడి కన్ను విశా లమైంది. అది చూసే ప్రతి కన్నుకి విభిన్నమైంది. ప్రఖ్యాత ఫొటో జర్నలిస్ట్ రఘురాయ్ తాజహమహల్‌ను 1000 కోణాల్లో విభిన్నంగా తీశారంటే ఛాయా చిత్రకారుడి కన్ను విశాలమైందో అర్థం చేసుకోవచ్చు.

భారతదేశంలో కెమెరా కన్ను వికసింపజేసిన ఆర్యుల్లో ఒకరు రాజా దీనదయాళ్. నాగపూర్ నుండి హైదరాబాద్ వచ్చి నిజాం ఆస్థాన ఫొటోగ్రాఫర్‌గా అజరామరమైన చిత్రాలు తీసిన దీనదయాళ్ వారసత్వాన్ని రాజాత్ర్యంబర్ తీసుకున్నారు. నాటినుంచి అంచెలంచెలుగా వృద్ధి చెందుతూ నేడు ఆధునికతను సంతరించుకుంది మన ఛాయా చిత్రం. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఫొటోగ్రఫీ పోటీలలో భారతీయులు... ముఖ్యంగా మన తెలుగువారు ముందు వరుసలో ఉంటున్నారు. రాబోయే కాలంలో మన ప్రతిభ మరింత వికసించాలని కోరుకుందాం.

మన మధురమైన తీపి జ్ఞాపకాలను పదిలపరిచే చాయాచిత్రం..
మన జీవితాల్లో విడదీయరాని బంధమైన ఛాయాచిత్రం...
మనకి దూరంగా వున్న, దూరమైన వారిని దగ్గరగా చూపే చాయాచిత్రం...,
మన రూపాలకి ప్రతిరూపం, మన హావభావాలకి నిలువెత్తు నిదర్శనం...చాయాచిత్రం.





మహిళా హక్కుల పోరాట కెరటం మలాలా


అత్యంత చిన్న వయసులో నోబెల్ బహుమతి గెలుచుకున్న వ్యక్తిగా పాకిస్థాన్ సాహస బాలిక మలాలా యూసఫజాయ్ చరిత్రసృష్టించారు. భారతీయుడు కైలాశ్ సత్యార్థితో పాటు 17 ఏళ్ల మలాలాకు సంయుక్తంగా నోబెల్ శాంతి బహుమతి ప్రకటించారు మహిళా విద్యకు తన మద్దతును ప్రకటించడమే కాకుండా, పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల అరాచకాలపై గళమెత్తింది మలాలా యూసుఫ్ జాయ్. . ఉగ్రవాదుల అరాచకాలపై గళమెత్తినందకు ఆమెపై తీవ్రవాదులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెల్సిందే. ఆమెకు విజయవంతంగా ఆపరేషన్ జరిగింది. పెషావర్‌లోని లేడీ రీడింగ్ ఆస్పత్రి డాక్టర్లు ఏడు గంటల పాటు శ్రమించి ఆమె వెన్నెముకలో ఉన్న బుల్లెట్‌ను తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న తాలిబన్ తీవ్రవాదులు.. ఆమెను హతం చేసి తీరుతామని ప్రకటించారు. డాక్టర్లు ఆమెను రక్షించినప్పటికీ తమ చేతుల్లో చావు తప్పదని హెచ్చరించిన సంగతి తెలిసిందే. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మహిళా విద్యకోసం, ఉగ్రవాద అంతం కోసం పోరాడుతున్న సాహసి మలాలా గురించి తెలుసుకుందాం!



జనవరి12 జూలై 1997లో పాకిస్తాన్ లోని మింగోరాలో జన్మించింది మలాలా. తండ్రి జియాఉద్దీన్ యూసఫ్. ఆయనే ఆమెకు రోల్ మోడల్.ఆయన స్ఫూర్తితోనే ఆమో ముందుకు సాగుతోంది. మలాలా అంటే అర్థం - బాధాసర్పద్రష్ట. ఆమె బాధంతా చదువుకునే హక్కు కోసమే. పస్తూన్ కవయిత్రి, పోరాటయోధురాలు మెయివాండ్ మలాలా పేరులోని మలాలాను ఆమె తండ్రి జియావుద్దీన్ కూతురికి పెట్టారు. యూసఫ్‌జాయ్ స్వాత్ లోయలో ప్రముఖ తెగ. స్వాత్ ప్రస్తావన ఎప్పుడు వచ్చినా మలాలా నా స్వాత్‌లోయ అనే అంటుంది. మలాలా తండ్రి కూడా కవి. కుశాల్ పబ్లిక్ స్కూల్స్ పేరిట ప్రైవేటు పాఠశాలలను నిర్వహిస్తూ ఉంటారు. ఇదికూడా కుశాల్ ఖాన్ ఖట్టక్ అనే పస్తూన్ కవి పేరులోదే.

మలాలా ఆశయం మలాలా ఆశయం వైద్యవృత్తి. కానీ తండ్రి ప్రోత్సాహం మేరకు రాజకీయాలలో చేరాలని నిర్ణయిం చుకుంది. ఇద్దరు తమ్ముళ్లు నిద్రపోతున్నా, అర్థరాత్రి దాటే వరకు మలాలా తండ్రితో రాజకీయాల గురించి చర్చిస్తూనే ఉండేది. ఆ చైతన్యం ఫలితమే 2008 సెప్టెంబరులో పెషావర్ ప్రెస్‌క్లబ్‌లో ఇచ్చిన ఉపన్యాసం. అక్కడే మలాలా వేసిన ప్రశ్న చదువుకోవడానికి నాకు ఉన్న హక్కుని లాక్కోవడానికి తాలి బన్లు ఎవరు? ఇదే ప్రశ్న చానెళ్ల ద్వారా స్వాత్ లోయ మొత్తం ప్రతిధ్వనించింది. అప్పటి నుంచే ఆమె, ఆమె కుటుంబ సభ్యులు తాలిబన్లకు శత్రువులయ్యారు. యుద్ధవాతావర ణానికి ఏ మాత్రం తీసిపోని స్వాత్ లోయలో సాధారణ ప్రజల జీవితం ఎలా ఉన్నదో ప్రపంచానికి తెలియ చేసేందుకు బీబీసీ వూనుకున్నది. స్వాత్‌లోయ అను భవాలను మలాలా గుల్ మకాయ్ అనే మారుపే రుతో డైరీ రూపంలో బీబీసీ కోసం ఉర్దూలో రాసింది. అది తాలిబన్ల నెత్తుటి చరిత్రే. తూటాలతో మనలని మౌనంగా ఉండేటట్టు చేయగలమని ఉగ్రవా దుల ఆలోచన. అందులో వాళ్లు విఫలమయ్యారు. ఆ మౌనం నుంచి వేల గొంతులు వినిపించాయి అంటూ సమితి సభలో మలాలా చెప్పిన మాట అక్షరాలా నిజం. మలా లా మీద కాల్పులు జరగగానే పాకిస్థాన్ ప్రజలతోపాటు, ప్రపం చంలో చాలామంది ఆ బాలికకు సంఘీభావం ప్రకటించారు. 2012 అక్టో బరు 9న మలాలా మీద ఉగ్రవాదులు కాల్పులు జరిపిన వార్త పెనుగాలిలా ప్రపంచాన్ని తాకగానే నోబెల్ శాంతి బహుమతి గ్ర హీత డెస్మాండ్ టుటు అదే బహుమతికి మలాలా పేరును సిఫారసు చేశారు. అంతటి పురస్కారం పరిశీ లనకు ఎంపికైన పిన్న వయస్కురాలు మలాలాయే. నాటికి ఆమె వయసు పది హేనేళ్లు. అప్పటికే ఎన్నో జాతీయ, అంతర్జాతీయ బహుమతులు ఆమెను వెతు క్కుంటూ వచ్చాయి. ఆ ప్రయాణం ఎంత స్ఫూర్తిదాయకమో, అంత విప్లవాత్మ కం కూడా. ఎవరి మీదో ప్రతీకారం తీర్చుకోవడం గురించి మాట్లాడటానికి రాలేదని సమితి సభలో మలాలా చెప్పింది. ఈ ప్రపంచంలోకి వచ్చిన ప్రతి చిన్నారికి చదువుకునే హక్కు ఉంది. అది మాట్లాడేందుకు ఇక్కడ నిలబడ్డాను అని ప్రకటించింది. నిజానికి ఆ ఆశయాన్నే పాకిస్థాన్‌లో, స్వాత్ లోయలో ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించింది. కానీ స్వాత్ లోయ ఒక యుద్ధభూమి. మత ఛాందసవాదుల స్థావరం. 2007-2008 విద్యాసంవత్సరంలో తాలిబన్లు అక్కడ యుద్ధం మొదలుపెట్టారు. తాలిబన్ల సమాంతర ప్రభుత్వంతో లోయ నలిగిపోతోంది.

తాలిబాన్ల హింసాకాండ - మలాలా పోరాటం స్వాత్ లోయలో ఆడపిల్లలకు అక్షరం నిషిద్ధమైంది. బాలికల పాఠశాలలన్నీ మూసివేయాలని 2009లో తాలిబాన్లు హుకుం జారీచేశారు. వందకు పైగా బాలికల పాఠశాల భవనాలను పేల్చివేశారు. ఉగ్రవాదుల మాటను ఖాతరుచేయని పౌరులు 2009 మార్చి తరువాత పెద్ద ఎత్తున మూల్యం చెల్లించవలసివచ్చింది. బడికి వెళ్లే బాలికలనే కాదు, ఉపాధ్యాయినులను కూడా బహిరంగంగా చంపడం మొదలుపెట్టారు. ఆ ఏడాజి జనవరిలో స్వాబి అనేచోట ఐదుగురు ఉపాధ్యాయినులను తాలిబన్లు కాల్చి చంపారు. కొడుకుతో కలిసి బాలికల పాఠశాలకు వెళుతున్న ఒక ఉపాధ్యాయినిని ఆ పసివాని ముందే కాల్చిచంపారు. ఇది కరాచీలో జరిగింది. జూన్‌లో క్వెట్టాలో మరో ఘోరానికి పాల్పడ్డారు. 40 మంది బాలికలతో వెళుతున్న పాఠశాల బస్సును ఆత్మాహుతి దళసభ్యుడు పేల్చి, 14 మంది బాలికలను పొట్టన పెట్టుకున్నాడు. ఓ అర్థరాత్రి మలాలా స్వస్థలం మింగోరా పట్టణంలో, వారింటి సమీపంలోనే, మూతపడిన బాలికల పాఠశాల భవంతిని కూడా తాలిబన్లు పేల్చివేశారు. అయినా మలాలా బడికి వెళుతూనే ఉంది. సంగీతం నిషిద్ధమైంది. టీవీలు మూగబోయాయి. స్త్రీలు గడపదాటి రావడం మీద ఆంక్షలు మొదలయ్యాయి. పెచ్చరిల్లిన తాలిబన్ల మీద చివరికి పాకిస్థాన్ సైన్యం యుద్ధం ప్రారంభించింది. అప్పుడే బీబీసీలో మలాలా డైరీ కూడా ఆగి పోయింది. అప్పుడే జర్దారీ ప్రభుత్వానికీ, తాలిబన్లకీ మధ్య ఒప్పందం కుదిరిందన్న వార్త ఎఫ్ఎం రేడియోలో ప్రసారమైంది. ఆ ఇంటిల్లిపాదికి కన్నీటి పర్యంతమైంది.



సూర్య
హైదరాబాద్
శనివారం
19 ఆగస్టు 2017


సూర్య సినిమా
cinema@suryaa.com



సాహో సెట్‌లో సందడి చేస్తున్న ప్రభాస్

బాహుబలి 2 రిలీజ్ తరువాత గ్యాప్ తీసుకున్న ప్రభాస్ తన నెక్ట్స్ సినిమా షూటింగ్ స్టార్ట్ చేశాడు. బాహుబలి రిలీజ్ ముందే సెట్ అయిన సాహో సినిమా యూనిట్ తో జాయిన్ అయ్యాడు. ఇప్పటికే ఈ సినిమా ఒక షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకున్నా.. ఆ షూటింగ్‌లో ప్రభాస్ పాల్గొనలేదు. దాదావు నాలుగున్నరేళ్ల పాటు బాహుబలికే అంకి తమయిన ప్రభాస్, సాహో సెట్స్‌లో సందడి చేస్తున్నాడు.

స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ సంస్థ భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తోంది. రన్ రాజా రన్ ఫేం సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈసినిమాలో ప్రభాస్‌కు జోడిగా బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ నటిస్తోంది. ఈ సిని మాను తెలుగుతో పాటు తమిళ, హిందీ, మలయాళ భాషల్లో ఒకేసారి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ రోజు నుంచి షూటింగ్ కు హాజరైన ఆ విషయాన్ని తన సోషల్ మీడియా పేజ్ లో వెల్లడించారు.



మెగా బొనాంజా కలగనుందా

మెగాస్టార్ పుట్టిన రోజున ఆయన 151వ చిత్రానికి సంబంధించి మోషన్ పోస్టర్ రిలీజ్ చేస్తు న్నట్లు కొణిదెల ప్రొడక్షన్స్ కంపెనీ ప్రొ డ్యూసర్ రామ్‌చరణ్ సమర్పించిన షయం తెలిసిందే. అదే విధంగా ఆ మెగా రోజున మరో మెగా ఆఫర్ వస్తున్నట్టు సమాచారం. పవన్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం ఫస్ట్‌లుక్‌ను మొదట సెప్టెంబర్ 2 పవన్ బర్త్‌డే రోజున విడుదల చేస్తారని అనుకున్నారు. కానీ తాజాగా మెగాస్టార్ బర్త్‌డే రోజునే పవన్ చిత్రం ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదే గనుక నిజమైతే మెగా డేలో ఒకేసారి డబుల్ బొనాంజా కలుగనుంది.

→ అదే విధంగా ఆ మెగా రోజున మరో మెగా ఆఫర్ వస్తున్నట్టు సమాచారం. పవన్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం ఫస్ట్‌లుక్‌ను మొదట సెప్టెంబర్ 2 పవన్ బర్త్‌డే రోజున విడుదల చేస్తారని అనుకున్నారు.
→ తాజాగా మెగాస్టార్ బర్త్‌డే రోజునే పవన్ చిత్రం ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేయాలని భావి స్తున్నట్లు సమాచారం.



సమంత కమిట్‌మెంట్‌లకు కట్టుబడుతుందట

సమంత తన మామ నాగార్జున కీ రోల్ చేస్తున్న 'రాజుగారి గది 2' లో గెస్ట్ రోల్ చేస్తుంది. అయితే ఆమె కేవలం నాగార్జున మీద ఉన్న గౌరవంతోనే 'రాజుగారి గది2' లో నటించడానికి ఒప్పుకుందనే టాక్ మొదటి నుండి ఉంది. ఇక ఆమె ఈ సినిమాలో గెస్ట్ రోల్ చేస్తుందనగానే ఈ సినిమాకి మంచి హైప్ వచ్చిన మాట కూడా వాస్తవమే. అయితే సమంత వల్లే హైప్ వచ్చిన ఆ మూవీ యూనిట్ ఇప్పుడు సమంత వల్లే టెన్షన్ పడుతుందట. 'రాజుగారి గది2' షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యిందనే సమాచారం ఉంది. కానీ ఇప్పుడు సమంతపై షూట్ చేయాల్సిన సీన్లు మాత్రమే బ్యాలెన్స్ వున్నాయని చెబుతున్నారు. అయితే సమంత మీద ఉన్న సీన్స్ పూర్తి చేసేందుకు సామ్ చిత్ర యూనిట్ కి డేట్స్ ఇవ్వలేదని తెలుస్తోంది. రామ్ చరణ్ తో చేస్తున్న 'రంగస్థలం' కోసం కష్టపడుతున్న సామ్ 'మహానటి' కోసం కూడా డేట్స్ అడ్జెస్ట్ చేస్తూ షూటింగ్స్ కి హాజరవుతుంది. మరోపక్క తమిళ సినిమాల షూటింగ్స్ ని కూడా వీలైనంతవరకు కంప్లీట్ చేసే పనిలో పడింది. ఇలా తాను హీరోయిన్ గా చేస్తున్న సినిమా లకు మాత్రమే టైం కేటాయిస్తున్న సమంత గెస్ట్ రోల్ చేస్తోన్న రాజుగారి గది 2 ని పట్టించుకోలేదనే టాక్ మొదలైంది. అలాగే సమంత ఇలా చెయ్యడం వలన నాగార్జున కూడా కొంచెం అప్ సెట్ అయ్యాడనే ప్రచారము షురూ అయ్యింది. కానీ మరోపక్క సమంత పక్కా ప్రొఫెషనల్ అనీ హీరోయిన్ గా, గెస్ట్ రోల్ గా ఏది చేసినా కమిట్మెంట్ తోనే పని చేస్తుందని అంటున్నారు. అయితే ఇప్పుడు 'రాజుగారి గది2'కి డేట్స్ ఇవ్వకపోవడం అనేది జస్ట్ రూమరేనని అంటున్నారు. నాగ చైతన్యలు అక్టోబర్ 6, 7 తేదీల్లో గోవాలో పెళ్లి చేసుకోబోతున్న విషయం విదితమే.

సెప్టెంబర్ 8న మేడమీద అబ్బాయి



కథానాయకుడు అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం మేడమీద అబ్బాయి. జాహ్నవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీమతి నీలిమ సమర్పణలో బొప్పన చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. నిఖిల విమల్ కథానాయిక. జి.ప్రజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. సెన్సారును పూర్తిచేసుకున్న ఈ చిత్రం సెప్టెంబరు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ కొత్తదనంతో కూడిన కథతో చేస్తున్న విభిన్న చిత్రమిది. నరేష్ కెరీర్‌లో మరో మైలురాయిలా ఈ చిత్రం నిలిచిపోతుందనే నమ్మకం వుంది. గమ్యం శంభో శివ శంభో తర్వాత ఆ తరహా సున్నితమైన కథతో నరేష్ చేస్తున్న చిత్రమిది. రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో స్క్రీన్‌ప్లే హైలైట్‌గా వుంటుంది. సహజమైన అంశాలతో థ్రిల్లింగ్ వుంటూనే నరేష్ శైలి వినోదం వుంటుంది. సెన్సారు సభ్యుల అభినందనలతో క్లీన్ యు సర్టిఫికెట్ లభించింది. సెప్టెంబరు 8న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. తప్పకుండా చిత్రం అన్ని వర్గాల ఆదరణ పొందుతుందనే నమ్మకం వుంది అని తెలిపారు. అవసరాల శ్రీనివాస్, జయప్రకాష్, తులసి, సుధ, సత్యం రాజేష్, మధునందన్, జబర్దస్త్ ఆది, పద్మ జయంతి, రవిప్రకాష్, వెన్నెల రామారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఉన్ని ఎస్ కుమార్, సంగీతం: షాన్ రెహమాన్, ఆర్ట్: రాజీవ్ నాయర్.



తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్ కు భారీ మెజారిటి తో గెలుపొందిన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం

తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్‌కు భారీ మెజారిటితో గెలుపొందిన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి ముఖ్య అతిదులుగా తలసాని శ్రీనివాస్ యాదవ్, శివాజీ రాజా, హీరో శ్రీకాంత్, సీనియర్ హీరో నరేష్ హాజరు అయ్యారు. భారీ మెజారిటీ తో గెలుపొందిన కార్యవర్గ సభ్యులను అభినందించారు. యూనియన్ అభివృఎద్ధికి పాటుపడాలని సూచించారు. యూనియన్ ను అన్నిరకాలుగా ముందుకు తీసుకుపోవాలని కోరారు. యూనియన్ కు ప్రధాన కార్యదర్శిగా ఆర్ వెంకటేశ్వరరావు (బందరు బాబి), ప్రెసిడెంట్‌గా అమ్మిరాజు కానుమిల్లి, కె. సతీష్ కోశాధికారి గా ప్రమాణస్వీకారం చేసారు. ఐకమ త్యమే బలం – సమిష్టి కృషే బలం అనే నినాదం తో యూనియన్ అభివృఎద్ధికి అహర్నిశలు పాటు పడతామని తెలిపారు. వీరితో పాటు డి. యోగానంద్ వైస్ ప్రెసిడెంట్, కుంపట్ల రాంబాబు వైస్ ప్రెసిడెంట్, సూరపనేని కిషోర్ జాయింట్ సెక్రటరీ, జీ. నాగేశ్వరరావు జాయింట్ సెక్రటరీ, బానయ్య. యం (బాను) ఆర్గనైజింగ్ సెక్రటరీ, సీహెచ్ నగమధు ఆర్గనైజింగ్ సెక్రెటరి లుగా ప్రమాణస్వీకారం చేసారు.



మాఫియా నేపథ్యంలో హైటెక్ కిల్లర్

మాజీ మిస్టర్ ఆంధ్ర బల్వాన్ హీరోగా మౌనిక హీరోయినిగా వి వి వి దర్శకత్వంలో సోహ్రాబ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న యాక్షన్ త్రిల్లర్ చిత్రం హైటెక్ కిల్లర్ మాఫియా గ్యాంగ్ ఏ దేశంలో ఉన్నా.. హైదరాబాద్ అడ్డాగా మారింది .దీనిని ఆధారం గా తీసుకుని ఈ చిత్రం రూపొందించబడింది .చిత్ర నిర్మాత మజ్ను సోహ్రాబ్ మాటలాడుతూ ....

ప్యాచ్ వర్కు మినహా టాకీను పూర్తిచేసుకున్న ఈ చిత్రం లో మూడు ఫైట్లు,ఆరు పాటలున్నాయి .సంగీత దర్శకుడు యస్. కె. మజ్ను స్వరపరచిన పాటల బాణీలు శ్రోతలను అలరిస్తాయని,డాన్స్ మాస్టర్ నేతృాఎత్వంలో ఐదు రాతళ్ళు తీసిన ఓ రేయిన్ సాంగ్ చిత్రం లో హైలెట్ గా నిలుస్తుందని .

దసరాకు ఆడియో పాటలను, డిసెంబర్ లో సినిమాను విడుదల చేస్తామని అన్నారు.

సహ నిర్మాత ,యమ్. భాగ్యలక్ష్మి మాటలాడుతూ ....

ఇటీవల కాలంలో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా కొన్ని కల్పిత పాత్రలతో చిత్రీకరించాం ఆ బాల గోపాలాన్ని అలరించే విధంగా ఈ చిత్రం ఉంటుందన్నారు. ఇంకా ఈ చిత్రంలో సత్య ప్రకాష్ ,చందు, అన్నపూర్ణ మ్మ , గౌతమ్ రాజు,ప్రసన్న కుమార్,పావలా శ్యామల, దిల్ రమేష్, మిమిక్రీ మూర్తి,సంపత్ రాజ్,శివ సత్యనారాయణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: యాదగిరి, ఫైట్స్:అవినాష్. డాన్స్ : బ్రదర్ ఆనంద్ నిర్మాతలు: మజ్ను సోహ్రాబ్, యమ్. భాగ్యలక్ష్మి .

ఆనందో బ్రహ్మ రివ్యూ



70 ఎం.ఎం.ఎంట్రట్‌టైన్మెంట్స్ బ్యానర్ పై తాప్సీ పన్ను, శ్రీనివాస్ రెడ్డి, వెన్నెల కిషోర్, తాగుబోతు రమేష్, , షణ్ముకశంకర్ ప్రధాన తారాగణంగా నటిస్తున్న చిత్రం 'ఆనందో బ్రహ్మ '. మహి వి.రాఘవ దర్శకుడు. నిర్మాతలు విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డిలు అందించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది మరి ఈ చిత్రం ఎలా

సూర్య రేటింగ్: 3

ఉందొ చదివి తెలుసుకుందాం రండి సమీక్ష లోకి వెళదాం..

కథ: రాజీవ్ కనకాల ఇంట్లో దయ్యాలున్నాయని ప్రచారం ఉండడంతో ఆ ప్రచారాన్ని అబద్దం చేసి మంచి ధరకు అమ్మేలా చేస్తామంటూ సిద్దు (శ్రీనివాస రెడ్డి) కి గుండెకు రంధ్రం రాజు (వెన్నెల కిషోర్)కు చెవులు వినిపించవు, ఆరు దాటితే కండ్లు కనిపించవు. సాధారణంగా తాగుబోతో తైన తులసి (తాగుబోతు రమేష్) కొడుక్కి ఆపరేషన్. హీరో అవ్వాలని కానీ కొన్ని పరిస్థితుల వల్ల అవ్వలేక పోయిన బాబు (షకలక శంకర్). ఇలా ఈ నలుగురు కలసి వారికున్న ఆర్థిక ఇబ్బందుల వల్ల డబ్బు కోసం అక్కడకు చేరుతారు. అలా చేరిన వారికి ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి? అసలు రాజీవ్ కనకాల ఇంట్లో నిజంగా దెయ్యాలున్నాయా ? ఒప్పందం ప్రకారం ఇంటిని రాజీవ్ కు అప్పగించారా? తాప్సితో వారికి ఇంట్రాప్ట్ ఏంటి అనే ప్రధానాంశాలు తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే..

ఈ చిత్ర అనుకూల విషయానికి వస్తే ముఖ్యంగా చెప్పుకోవాల్సింది సినిమా సెకండ్ ఆఫ్. తరువాత గ్లామరస్‌గా కాకుండా సంప్రదాయమైన పాత్రలో కనిపించి మెప్పించింది. అక్కడక్కడ దెయ్యంగా భయపెట్టింది. మంచి క్యారెక్టర్లో మెప్పించింది. రాజీవ్ కనకాల లోని టూ షేడ్స్ థ్రిల్లింగ్‌గా అనిపిస్తాయి. ఇక ఆ నలుగురి విషయానికి వస్తే ఒక్కొక్కరికి ఒక్కో లోపం ఉండటంతో ఆ లోపాలే దెయ్యం భయపడానికి, కథ బలపడటానికి కారణం అయ్యాయి. మనుషులే దెయ్యాల్ని భయపెట్టే కాన్సెప్ట్ కొత్తగా ఉంటుంది. ఆ కాన్సెప్ట్ లో కామెడీ బాగా వర్కవుట్ అయ్యింది. సినిమా మొదటి భాగం లో వచ్చే తాప్సీ, విజయ చందర్, రఘు, చిన్నపాప మధ్య సన్నివేశాలు ఎమోషనల్ గా, కామెడీగా, థ్రిల్లింగ్‌గా ఉంటాయి. సినిమా చివరగా వచ్చే క్లైమాక్స్‌లో ఎమోషనల్ ఫీల్ కలిగేలా చిత్రీకరించాడు దర్శకుడు మహి. తను మొదటి నుంచి చెవుతున్నట్టు దెయ్యాలు మనుషులకు భయ పెడుతాయా అనే కాన్సెప్ట్‌కు న్యాయం చేసాడనే చెప్పొచ్చు. సినిమా ద్వితీయ భాగంలో ఇరవై నిమిషాలపాటు కడుపుబ్బా నవ్వించ గలిగాడు. ప్రతికూల విషయాలను చర్చిస్తే సినిమా మొదటి భాగం చాలా నెమ్మదిగా సాగుతుంది అనే అంశం తప్పించి పెద్దగా మైనస్‌లు ఉండవనిపిస్తుంది. ఈ చిత్రానికి పనిచేసిన సాంకేతిక విభాగాలైతే సంగీతం అందించిన కె బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో అదరగొట్టి సినిమాకు హెల్ప్ అయ్యాడు, నిర్మాతలు విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డిలు అందించిన నిర్మాణ విలువలు బాగున్నాయి. అనీష్ తరుణ్ కుమార్ కెమెరా పని తనం గురుంచి అయితే ఖచ్చితంగా మెచ్చుకుంటారు.

ఒక్క మాటలో చెప్పాలంటే 'ఆనందో బ్రహ్మ' చిత్రం చుసిన వారు ఆనందంగా నవ్వుకుని ఎంజాయ్ చేస్తారు.

మనుషులే దెయ్యాల్ని భయపెట్టే కాన్సెప్ట్ కొత్తగా ఉంటుంది. ఆ కాన్సెప్ట్ లో కామెడీ బాగా వర్కవుట్ అయ్యింది. సినిమా మొదటి భాగం లో వచ్చే తాప్సీ, విజయ చందర్, రఘు, చిన్నపాప మధ్య సన్నివేశాలు ఎమోషనల్ గా, కామెడీగా, థ్రిల్లింగ్‌గా ఉంటాయి. సినిమా చివరగా వచ్చే క్లైమాక్స్‌లో ఎమోషనల్ ఫీల్ కలిగేలా చిత్రీకరించాడు దర్శకుడు మహి.



లైంగిక వేధింపులకు పరాకాష్ట : మహిళా ఉద్యోగి చీర లాగిన సీనియర్

న్యూఢిల్లీ : తన కింద పని చేస్తున్న ఓ యువతి చీరను సీనియర్ ఉద్యోగి లాగుతున్న దృశ్యాలు సీసీటీవీలో రికార్డు కాగా, అవి ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఢిల్లీలో లైంగిక వేధింపులకు పరాకాష్టగా మారిన ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాల్లోకి వెళితే... ఓ ఫైవ్ స్టార్ హోటల్‌లో బాధితురాలు (33) విధులు నిర్వహిస్తోంది. జూలై 29న ఆమె పుట్టిన రోజు. హోటల్‌లో సెక్యూరిటీ మేనేజర్‌గా పని చేస్తున్న సీనియర్ ఎంప్లాయి పుట్టిన రోజు నాడు ఆమెను లైంగికంగా వేధించాడు. 'ఆ రోజు నా పుట్టిన రోజు. ఆయన తన క్యాబిన్‌కు నన్ను పిలిచాడు. క్రెడిట్ కార్డు తీసి చూపుతూ ఏం బహుమతి కావాలో కోరుకోమని అడిగాడు. తన పక్కన కూర్చోమని చెప్పాడు. నేను కూర్చోకుంటే, చీర కొంగు పట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు. పక్కన ఉన్న ఇతర ఉద్యోగులను బయటకు వెళ్లాలని ఆదేశించాడు. రాత్రికి తనతో గడపాలని అడిగాడు' అని ఆమె తనకు జరిగిన అవమానాన్ని చెప్పుకొచ్చింది. జరిగిన ఘటనను ఆమె అదే రోజు మానవ హక్కుల విభాగం దృష్టికి తీసుకువెళ్లగా వారు ఎలాంటి చర్యా తీసుకోలేదు. చివరకు భర్త సాయంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకున్నారు. ఈ ఘటనంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయింది. ఇక గురువారం ఆమెను విధుల నుంచి తొలగిస్తున్నట్టు హోటల్ యాజమాన్యం ప్రకటించింది. సీసీటీవీ ఫుటేజ్‌ను ఆమెకు అందించిన మరో సహోద్యోగిని కూడా తొలగించగా, ఈ విషయంలో దుమారం చెలరేగుతోంది.

చైనాతో యుద్ధం వస్తే
ఇండియాకే మద్దతు అన్న జపాన్

న్యూఢిల్లీ : సిక్కిం – టిబెట్ – భూటాన్ ట్రై జంక్షన్ ప్రాంతమైన డోక్లామ్‌లో ఇండియా, చైనా మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ మరో అగ్ర దేశం భారత్‌కు మద్దతుగా నిలిచింది. తాము ఇండియా వెంట ఉంటామని ఇప్పటికే అమెరికా స్పష్టం చేయగా, తాజాగా జపాన్ కూడా ఇండియాకు సపోర్ట్‌గా నిలిచింది. డోక్లామ్ ప్రాంతంలో రెండు దేశాల సైనిక దళాలూ సంయమనంతో ఉండాలని, ఒకేసారి వెనక్కు మళ్లి, ఆ ప్రాంతంలో యథాతథ స్థితి కొనసాగించాలని జపాన్ ఓ ప్రకటనలో సూచించింది. ఒకవేళ ఉద్రిక్తతలు పెరిగి, యుద్ధం సంభవిస్తే మాత్రం తాము ఇండియా పక్షాన నిలుస్తామని జపాన్ దౌత్యాధికారి కెన్జీ హిరామత్సు తెలిపారు. డోక్లామ్ ప్రాంతంలో రహదారిని నిర్మించాలని చైనా నిర్ణయించుకోవడం సమర్థనీయం కాదని ఆయన అన్నారు. రెండు దేశాలూ సమస్యను పరిష్కరించుకునేందుకు చర్చలు ప్రారంభించాలని సలహా ఇచ్చారు. తమ దేశం పరిస్థితిని నిశితంగా గమనిస్తూ ఉందని పేర్కొన్న ఆయన, భారత్ పరిస్థితిని తాము అర్థం చేసుకున్నామని తెలిపారు. భూటాన్‌తో ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాల మేరకు ఇండియా నడుచుకుంటున్నదని అన్నారు.



ఏది ఏమైనా, సరిహద్దుల విషయంలో శాంతి పూర్వక ఒప్పందం సాధ్యమైనంత త్వరగా కుదరడం ఎంతో ముఖ్యమని అన్నారు.

డోక్లామ్ వివాదానికి నిరసనగా సిడ్నీలో చైనీస్ ఆస్ట్రేలియన్ల కార్ ర్యాలీ

గత రెండు నెలలుగా భారత్, చైనా దేశాల మధ్య కొనసాగుతున్న డోక్లామ్ వివాదానికి నిరసన సూచకంగా ఆస్ట్రేలియాలో నివసిస్తున్న చైనీయులు కార్ ర్యాలీ నిర్వహించారు.

భారత స్వాతంత్ర్య దినోత్సవం నాడు సిడ్నీలోని చైనా టౌ న్ నుంచి భారత రాయబార కార్యాలయం వరకు కార్ల ర్యాలీ చేపట్టారు. 'చైనా సరిహద్దు దాటితే యుద్ధం తప్పదు', 'భారత్ అంతు చూస్తాం' అని నినాదా లు చేస్తూ, కార్లపై ప్లకార్డులు తగిలించుకుని ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉన్నత శ్రేణికి చెందిన బీఎండబ్ల్యూ, లాంబోర్గనీ, బెనటెలీ, ఆడి కార్లు పాల్గొ న్నాయి. భారత రాయబార కార్యాలయం చేరుకున్న తరువాత తమ కార్లతో చైనీ యులు విన్యాసాలు చేశారు. ఇది ఇలా ఉండగా రెండు నెలలు పూర్తి కావస్తున్నా డోక్లామ్ సరిహద్దు వివాదానికి ఇంకా ఎలాంటి పరిష్కారమూ లభించలేదు.

జెండా వందనానికి గైర్హాజరైన 54 మంది ఐఏఎస్‌లకు నోటీసులు



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరు కాకపోవడానికి కారణాలు తెలియజేయాలంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వం 54 మంది ఐఏఎస్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న వారిలో కార్యదర్శులు, అదనపు కార్యదర్శులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తరాఖండ్ ఏర్పడిన నాటి నుంచి ఇలా గైర్హాజరైన ప్రభుత్వ అధికారులకు నోటీసులు పంపడం ఇదే మొదటిసారి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి త్రివేంద్ర సింగ్ రావత్ జెండా ఎగురవేసిన ప్రధాన వేడుకలో ప్రధాన కార్యదర్శుల కుర్చీలు ఖాళీగా ఉండడంతో గైర్హాజరైన వారందరికీ నోటీసులు జారీ చేసినట్టు అధికారులు తెలిపారు. దీనిపై స్వయంగా ముఖ్యమంత్రి తనని వివరణ కోరినట్లు ప్రధాన కార్యదర్శి ఎస్ రామస్వామి చెప్పారు. అలాగే జిల్లా కేంద్రాల్లో గైర్హాజరైన ప్రభుత్వ అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించామని ఆయన వెల్లడించారు.

రాహుల్ గాంధీ ప్రసంగంపై నెటిజన్ల జోకులు



న్యూఢిల్లీ : రెండు రోజుల క్రితం బెంగళూరులో పర్యటించిన ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కలసి ఇందిరా క్యాంటీన్లు ప్రారంభించిన విషయం విదితమే. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన ప్రసంగంలో చాలా తప్పులు దొర్లాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఓ వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. అందులో రాహుల్ గాంధీ.. కర్నాటకలోని అన్ని నగరాల్లో ఈ పథకం ప్రారంభిస్తున్నాం అనాల్సి ఉండగా 'బెంగళూరులోని ప్రతి ఒక్క నగరం' అని అన్నారు. అనంతరం క్యాంటీన్లు అనే పదానికి బదులుగా క్యాంపెయిన్లు అన్నారు. ఇక ఆయన ఇందిరా క్యాంటీన్లు అనడానికి బదులు అమ్మ క్యాంటీన్లు అన్న విషయం తెలిసిందే. ఈ వీడియో చూస్తున్న నెటిజన్లు రాహుల్ గాంధీపై సెటైర్లు వేస్తున్నారు. జాతీయ చానెళ్లు ఈ విషయాన్ని 'రాహుల్ మిస్టేక్స్' అని పేర్కొంటూ విమర్శిస్తున్నాయి.

సుప్రీం అరుదైన తీర్పు
అబార్షన్ చేయనందుకు ప్రభుత్వానికి రూ. 10 లక్షల ఫైన్



న్యూఢిల్లీ : ఓ అత్యాచార బాధితురాలు గర్భం దాల్చగా, ఆమె కోరిక మేరకు అబార్షన్ చేయడంలో అలసత్వం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఈ మధ్యాహ్నం సుప్రీం కోర్టు అరుదైన తీర్పు వెలువరించింది. బీహార్ ప్రభుత్వం బాధితురాలికి రూ. 10 లక్షలు జరిమానాగా చెల్లించాలని తీర్పు ఇచ్చింది. ఈ తరహా తీర్పు రావడం దేశంలో ఇదే తొలిసారి. మరిన్ని వివరాల్లోకి వెళితే, భర్త నుంచి విడిపోయి, పాట్నా వీధుల్లో జీవనం సాగిస్తున్న 35 ఏళ్ల మహిళపై కొందరు అత్యాచారానికి ఒడిగట్టారు. దీన స్థితిలో నడి రోడ్డుపై ఉన్న ఆమెను ఓ స్వచ్ఛంద సంస్థ కాపాడింది. వైద్య పరీక్షల్లో ఆమెకు హెచ్ఐవి సోకిందని, గర్భంతో ఉందని తేలడంతో, గర్భం తొలగించుకోవాలని భావించిన ఆమె పాట్నా మెడికల్ కాలేజీకి వెళ్లింది. వారు నిర్లక్ష్యం చేయడంతో తొలుత హైకోర్టుకు వెళ్లింది. అక్కడ కేసు విచారణ ఆలస్యం కావడంతో సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోగా, ఆమె 26 వారాల గర్భవతి అని, ఆ పరిస్థితుల్లో అబార్షన్ ప్రాణాలకు ప్రమాదమని వైద్యులు తేల్చారు. ఇక కేసును విచారించిన న్యాయమూర్తులు దీపక్ మిశ్రా, ఖాన్ విల్కర్ శుక్రవారం తీర్పు ఇస్తూ, ఆమెకు రూ. 10 లక్షలు ప్రభుత్వం అందించాలని, అత్యాచార బాధితుల సంక్షేమ నిధి నుంచి మరి రూ. 3 లక్షలు ఇవ్వాలని ఆదేశించారు.

ఎవరు ఇచ్చారో తెలియని విరాళాలు
బీజేపీకి రూ. 705 కోట్లు, కాంగ్రెస్ కు రూ. 198 కోట్లు

న్యూఢిల్లీ : రాజకీయ పార్టీలకు విరాళాలు అందుతుంటాయన్న సంగతి తెలిసిందే. ఈ విరాళాలు ఎవరి నుంచి, ఎక్కడి నుంచి, ఎలా వస్తున్నాయో తెలియకుండా ఉంటుందన్నదీ విదితమే. ఒక సంవత్సరంలో రూ. 20 వేల కన్నా అధిక డొనేషన్‌ను ఓ వ్యక్తి రాజకీయ పార్టీకి విరాళంగా ఇస్తే, సదరు డోనర్ వివరాలను రాజకీయ పార్టీ తప్పనిసరిగా వెల్లడించాల్సిందేనని ఎన్నికల కమిషన్ గత సంవత్సరం నిబంధనలను సవరించింది. ఇక అంతకు ముందు నాలుగేళ్లకు సంబంధించిన విరాళాల లెక్కలు పరిశీలిస్తే, పాన్ కార్డు సంఖ్య లేదా విరాళం ఇస్తున్న వ్యక్తి పేరు, చిరునామా లేకుండా 3 వేలకు పైగా డొనేషన్‌లు వివిధ పార్టీలకు వచ్చాయి. 2012 నుంచి 2016 మధ్య కాలంలో 1,933 మంది తమ పాన్ నంబర్ చెప్పకుండా రూ. 384 కోట్లను విరాళంగా ఇవ్వగా, 1,546 మంది పేరు, చిరునామా చెప్పకుండా రూ. 355 కోట్లు ఇచ్చారు. ఈ విరాళాల్లో అత్యధికం బీజేపీకి దక్కాయి. అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రైట్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సమాచారం ప్రకారం, బీజేపీ మొత్తం రూ. 705 కోట్లను విరాళంగా పొందింది. ఆ తరువాతి స్థానంలో నిలిచిన కాంగ్రెస్ ఖాతాకు రూ. 198 కోట్లు మాత్రమే లభించాయి. ఈ రెండు పార్టీల తరువాత దేశంలోని టాప్–5 పెద్ద పార్టీల్లో ఉన్న ఎన్సీపీ, సీపీఐ, సీపీఎంలకు



నామమాత్రంగానే విరాళాలు లభించాయి. తమకు రూ. 20 వేలకు మించిన స్వచ్ఛంద విరాళాలు రాలేదని బీఎస్పీ ప్రకటించడంతో ఆ పార్టీని ఈ గణాంకాల్లో తీసుకోలేదని ఏడీఆర్ పేర్కొంది. ఇక గడచిన దశాబ్ద కాలాన్నీ పరిగణనలోకి తీసుకుంటే కాంగ్రెస్‌కు రూ. 3,323 కోట్ల విరాళాలు రాగా, బీజేపీకి రూ. 2,125 కోట్ల విరాళం గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చిందని ఏడీఆర్ తెలియజేసింది.

సుభాష్ చంద్ర బోస్ జీవిత కథతో వస్తున్న వెబ్ సీరీస్ 'బోస్' ట్రైలర్ విడుదల



న్యూఢిల్లీ : స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్ మరణం మిస్టరీ నేపథ్యంలో తెరకెక్కిన వెబ్ సీరీస్ 'బోస్: డెడ్ ఆర్ ఎలైవ్' ట్రైలర్ విడుదలైంది. 'బోస్ చనిపోయాడని ప్రపంచం అనుకుంటోంది. ఇది నిజమా? కాదా?' అంటూ ఊరించిన ఈ వెబ్ సీరీస్ ఫస్ట్ లుక్‌తో పాటు ఇప్పుడు విడుదలైన ట్రైలర్ కూడా ఈ వెబ్ సీరీస్‌పై అంచనాలను పెంచుతోంది. ఇందులో బోస్‌గా బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావ్ నటిస్తున్నాడు. 'నాకు రక్తాన్ని ఇవ్వండి... మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను' అన్న విప్లవయోధుడు బోస్ తరువాత నేతాజీగా ఎలా మారాడు? ఆయన మరణం వెనుక ఉన్న కారణాలు ఏమిటి? వంటి ప్రశ్నలకు ఈ వెబ్ సీరీస్‌లో సమాధానాలు దొరకనున్నట్లు తెలుస్తోంది. ఏక్తా కపూర్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సీరీస్‌కు పుల్కిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. త్వరలో ఈ సీరీస్ 'ఏఎల్టీ బాలాజీ' వెబ్ చానల్‌లో ప్రసారం కానుంది.

'అన్యాయం... అక్రమం' అంటూ అమెరికా ప్రకటనపై పాక్ ఆర్తనాదాలు



ఇస్లామాబాద్ : అన్యాయం... దారు ణం... అక్రమం అంటూ పాకిస్తాన్ ఆర్తనా దాలు చేస్తోంది. పాకిస్తాన్ ఇలా అకస్మాత్తు గా ఆర్తనాదాలు చేయడానికి కారణం ఏమిటంటే, హిజ్బుల్ ముజాహిదీన్ పాకిస్తాన్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పట్లో గగ్గోలు పెట్టిన పాకి స్తాన్‌కు మరోసారి అలాంటి షాకే వచ్చింది. బుధవారం హిజ్బుల్ ముజాహి దీన్‌ను కాశ్మీర్‌లో అల్లర్లు సృష్టిస్తూ హింసకు పాల్పడుతున్న విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తిస్తున్నట్టు అమెరికా ప్రకటించింది. దీంతో పాకిస్తాన్‌కు పుండు మీద కారం చల్లినట్లు అయింది. పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల కార్యాలయ అధికార ప్రతినిధి నసీఫ్ జకారియా మాట్లాడుతూ, కాశ్మీర్‌లో స్వేచ్ఛ కోసం పోరాడుతున్న సంస్థలు, గ్రూపులను ఉగ్రవాద సంస్థలుగా పేర్కొనడం పూర్తిగా అన్యాయమని గుండెలు బాదుకున్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి కాశ్మీరీల స్వేచ్ఛ కోసం పోరాడుతానని ఉగ్రవాది సయ్యద్ సలాహుద్దీన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పాక్ సైన్యం, గుఢచార సంస్థ ఐఎస్ఐ సహాయంతో కాశ్మీర్‌లో అల్లర్లకు హిజ్బుల్ ముజాహిదీన్ ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే.

పోలీసులకు థ్యాంక్స్... రాకుంటే ఏమయ్యేదోనన్న మహిళా విలేకరి



ముంబయి : ముంబయిలో విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే నిమిత్తం ఆటోలో ఎక్కిన ఓ మహిళా విలేకరిని ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు వెంబడిస్తూ, వేధింపులకు దిగిన వేళ, ఆమె పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు వెంటనే స్పందించిన తీరుపై ఇప్పుడు ప్రశంసలు వస్తున్నాయి. వారు రాకుంటే తన పరిస్థితి ఎలా ఉండేదోనని తలచుకుంటే భయంగా ఉందని బాధితురాలు వెల్లడించారు. మరిన్ని వివరాల్లోకి వెళితే, అంధేరీ నుంచి తన నివాసమున్న జుహూ ప్రాంతానికి మహిళా విలేకరి బయలుదేరగా, చిత్రకూట్ సమీపానికి ఆటో వచ్చేసరికి ఇద్దరు యువకులు 5994 నంబర్ గల టూ వీలర్‌పై వెంబడించడం మొదలు పెట్టారు.

పదే పదే ఆమెను చూస్తూ కామెంట్లు చేశారు. ఆటోను ఛేజ్ చేస్తుంటే భయపడిన ఆమె, వారి ఫోటో తీయడంతో పాటు, సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలిపింది. రంగంలోకి దిగిన పోలీసులు ఆమె సెల్ ఫోన్ ఆధారంగా ప్రయాణిస్తున్న దారిని ట్రాక్‌లో ఉంచి, నిమిషాల్లో స్పందించారు. ఈలోగా ఇద్దరు యువకులు మాయం కాగా, పోలీసులు వేగంగా స్పందించిన తీరు తనను కాపాడిందని ఆమె తెలియజేస్తూ, ఈ యువకులు ఎవరికైనా తెలిస్తే, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

రహస్యంగా పెళ్లి చేసుకుని షాకిచ్చిన హీరోయిన్ రియా సేన్

ముంబయి : కొంత కాలంగా ఫోటోగ్రాఫర్ శివమ్ తివారీతో డేటింగ్‌లో ఉన్న బాలీవుడ్ హీరోయిన్, అలనాటి అందాల తార మూన్ మూన్ సేన్ కుమార్తె రియా సేన్ సీక్రెట్‌గా పెళ్లి చేసుకుంది. బుధవారం పుణెలోని ఓ ఐదు నక్షత్రాల హోటల్‌లో తమ పెళ్లి జరిగిపోయిందని ఈ జంట అధికారికంగా ప్రకటించి షాకిచ్చింది. కాగా, రియా గర్భవతి కావడంతోనే, ఆమె కుటుంబీకులు హడావుడిగా ఈ రహస్య వివాహాన్ని జరిపించినట్టు బాలీవుడ్ గుసగుసలాడుకుంటోంది. హిందీలో పలు చిత్రాల్లో నటించిన రియా సేన్ తమిళంలో 'తాజ్ మహల్' చిత్రంలో నటించగా, ఆమె సోదరి రైమా తెలుగులో నితిన్ హీరోగా నటించిన 'ధైర్యం'లో తళుక్కుమన్న సంగతి విదితమే.

ఎమ్మెల్సీతో అసభ్యంగా ప్రవర్తిస్తూ కెమెరాకు చిక్కిన కాంగ్రెస్ నేత

బెంగళూరు : వేదిక మీద ఓ పక్క స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జరుగుతుండగా మరో పక్క కాంగ్రెస్ నాయకుడు టీపీ రమేశ్ ఎమ్మెల్సీ వీణా అచ్చయ్యతో అసభ్యంగా ప్రవర్తిస్తూ కెమెరాకు చిక్కాడు.

ఓటీపీ చెప్పింది... రూ. 69 వేలు పోగొట్టుకుంది

ముంబయి : 'వన్ టైమ్ పాస్వర్డ్ (ఓటీపీ) ఇతరులతో పంచుకోవద్దు' అంటూ బ్యాంకు వారు హెచ్చరికలు జారీ చే స్తూనే ఉంటారు. అయినా చాలా మంది ఆ హెచ్చరికను సీరియస్‌గా తీసుకోరు. అలాగే ముంబయికి చెందిన మహిళ కూడా బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పిన ఓ వ్యక్తితో ఓటీపీ షేర్ చేసుకుంది. దీనితో రూ. 68,982 నష్టపోయింది. విద్యా విహార్ ప్రాంతానికి చెందిన హేమ లతా సూర్యవంశీకి గత సోమవారం ఓ ఫోన్ కాల్ వచ్చింది. 'మేం బ్యాంకు నుంచి కాల్ చేస్తున్నాం. మీరు మీ డెబిట్ కార్డును రెన్యూవల్ చేసుకోండి. లేకపోతే నెలాఖరులోగా మీ కార్డు డీయాక్టివేట్ అవుతుంది. కార్డు వివరాలు చెప్పండి' అని అడిగారు. దీంతో వారు చెప్పింది నిజమే అనుకుని హేమలత తన కార్డు వివరాలు చెప్పింది. తరువాత ఓ వ్యక్తి మళ్లీ కాల్ చేసి 'మీ ఫోన్‌కు కొన్ని వన్ టైమ్ పాస్‌వర్డ్స్ వస్తాయి.

అవి కూడా చెప్పండి' అని అడిగాడు. హేమలత అన్ని ఓటీపీలు చెప్పడంతో రూ. 68,982 అకౌంట్ నుంచి విత్‌డ్రా అయినట్టు ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. బ్యాంకుకు వెళ్లి విచారించగా వారు డబ్బు విత్‌డ్రా గురించి



చెప్పడంతో తాను మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. గతంలో కూడా విద్యా విహార్ ప్రాంతంలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. అప్పుడు బాధితుడు రూ. 25 వేలు పోగొట్టుకున్నాడు.

రక్తపు మడుగులో పడి ఉన్న వ్యక్తి నుంచి సొమ్ము చోరీ



న్యూఢిల్లీ : మనుషుల్లో మానవత్వం మంట కలుస్తోందనడా నికి సాక్ష్యంగా మరో ఘటన చోటు చేసు కుంది. రోడ్డు దాటుతుండగా ఓ వ్యక్తిని కారు ఢీ కొట్టి ఆపకుండా వెళ్లి పోయింది. రక్తపు మడుగులో పడి ఉన్న అతనిని ఇతర వాహనదా రులు చూస్తూ వెళ్లిపోయారే తప్ప అంబులెన్స్‌కు కూడా ఫోన్ చేయలేదు. అంతే కాదు, అటుగా వెళుతున్న పాదచారులు బాధితుడి వద్ద ఉన్న బ్యాగు, మొబైల్ ఫోన్, జేబులో ఉన్న రూ. 12ను తీసుకున్నారు. రక్తపు మడుగులో అతడు 12 గంటలు అలాగే రోడ్డు పక్కన పడి ఉన్నాడు. చివరకు ఈ విషయం పోలీసులకు తెలియడంతో అక్కడకు చేరుకుని వారు అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఘటన చోటు చేసుకుంది. సదరు బాధితుడు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన నరేంద్ర కుమార్ (35) అని పోలీసులు చెప్పారు. అతడు డ్రైవర్‌గా పని చేస్తున్నాడని అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ రైళ్లను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగండి
ఉగ్రవాదులకు అల్ ఖైదా పిలుపు

లండన్ : ఉగ్రవాదులు వ్యూహాలు మార్చుతూ భద్రతా బలగాలను ఏమార్చుతున్నారు. స్పెయిన్‌లో ఐఎస్ఐఎస్ ఉగ్రవాది ఓ వ్యాన్‌ను జనంపైకి నడిపిన నేపథ్యంలో నిఘా విభాగాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలను హెచ్చరించాయి. ఈ దేశాల్లో ఉగ్ర దాడుల నేపథ్యంలో విమానాశ్రయాల్లో ఇప్పటికే కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడంతో అక్కడ భారీ దాడులు చేయాలన్న ఉగ్రవాదుల లక్ష్యం నెరవేరడం లేదు. ఈ నేపథ్యంలో ప్రముఖ ఉగ్రవాద సంస్థ అల్ ఖైదా తమ ఉగ్రవాదులకు పశ్చిమ దేశాల్లోని రైలు మార్గాలను లక్ష్యం చేసుకోవాలని పిలుపు ఇచ్చింది. రద్దీగా ఉండే రైలు మార్గాల్లో పట్టాలు తప్పించడం, రైళ్ల లోపలి నుంచి దాడికి పాల్పడడం ద్వారా భారీ ప్రాణ నష్టం కలిగించవచ్చని సూచించింది. ఇందుకు ప్రాణ త్యాగం అవసరం లేదని, మళ్లీ మళ్లీ ఇలాంటి దాడులు చేయవచ్చని చెబుతోంది. ఈ మేరకు అల్ ఖైదా బాంబుల నిపుణుడు ఇబ్రహీం అల్ అసిరీ తమ అధికార పత్రిక 'ఇన్‌స్పైర్'లో రైలు పట్టాలు తప్పించేందుకు వాడే పేలుడు పదార్థాలు, వాటితో ఎలక్ట్రానిక్ పరికరాల సాయం తీసుకోకుండా బాంబులు తయారు చేసే విధానం వంటి వాటిపై 18 పేజీల వ్యాసం రాశాడు. తాను చెప్పినట్టు చేస్తే ఆధారాలు కూడా దొరకవని చెప్పాడు. ఈ సందర్భంగా అల్ అసిరీ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల పేర్లను ప్రముఖంగా ప్రస్తావించాడు. అంతే కాకుండా అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థను కలిగి ఉందని చెప్పాడు. అమెరికా వ్యాప్తంగా 2,40,000 కిమీ రైలు మార్గం ఉందని, అమెరికన్లు ఈ మొత్తం



మార్గాన్ని ఎక్కడ కాపలా కాయగలరని ప్రశ్నించాడు. అలాగే బ్రిటన్‌లో కూడా 18,500 కిమీ సుదీర్ఘ రైలు వ్యవస్థ ఉందని, ఫ్రాన్స్‌కు కూడా 29,743 కిమీ దూరమైన రైల్వే లైన్లు ఉన్నాయని, వాటిని వారు ఎలా కాపాడుకోగలరని అతను ప్రశ్నించాడు.

గంటల వ్యవధిలో స్పెయిన్‌లో రెండో ఉగ్ర దాడి నలుగురు ఉగ్రవాదుల కాల్చివేత

స్పెయిన్‌లోని బార్సిలోనాపై ఉగ్ర దాడిని జరిపి 13 మంది ప్రాణాలను బలిగొన్న ఘటనను మరువక ముందే గంటల వ్యవధిలో ఉగ్రవాదులు రెండోసారికి ప్రయత్నించగా, భద్రతా దళాలు అడ్డుకున్నాయి. క్యాంబ్రిల్స్‌లో భారీ దాడికి ఉగ్రవాదులు ప్రయత్నించగా, అప్పటికే దేశవ్యాప్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన సైన్యం, భద్రతా దళాలు, నలుగురు అనుమానిత ఉగ్రవాదులను హతమార్చారు. బార్సిలోనా ఘటనను పునరావృతం చేయడమే లక్ష్యంగా ఈ దుశ్చర్యకు పూనుకోగా, వారిని నిలువరించేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో వారిపై పోలీసులు తుపాకులు ఎక్కుపెట్టాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ఉగ్రవాదులు కూడా ప్రతిగా కాల్పులు జరపడంతో ఓ పోలీసు మరణించినట్టు పేర్కొన్నారు. ఐఎస్ఐఎస్ ఉగ్రమూకలే ఈ రెండు ఘటనల వెనుకా ఉన్నాయని అన్నారు. బార్సిలోనా దాడికి పాల్పడిన ఉగ్రవాది చిత్రాన్ని అధికారులు విడుదల చేశారు. బార్సిలోనా దాడిలో 100 మందికి పైగా గాయపడగా, వారిలో పలువురి పరిస్థితి విషమంగానే ఉందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్సను అందిస్తున్నామని తెలియజేశారు. ఇక బార్సిలోనాకు 200 కిలో మీటర్ల దూరంలోని ఆల్కనార్ అనే ప్రాంతంలోని ఓ ఇంటిలో పేలుడు సంభవించగా, ఒకరు మరణించారని, మరొకరు గాయపడ్డారని అధికారులు తెలిపారు. అయితే, గ్యాస్ లీక్ కారణంగానే ఇది జరిగి ఉండవచ్చని తొలుత భావించామని, ఇప్పుడు ఉగ్రవాదులతో లింక్ ఉండి ఉండవచ్చని అనుమానిస్తున్నామని వారు వెల్లడించారు.

బీహార్‌లో కళ్ల ముందే ఘోరం
బ్రిడ్జి దాటుతుంటే కుప్పకూలి కొట్టుకుపోయిన కుటుంబం



పాట్నా : గత మూడు నాలుగు రోజులుగా బీహార్‌లో కురుస్తున్న కుండ పోత వర్షాలకు వాగులూ, వంకలు పొంగి ప్రవహిస్తుండగా, ఓ వంతెనను దాటుతున్న కుటుంబం వందలాది మంది చూస్తుండగానే నీటిలో కొట్టుకు పోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అరారియా జిల్లాలో జరిగిన ఈ ఘటనను కొందరు స్థానికులు చిత్రీకరించారు. నీటి ప్రవాహానికి కొట్టుకువస్తున్న ఓ పెద్ద చెట్టు బ్రిడ్జిని కుప్పకూల్చింది. అంతకు ముందు కొంత మంది అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు పరుగులు పెట్టారు. ఓ కుటుంబం పరుగు పెడుతున్న వేళ వంతెన కూలిపోయింది. నీటిలో పడ్డవారు క్షణాల్లో అదృశ్యమయ్యారు. కాగా, బీహార్‌లో భారీ వర్షాల కారణంగా సుమారు 120 మంది చనిపోగా, కోటి మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఎన్నో ప్రాంతాల్లో రైళ్లు నిలిచిపోయాయి. 14 జిల్లాల్లో వరద ప్రభావం అధికంగా ఉందని ప్రభుత్వం ప్రకటించింది. అన్ని అత్యవసర బృందాలు రంగంలోకి దిగి నిరాశ్రయులైన ప్రజలకు సహకారాన్ని అందిస్తున్నాయని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రత్యేక కార్యదర్శి అనిరుధ్ కుమార్ వెల్లడించారు. తమకు ఎదురైన సమస్యలను టోల్ ఫ్రీ నంబర్ '104'కు వెల్లడించాలని పిలుపు ఇచ్చారు.

కుంబ్లే మరీ కఠినమైన వ్యక్తి కాదు : సాహా

కోల్‌కతా : టీమిండియా మాజీ కోచ్ అనిల్ కుంబ్లే అత్యంత కఠినమని సహచరులు అంటుంటే.. అబ్బే! అలా ఏం కాదే! అని అంటున్నాడు టెస్టు కీపర్ సాహా. సారథి కోహ్లీతో విభేదాల కారణంగా కోచ్ పద వికి జంబో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. శ్రీలంకతో టెస్టు సిరీస్ ముగిసిన తర్వాత స్వదేశానికి చేరుకున్న సాహా విలేకరులతో మాట్లాడాడు. కుంబ్లే కఠినంగా అనిపించలేదు. కోచ్‌గా కొన్ని అంశాల్లో కఠినంగా ఉండక తప్పదు. కొందరు ఆయన్ను కఠినంగా భావిం చారు. మరికొందరు భావించలేదు. అనిల్ భాయ్ శిక్షణలో నాకెప్పుడూ ఇబ్బంది అనిపించ లేదు అని సాహా అన్నాడు. శాస్త్రి, కుంబ్లే కోచింగ్ శైలి గురించి వివరించాడు. అనిల్ భాయ్ ఎప్పుడూ 400, 500, 600 ఇలా.. భారీ స్కోర్లు చేయాలనేవారు. ప్రత్యర్థి బౌలర్లు 150, 200 ఓవర్లు విసిరేలా చేయాలనేవారు. కానీ, అది అన్నిసార్లూ కుదరదు కదా! రవి భాయ్ అలాకాదు. క్రీజులోకి వెళ్లి బంతిని బాదేయమని చెప్తారు. అది మినహాయిస్తే ఇద్దరూ సాను కూలంగా మాట్లాడతారు. టీమ్ డెరెక్టర్‌గా దూకుడుగా ఉన్న రవి ఇప్పుడు జట్టులో మరింత కలిసిపోతున్నారు అని సాహా చెప్పాడు. ఇక కెప్టెన్ కోహ్లి గురించి ప్రస్తావిస్తూ ఆటగాళ్లతో విరాట్ ఉండే విధానం మెరుగైందన్నాడు. అతనిప్పుడు జట్టుతో, ఆటగాళ్లతో ఎక్కువ సమయం గడుపుతున్నాడని చెప్పాడు.



మోసం చేయాలని ఎప్పుడూ అనుకోలేదు : బోల్ట్



లండన్ : ఇటీవల జరిగిన ప్రపంచ అథ్లటిక్స్ చాంపియన్‌షిప్‌లో తాను పాల్గొన్న ఆఖరు రేసులో నెగ్గే అవకాశం లేకపోవడం కారణంగానే బోల్ట్ గాయం అయిందనే నాటకం ఆడినట్లు వస్తున్న వార్తలపై జమైకా స్ప్రింటర్ ఘాటుగా స్పందించాడు. ఆ పరుగులో తాను కావాలనే వెనక్కు తగ్గానని వార్తలు వాస్తవం కాదని, కేవలం గాయం కారణంగానే తన చివరి 4x100 రిలే రేస్‌ను పూర్తిచేయలేకపోయానని వివరణ ఇచ్చాడు. అయితే కొందరు బోల్ట్ గాయంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ వ్యాఖ్యలు చేసారు. ఇవి బోల్ట్‌కు బాధ కలిగించాయి. అందుకే తన గాయానికి సంబంధించిన వైద్య నిపుణుల నివేదికలను కూడా సామాజిక మాధ్యమాల్లో ఉంచాడు. "గాయం వల్ల రేసు పూర్తి చేయలేకపోయాను. కోలుకోవడానికి మూడు నెలల సమయం పడుతుంది. సాధారణంగా నా వైద్య నివేదికలను ఎప్పుడూ వెల్లడించను. కానీ గాయం నిజం కాదంటూ వస్తున్న వదంతులకు ముగింపు పలకాలనే ఇలా చేస్తున్నా. నా అభిమానులను నేనెప్పుడూ మోసం చేయాలని నేను అనుకోలేదు. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో చివరి సారిగా నా అభిమానుల కోసం పరిగెత్తాను. మీ మద్దతుకు ధన్యవాదాలు. గాయం మానేంత వరకూ విశ్రాంతి తీసుకుని తర్వాత జీవితానికి స్వాగతం పలుకుతాను" అని బోల్ట్ ట్వీట్ చేశాడు.

యు ముంబ సూపర్ విక్టరీ



- మూడు పాయింట్ల తేడాతో యూపీ ఓటమి
- జైపూర్ పింక్ పాంథర్స్ రెండో విక్టర్

లఖ్‌నవూ : ప్రొ కబడ్డీలో భాగంగా జరిగిన ఇంటర్ జోన్ మ్యాచ్‌లో యు ముంబా ఘన విజయం సాధించింది. యూపీ యోధాను వారి సొంత వేదికలో 37-34తో ఓడించింది. తొలుత ఆధిక్యంలో ఉన్న యూపీని ముంబా అనూహ్యంగా వెనక్కి నెట్టింది. తలో పాయింటు సాధిస్తూ పోవడంతో ఆఖర్లో మ్యాచ్ ఉత్కంఠకు దారితీసింది. యూపీలో రిషాంక్ దేవడిగా 14 సార్లు కూతకు వెళ్లి 14 పాయింట్లు తీసుకొచ్చి చరిత్ర సృష్టించాడు. ముంబాలో షబ్బీర్ బప్పు 12 రైడ్ పాయింట్లు సాధించాడు.

ఫాంథర్స్ రెండో విజయం

కాగా... జైపూర్ పింక్ పాంథర్స్ ప్రొ కబడ్డీ ఐదో సీజన్‌లో రెండో విజయం సాధించింది. ఇంటర్‌జోన్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్‌ను 30-28 తేడాతో ఓడించింది. ఆది నుంచి ఆధిక్యంలోనే ఉన్న పాంథర్స్‌కు బెంగళూరు ఆఖర్లో గట్టి పోటీనిచ్చి 28-29తో నిలిచింది. ఐతే చివరి రైడ్‌లో జస్వీర్‌సింగ్ పాయింట్ తెచ్చి జైపూర్‌ను గెలిపించాడు. ఆ జట్టులో జస్వీర్ 10, మంజీత్ చిల్లర్ 8 పాయింట్లు సాధించారు. బెంగళూరులో సారథి రోహిత్ కుమార్ 10 పాయింట్లతో నిలిచాడు.









దంబుల్లా : శ్రీలంక పర్యటనలో ఉన్న భారత జట్టు ఇప్పటికే మూడు మ్యాచ్‌ల టెస్టుల సీరీస్‌ను 3-0తో కైవసం చేసుకొని శ్రీలంకను వైట్‌వాష్ చేసిన విషయం తెలిసిందే... అదే క్రమంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే ఫుల్ జోష్ మీదున్న టీమిండియా ఐదు వన్డేల సీరీస్‌ను కూడా కైవసం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. దీంతో తొలి వన్డే నిర్వహించే దంబుల్లాకు గురువారం చేరుకొంది. తాము బస చేసే హోటల్‌కు చేరుకున్న కోహ్లీసేనకు అక్కడి సిబ్బంది ప్రత్యేకమైన స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. జట్టులోని ఆటగాళ్లందరికి తెల్ల కలువ పువ్వులను అందించి హోటల్‌లోకి స్వాగతం పలికారు. క్రికెటర్లను చూసేందుకు స్థానికులు భారీ సంఖ్యలో అక్కడికి వచ్చారు. సారథి కోహ్లీ కౌబాయ్ హ్యాట్ ధరించగా టీమిండియా మాజీ సారథి మహేందర్‌సింగ్ ధోనీ రావడం రావడంతో ఐస్‌క్రీమ్ అందుకొని లాగించేశాడు.

భారత్‌పాక్ లేకుండా ఆసియా కప్ కష్టం

న్యూఢిల్లీ : ఆసియా కప్-2018 నిర్వహణ కోసం బీసీసీఐ ప్రభుత్వాన్ని అనుమతి కోరింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అండర్-19 ఆసియా కప్ వేదిక మార్చాలని కోరడంతో భారత్ ఆతిథ్య హక్కుల్ని కోల్పోయింది. సీనియర్ టోర్నీకి ఇలాంటి పరిస్థితి రావొద్దని బీసీసీఐ ప్రభుత్వానికి లేఖ రాసింది. అండర్-19 కప్ నిర్వహణకు అనుమతి కోరుతూ మూడు నెలల ముందే లేఖ రాశాం. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో టోర్నీ మలేసియాకు మారింది. ఇప్పుడు సీనియర్ టోర్నీ వంతు కూడా వచ్చింది. భారత్, పాకిస్తాన్ జట్లు ఆడకుండా ఆసియా కప్ నిర్వహణను ఉండదని ప్రభుత్వానికి తెలియజేశామని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. రాజకీయ ఉద్రిక్తతల కారణంగా బెంగళూరులో అండర్-19 ఆసియా కప్ ఆడేందుకు పాక్ ససేమిరా అన్న విషయం తెలిసిందే. దీంతో టోర్నీని మలేసియాకు తరలించారు. సీనియర్ క్రికెట్లో పాకిస్తాన్, భారత్ జట్ల మధ్య మ్యాచ్‌లు లేకుండా అస్సలు టోర్నీనే ఊహించలేమని, ఒకవేళ నిర్వహిస్తే... ఆదరణ కూడా ఉండదని బీసీసీఐ భావన.

శ్రీలంక క్రికెటర్ల ఆహారపు అలవాట్లలో ఆంక్షలు



దంబుల్లా : శ్రీలంక క్రికెటర్లపై ఆ దేశ క్రికెట్ బోర్డు ఇంకా గుర్రుమీదే ఉంది. మొన్న వరుస పరాజయాలకు వివరణ ఇవ్వాలని కోరిన లంక బోర్డు తాజాగా ఆటగాళ్ల ఆహారపు అలవాట్లలో కూడా కొన్ని ఆంక్షలు విధించింది. భారత్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సీరీస్‌లో వరుస పరాజయాల కారణంగా శ్రీలంక క్రికెటర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఫిట్‌నెస్ కారణంగానే ఆటగాళ్లు మైదానంలో చురుగ్గా కదలలేక పోతున్నారని ఇటీవల వార్తలు కూడా వస్తున్నాయి. గత రెండు మూడు నెలల నుంచి లంక ఆటగాళ్లు ఏదో రకంగా వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. తాజాగా ఆటగాళ్లు డ్రస్సింగ్ రూమ్‌లో బిస్కెట్లు తినడాన్ని నిషేధించినట్టు ఓ వార్త చక్కర్లు కొడుతోంది. అదేంటి ఆటగాళ్లు తినేందుకు బిస్కెట్లు కూడా ఇవ్వరా? అంటూ ఆ దేశ క్రికెట్ బోర్డుపై అభిమానులు మండిపడుతున్నారు. శ్రీలంక క్రికెటర్ల డ్రస్సింగ్ రూమ్‌లో బిస్కెట్లు తినవద్దంటూ వస్తున్న వార్తలు నిజమేనని ఆ జట్టు మేనేజర్ అసాంక గురుసిన్హా వెల్లడించారు. మ్యాచ్ మధ్యలో విరామ సమయంలో ఆటగాళ్లు బిస్కెట్లు తింటుంటారు. జట్టు ఫిజియో, శిక్షకుడు ఇచ్చిన ఆదేశాల కారణంగానే ఆటగాళ్లకు బిస్కెట్లు సరఫరా చేయడంపై నిషేధం విధించాం. విషయం తెలియని క్యాటరింగ్ సిబ్బంది తర్వాతి రోజు యథావిధిగా బిస్కెట్ ప్యాకెట్లను డ్రస్సింగ్ రూమ్‌లో ఉంచారు. నేను వాటిని గుర్తించి క్యాటరింగ్ సిబ్బందికి తిరిగి ఇచ్చి.. అసలు విషయం చెప్పాను అని గురుసిన్హా తెలిపారు. దీనిపై ఆటగాళ్ల నుంచి ఎలాంటి ప్రతిఘటన ఎదురుకాలేదని, వారిలో వారు కూడా దీనిపై చర్చించలేదని ఆయన వివరించారు. ప్రస్తుతం మేనేజర్‌గా ఉన్న గురుసిన్హా త్వరలో ఆ పదవికి రాజీనామా సమర్పించనున్నారని.. దీనిపై ఇప్పటికే శ్రీలంక క్రికెట్ బోర్డుతో చర్చించారని బిస్కెట్లు తినవద్దు అని వస్తున్న వార్తలపై ఆయన స్పందిస్తూ... ఆ వార్తలన్నీ అవాస్తవాలని తేల్చిచెప్పారు.

భారత పర్యటన కోసం ఆసీస్ జట్టు ఎంపిక



- స్టార్క్ ఔట్, ఫాల్క్‌నర్‌కు చోటు
- సెప్టెంబర్-అక్టోబర్‌లలో టూర్

సిడ్నీ : ఈ ఏడాది సెప్టెంబర్-అక్టోబర్ నెలల్లో భారత పర్యటనకు రానున్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టును ఆ దేశ బోర్డు శుక్రవారం ప్రకటించింది. వన్డే, టీ20 ఫార్మాట్ల కోసం వేర్వేరు జట్లను ఎంపిక చేసింది. గత కొంత కాలంగా జట్టుకు దూరంగా ఉన్న జేమ్స్ ఫాల్క్‌నర్, కౌల్టర్ నెయిల్‌లను జట్టులోకి ఆహ్వానించిన క్రికెట్ ఆస్ట్రేలియా పాదానికి తగిలిన గాయంతో ఇబ్బందిపడుతున్న స్టార్క్‌కు విశ్రాంతి ఇచ్చింది. 2015 ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో ఆడిన ఆస్ట్రేలియా జట్టుకు ప్రాతినిథ్యం వహించిన ఫౌల్క్‌నర్ అత్యుత్తమ ప్రదర్శనతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కూడా కైవసం చేసుకున్నాడు. అయినా కొన్ని కారణాల నేపథ్యంలో ఆ తరువాత జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో ఆడిన ఆస్ట్రేలియా జట్టులో అతనికి చోటు లభించలేదు. అయితే తాజాగా స్టార్క్ గాయం బారిన పడడంతో మళ్లీ జట్టులోకి తీసుకున్న 27 ఏళ్ల ఫౌల్క్‌నర్ కెరీర్‌లో 67 వన్డే మ్యాచ్‌లు ఆడి 95 వికెట్ల తీసుకున్నాడు. కంగారూల భారత పర్యటనలో ఆతిథ్య భారత్‌తో ఆ జట్టు 5 వన్డేలు, 3 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియా... వన్డేలు, టీ20ల కోసం వేర్వేరు జట్లను ఎంపిక చేసి వారి పేర్లను వెల్లడించింది. ప్రస్తుతమైతే భారత పర్యటనలకు దూరమైన స్టార్క్ తనకు తగిలిన గాయం నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలున్నాయి. భారత టూర్ తరువాత నవంబరులో ఇంగ్లాండ్‌తో జరుగనున్న యాషెస్ సీరీస్‌ని దృష్టిలో ఉంచుకుని స్టార్క్‌కు విశ్రాంతి కల్పించినట్లు బోర్డు వర్గాలు వెల్లడించాయి. పేస్ బౌలర్లు ఫాల్కనర్, నాథన్ కౌల్టర్ నైల్, ఆల్‌రౌండర్లు ఆస్టన్ అగర్, హిల్టన్ కార్ట్‌రైట్ వన్డే జట్టులో స్థానం దక్కించుకోగా... వన్డే, టీ20 జట్లకు స్టీవ్ స్మిత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.



రెండు ఫార్మాట్లకు సంబంధించి ఎంపిక చేసిన వేర్వేరు జట్ల వివరాలు

వన్డే జట్టు : స్టీవ్ స్మిత్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్ (వైస్ కెప్టెన్), ఆస్టన్ అగర్, హిల్టన్ కార్ట్‌రైట్, నాథన్ కౌల్టర్ నైల్, కమిన్స్, జేమ్స్ ఫాల్కనర్, అరోన్ ఫించ్, హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూ వేడ్, అడమ్ జంపా.

టీ20 జట్టు : స్టీవ్ స్మిత్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్ (వైస్ కెప్టెన్), జాసన్ బెహ్రెన్‌డోర్ఫ్, డాన్ క్రిస్టియన్, నాథన్ కౌల్టర్ నైల్, కమిన్స్, అరోన్ ఫించ్, ట్రావిస్ హెడ్, మొయిస్ హెన్రిక్స్, మ్యాక్స్‌వెల్, టిమ్ పైని, కేన్ రిచర్డ్‌సన్, అడమ్ జంపా.

కోహ్లి నం.1

- ప్రమాదంలో శ్రీలంక పరిస్థితి
- ఐసీసీ వన్డే బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్



దుబాయ్ : ఐసీసీ వన్డే బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా సారథి విరాట్ కోహ్లి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అత్యధికంగా 873 రేటింగ్ పాయింట్లతో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ డేవిడ్ వార్నర్ 861 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. అయితే రేపటి నుంచి శ్రీలంకతో ఐదు వన్డేల సీరీస్‌లో విరాట్ కోహ్లి మెరుగైన ఆటతీరును కనబరిస్తే... అతడి రేటింగ్ పాయింట్లు మరింత పెరిగే అవకాశం ఉంది. టాప్-10లో కోహ్లి మినహా భారత్‌కు చెందిన ఏ ఇతర బ్యాట్స్‌మెన్ లేకపోవడం గమనార్హం. వరుసగా ధోనీ (12), శిఖర్ ధవన్ (13), రోహిత్ శర్మ (14) టాప్-15లో నిలువగా... బౌలర్లలో పేసర్ భువనేశ్వర్ కుమార్ 13వ ర్యాంకులో నిలిచాడు.

ప్రమాదంలో శ్రీలంక ర్యాంక్!

ఇదిలా ఉంటే... వ్యక్తిగత విభాగాల్లో కోహ్లి అగ్రస్థానంలో కొనసాగుతుంగా... జట్టు ర్యాంకింగ్స్‌ల్లో ప్రస్తుతం మూడో ర్యాంకులో ఉన్న కోహ్లీసేన 114 పాయింట్లు తన ఖాతాలో వేసుకుంది. రానున్న రోజుల్లో కూడా భారత్ తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే... శ్రీలంకతో జరుగనున్న వన్డే సీరీస్‌ను కనీసం 4-1తేడాతో కైవసం చేసుకోవాల్సి ఉంటుంది. లేనిపక్షంలో 113 రేటింగ్‌తో ఉన్న ఇంగ్లాండ్ భారత్‌ను దాటేసి ముందుకు దూసుకెళ్లే ప్రమాదం ఉంది. మరోవైపు ఈ విషయంలో అన్నింటికంటే ఎక్కువగా... శ్రీలంక ప్రమాదంలో పడనుంది. 2019 ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధించాలంటే రేపటి నుంచి భారత్‌తో జరుగనున్న వన్డే సీరీస్‌లో కనీసం రెండు వన్డేల్లోనైనా గెలువాల్సి ఉంది. మెగా టోర్నీ అర్హతకు చివరి తేదీ సెప్టెంబర్ 30 కాగా... ప్రస్తుతం 88 పాయింట్లతో శ్రీలంక 8వ స్థానంలో ఉంది. ఐసీసీ ర్యాంకింగ్స్ ప్రకారం చివరి నాలుగు స్థానాల్లో ఉన్న జట్లు ప్రపంచకప్‌లో ఆడేందుకు అర్హత టోర్నీలో తలపడాల్సి ఉంటుంది. శ్రీలంకకు తొమ్మిదో స్థానంలోని విండీస్ (78 పాయింట్లు)తో ప్రమాదం పొంచివుంది.

సిన్సినాటి మాస్టర్స్ క్వార్టర్స్‌లో బోపన్న జోడీ



న్యూఢిల్లీ : సిన్సినాటి మాస్టర్స్ టెన్నిస్ టోర్నీలో భారత పురుషుల డబుల్స్ జోడీ క్వార్టర్స్‌కు చేరుకుంది. క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్‌తో కలిసి ఆడిన ప్రీ క్వార్టర్స్ మ్యాచ్‌లో 5-7, 7-5, 10-8 తేడాతో విజయం సాధించి ముందంజ వేశారు. ఏడో సీడ్‌గా బరిలోకి దిగిన బోపన్న జోడీ కొలంబియా-ఇటాలియన్ జోడీపై సునాయాస విక్టరీని కైవసం చేసుకుంది. ఇదిలా ఉండగా... మహిళల డబుల్స్ విభాగంలో సానియా మీర్జా-షుయ్ పెంగ్ జోడీ కూడా సెమీస్‌కు చేరుకుంది. ఇరాన్-కమేలియాకు చెందిన జోడీపై 6-3, 6-7, 10-3 తేడాతో విజయం సాధించింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044